RNI.No.TELTEL/2013/52694

Estd.: 2000

www.voodayam.com /voodayam /Voodayam

## మానవ సేవే మాధవ సేవగా అభాగ్యులకు అన్నదానం

మధిర, నవంబర్ 5(ఎ.ఎం.ఎస్): మధిర పట్టణంలోని శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారి దేవాలయ కమిటీ సభ్యులు మంగళవారం పలువురు దాతల సహాయ సహకారాలతో పట్టణంలోని అభాగ్యులకు, నిరుపేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ..

మానవ సేవే మాధవ సేవ భావించి ఈ అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఉదయం

Simultaneously published from Adilabad, Hyderabad, Khammam, Karimnagar,Guntur & Warangal

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

జహీరాబాద్, నవంబర్ 5(ఎ.ఎం.ఎస్): కుకునూరుపల్లి మండలం మంగోల్ గ్రామంలో మంగళవారం ధాన్యం కొనుగోలు కేంద్రంను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ తాజా మాజీ సర్పంచ్ పులోజు కిరణ్ కుమార్ చారి, కొండపాక మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు విరుపాక శ్రీనివాస్ రెడ్డి, పిఏసిఎస్ డైరెక్టర్ సిర్వోజీ నరసింహ చారి , గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.

సంపుటి : 12 || సంచిక : 153 || ఆదిలాబాద్ || బుధవారం,నవంబర్ 06, 2024 || VOODAYAM Telugu Daily || వెల : రూ. 3.00 || పేజీలు : 12



జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన డెడికేటెడ్ కమిషన్ చైర్మన్ బి.వెంకటేశ్వర రావు.

## 2050- విజన్‌తో వరంగల్

# మాస్టర్ ప్లాన్ సిద్ధం

- ◆ యుద్ధప్రాతిపదికన వరంగల్ ఎయిర్ పోర్ట్ పనులు
- ◆ వరంగల్ అభివృద్ధిపై విస్తృత స్థాయి సమావేశం
- ◆ రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాలు

వరంగల్ జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి శ్రీపొంగులేటి శ్రీనివాసరెడ్డి



హైదరాబాద్ : గొప్ప చారిత్రిక నేపథ్యం ఉన్న వరంగల్ నగర అభివృద్ధికి భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా 2050 జనాభాను దృష్టిలో పెట్టుకొని రూపొందించిన మాస్టర్ ప్లాన్ తుది దశకు చేరుకుందని త్వరలో గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా మాస్టర్ ప్లాన్‌ను విడుదల చేస్తారని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాలు , వరంగల్ జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి శ్రీపొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. మంగళవారం హైదరాబాద్‌లోని ఎమ్ .సి. హెచ్ .ఆర్.డీ లో వరంగల్, హన్మకొండ జిల్లాల అభివృద్ధి కార్యక్రమాలపై దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి , ఆయా జిల్లాల ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నూతన మాస్టర్ ప్లాన్ , వరంగల్ ఇన్నర్ రింగ్ రోడ్, ఔటర్ రింగ్ రోడ్, భద్రకాళి టెంపుల్ అభివృద్ధి, అండర్ గ్రౌండ్ డ్రైనేజ్, మెగా టెక్స్‌టైల్ పార్క్, మామునూరు ఎయిర్‌పోర్ట్, ఎకో టూరిజం తదితర అంశాలపై సమావేశంలో ప్రధానంగా చర్చించారు. ఈ సందర్భంగా మంత్రిగారు మాట్లాడుతూ హైదరాబాద్ నగరానికి ధీటుగా వరంగల్ నగరాన్ని అభివృద్ధి పరచాలన్న కృతనిశ్చయంతో వరంగల్ నగర అభివృద్ధిపై గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారు ప్రత్యేక దృష్టి సారించారన్నారు. ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న వరంగల్ మాస్టర్ ప్లాన్‌ను తమ ప్రభుత్వం కొలిక్కి తీసుకువచ్చిందని అన్నారు. అభివృద్ధి పనుల వేగం పెంచాలని అధికారులను ఆదేశించారు. ఇన్నర్ రింగ్ రోడ్, ఔటర్ రింగ్ రోడ్‌కు అవసరమైన భూసేకరణను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని అధికారులను ఆదేశించారు. 41 కిలోమీటర్ల పరిధి ఉన్న వరంగల్ ఔటర్ రింగ్ రోడ్డును మూడు దశల్లో చేపట్టాలని మొదటి దశలో 20 కిలో మీటర్లు, రెండవ దశలో 11 కిలోమీటర్లు, మూడవ దశలో 9 కిలోమీటర్లు చేపట్టాలని సమావేశంలో నిర్ణయించారు. హైదరాబాద్ మినహా రాష్ట్రంలో మరెక్కడా ఎయిర్‌పోర్ట్ లేదని వరంగల్ జిల్లాలో ఎయిర్ పోర్ట్ రాబోతోందని, వీలైనంత త్వరగా ఎయిర్‌పోర్ట్ పనులను ప్రారంభించి ఏడాదిలోపు ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడానికి అవసరమైన కార్యాచరణను రూపొందించాలని అధికారులను ఆదేశించారు. 382 ఎకరాల పరిధిలో ఉన్న చారిత్రాత్మకమైన భద్రకాళి చెరువులో పేరుకుపోయిన పూడికను తీయాలని , ఇందుకు సంబంధించిన పనులను రేపటినుంచే మొదలు పెట్టాలని, ప్రజలకు ఇబ్బంది లేకుండ చెరువును ఖాళీ చేయాలని అధికారులకు సూచించారు . ఈ చెరువు 40 శాతం గుర్రపుడెక్కతో నిండిపోయిందన్నారు. మెగా టెక్స్ టైల్ పార్క్ లో ఏర్పాటు చేసిన కంపెనీలు తప్పనిసరిగా స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వరంగల్ నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనులను వీలైనంత త్వరగా ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో పార్లమెంటు సభ్యురాలు కడియం కావ్య, శాసనసభ్యులు కడియం శ్రీహరి, రేవూరి ప్రకాశ్‌రెడ్డి, కె.నాగరాజు, నాయిని రాజేందర్ , ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, వరంగల్ మేయర్ శ్రీమతి గుండు సుధారాణి, సిఎం ప్రత్యేక కార్యదర్శి బి. అజిత్ రెడ్డి, ఎం.ఎ.యూ.డి. ప్రిన్సిపల్ సెక్రటరీ దాన కిశోర్, రోడ్లు , భవనాల కార్యదర్శి శ్రీమతి హరిచందన, హనుమకొండ, వరంగల్ జిల్లా కలెక్టర్లు సత్యశారద, పి. ప్రావీణ్య తదితరులు పాల్గొన్నారు

# ఫుడ్ పాయిజన్ ఘటనపై రాజకీయాలు తగదు

- మెరుగైన చికిత్స అందిస్తున్నాం
- ప్రభుత్వాన్ని ఆడిపోసుకోవడం ఆపాలి
- బీఆర్ఎస్ హాయంలో వందలాది కేసులు
- సిరిసిల్ల నుంచి సిద్దిపేట దాకా వేలాది మంది విద్యార్థులకు అస్వస్థత
- హైకోర్టు విచారణ చేసేంత స్థాయిలో ఫుడ్ పాయిజన్ కేసులు నమోదు
- అప్పుడు ఒక్కరిని కూడా సందర్శించని బీఆర్ఎస్ నేతలు
- హరీష్ రావు ఆరోపణలను ఖండించిన మంత్రి సీతక్క




హైదరాబాద్ : కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లాలోని వాంకిడి గిరిజన ఆశ్రమ పాఠశాలలో జరిగిన ఫుడ్ పాయిజన్ ఘటనపై రాజకీయాలు చేయడం మానుకోవాలని పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ, ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జ్ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క హితవు పలికారు. ఫుడ్ పాయిజన్ తో అనారోగ్యబారిన పడిన విద్యార్థులను ప్రభుత్వం పట్టించుకోలేదన్న మాజీ మంత్రి హరీష్ రావు వ్యాఖ్యలను ఖండించారు. ఫుడ్ పాయిజన్ ఘటన జరిగిన వెంటనే.. తమ ప్రభుత్వం తక్షణం స్పందించిందని మంత్రి సీతక్క తెలిపారు. బాధితులకు మెరుగైన వైద్యం ప్రభుత్వం అందించిందని మంత్రి సీతక్క గుర్తు చేసారు. తానే స్వయంగా ఆసిఫాబాద్ కలెక్టర్ వెంకటేష్ దోత్రే, ఐటీడీఓ పీవో ఖుష్బూ గుప్తా లతో సమన్వయం చేసుకుంటూ విద్యార్థులకు ఏలాంటి అపాయం జరక్కుండా తగు చర్యలు చేపట్టినట్లు మంత్రి సీతక్క పేర్కొన్నారు. ఈ మేరకు మహరాష్ట్ర పర్యటనలో ఉన్నసీతక్క పత్రిక ప్రకటన విడుదల చేసారు. ఇలాంటి ఘటనలు జరక్కుండా హెల్త్ మానిటరింగ్ యాప్ ను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు తెలిపారు. ఘటన జరిగిన క్షణం నుంచి ఐటీడీఓ పీవో ఖుష్బూ గుప్తా దగ్గరుండి మరీ విద్యార్థులకు మెరుగైన వైద్యం అందేలా చర్యలు చేపట్టారని తెలిపారు. నిమ్స్ లో చికిత్స పొందుతున్న విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని నిమ్స్ సూపరిండెంట్ సత్యనారాయణ, డాక్టర్లతో మాట్లాడుతూ ఎప్పటికప్పుడు మానిటర్ చేసినట్లు సీతక్క తెలిపారు. స్వయంగా సీఎం గారి కార్యాలయం సైతం నిరంతం విద్యార్థుల యోగక్షేమాలను తెలుసుకుంటూనే ఉందని...మంచిర్యాల మాక్స్ క్యూర్ ఆసుపత్రిలో చికిత్స అందించి..మరింత మెరుగైన వైద్యం కోసం నిమ్స్ ను తరలించినట్లు తెలిపారు. విద్యార్థినుల వైద్య ఖర్చులతో పాటు రహదారి ఖర్చులు పూర్తిగా ప్రభుత్వమే భరించినట్లు మంత్రి సీతక్క పేర్కొన్నారు. ఇప్పటికే రూ. 5 లక్షల మేర బిల్లులను చెల్లించినట్లు చెప్పారు. వైద్య ఖర్చులు మొత్తం ప్రభుత్వమే భరిస్తున్నట్లు తెలిపారు. తన వంతు భాద్యతగా స్థానిక ఎమ్మెల్యే కోవా లక్ష్మీ గారు బాధితులకు ఆర్థిక సహయం చేసి ఉండవచ్చున్నారు. సోమవారం నాడు నిమ్స్ లో చికిత్స పొందుతున్న విద్యార్థులను విసిట్ చేయాలని తాను భావించినా..విద్యార్థులు ఐసీయూలో చికిత్స పొందుతున్నందున చూడటానికి వీలు కాలేదని తెలిపారు. నిమ్స్ సూపరిండెంట్ సత్యనారాయణ తో సోమవారం మద్యాహ్నం తాను ఫోన్లో మాట్లాడి నిమ్స్ కు వస్తున్నట్లు ముందస్తు సమాచారం అందిస్తే..విద్యార్థినులు ఐసీయూలో చికిత్స పొందుతున్నందున....ఐసీయూలోకి వెల్లడం వల్ల ఇన్ఫెక్షన్ సోకుతుందని..అందుకే సందర్శన మరో రోజుకు వాయిదా వేసుకోవాలని సూపరిండెంట్ సత్యనారాయణ విజ్ఞప్తి చేసినట్లు మంత్రి సీతక్క తెలిపారు. విద్యార్థులు కోలుకుంటున్నారని...ఏలాంటి ఆందోళన అవసరం లేదని డాక్టర్లు చెప్పడంతో...సందర్శనను వాయిదా వేసుకున్నట్లు సీతక్క తెలిపారు. అధికారులు విద్యార్థినుల ఆరోగ్యాన్ని, అందుతున్న చికిత్సను పర్యవేక్షిస్తూనే ఉన్నారని పేర్కొన్నారు. స్టుడెంట్స్ కి మెరుగైన వైద్యం అందేలా తమ ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటున్నా ఫుడ్ పాయిజన్ ఘటనపై హరీష్ రావు రాజకీయాలు చేయడం సరికాదన్నారు. తమ ప్రభుత్వం, తాను నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజలకు ఏలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకుంటున్నామని మంత్రి సీతక్క తెలిపారు. అధికారంలో ఉన్నప్పుడు ప్రమాధాలుజరిగినా ప్రజలకు పరమార్శించి భరోసా కల్పించని బీఆర్ఎస్ పెద్దలు, అధికారం కోల్పోగానే ప్రజలపై ప్రేమ కురిపిస్తున్నారని మండి పడ్డారు. బీఆర్ఎస్ హయంలో వందల ఫుడ్ పాయిజన్ ఘటనలు జరిగి వేలాది మంది విద్యార్థులు అనారోగ్యం పాలైనా బీఆర్ఎస్ పట్టించుకోలేదని మంత్రి సీతక్క ఆగ్రహం వ్యక్తం చేసారు. గురుకులాల్లో జరిగిన ఫుడ్ పాయిజన్ ఘటనపై ఏకంగా హైకోర్టు విచారణ జరిపిందని సీతక్క గుర్తు చేసారు. గత ప్రభుత్వ హయంలో సిరిసిల్ల నుంచి సిద్దిపేట దాకా జరిగిన పలు ఫుడ్ పాయిజన్ కేసుల వివరాలను సీతక్క విడుదల చేసారు. ఫుడ్ పాయిజన్ ఘటనలపై రాజకీయాలు చేసి పిల్లలను, పేరెంట్స్ ను భయ భ్రాంతులకు గురి చేయొద్దని మంత్రి సీతక్క విపక్షాలకు హితవు పలికారు.

# 46 ఏళ్ల నిరీక్షణ...

ప్రజావాణి " తో సాకారం...

**వంద రోజుల్లోనే అందిన పట్టాదారు పాసు పుస్తకం**

**సీఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపిన లబ్ధిదారు కొమ్మనబోయిన పిచ్చయ్య**



హైదరాబాద్ : 46 ఏళ్ల నుంచి ఒక ఎకరం సాగుభూమి పట్టాదారు పుస్తకం కోసం ఎదురు చూస్తున్న కొమ్మనబోయిన పిచ్చయ్య నిరీక్షణ ముఖ్యమంత్రి "ప్రజావాణి"తో సాకారమైంది.మంగళవారం మహాత్మా జ్యోతిబాపూలే ప్రజా భవన్ లో జరిగిన ప్రజావాణి కార్యక్రమానికి వచ్చిన కొమ్మనబోయిన పిచ్చయ్య ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జి చిన్నారెడ్డి, స్టేట్ నోడల్ అధికారి దివ్య లకు ధన్యవాదాలు తెలిపారు.నల్లగొండ జిల్లా నక్రేకల్ అసెంబ్లీ నియోజకవర్గం కట్టంగూరు మండలం ఎర్రసానిగూడెం గ్రామానికి చెందిన కొమ్మనబోయిన పిచ్చయ్య ఒక ఎకరం భూమి పట్టాదారు పాసుపుస్తకం కోసం ముఖ్యమంత్రి ప్రజావాణిలో దరఖాస్తు చేసుకున్న వంద రోజుల్లోనే భూమి పాస్ పుస్తకం చేతికి అందింది.1978లో అందిన ఒక ఎకరం భూమి పట్టా సర్వే నెంబర్ 215/3 కి సంబదించి పట్టాదారు పాసు పుస్తకం కోసం పిచ్చయ్య రెవెన్యూ అధికారుల చుట్టూ తిరుగుతూనే ఉన్నారు. అయితే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏర్పాటు చేసిన సీఎం ప్రజావాణి విషయం తెలుసుకున్న పిచ్చయ్య పట్టాదారు పాసు పుస్తకం కోసం గత జూలై నెలలో దరఖాస్తు చేసుకున్నారు. వంద రోజుల్లోనే భూమి పట్టాదారు పాసు పుస్తకం చేతికి అందింది అని పిచ్చయ్య ఆనందాన్ని వ్యక్తం చేశారు. తన ఇద్దరు కుమారులు నరసింహ, స్వామి యాదవ్ లతో కలిసి ప్రజావాణి కార్యక్రమానికి వచ్చి చిన్నారెడ్డి, దివ్య చేతుల మీదుగా పిచ్చయ్య పట్టాదారు పాసు పుస్తకం తీసుకున్నారు.ప్రజావాణి కార్యక్రమం ప్రజల సమస్యలను పరిష్కరిస్తూ భరోసా కల్పిస్తోందని పిచ్చయ్య అన్నారు.



## ప్రజావాణికి మొత్తం 1,031 దరఖాస్తులు

హైదరాబాద్, నవంబర్ 05 :: మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్ లో మంగళవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 1031 దరఖాస్తులు అందాయి. మైనారిటీ వెల్ఫేర్ శాఖకు సంబంధించి 580, పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ కు సంబంధించి 172, విద్యుత్ శాఖ కు సంబంధించి 81, ప్రవాసి ప్రజావాణికి సంబంధించి 02, ఇతర శాఖలకు సంబంధించి 196 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు. రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డా.చిన్నారెడ్డి, ప్రజాపాలన ప్రత్యేక అధికారి శ్రీమతి దివ్య ఈ కార్యక్రమంలో పాల్గొన్ని దరఖాస్తులు స్వీకరించారు. ప్రజాభవన్ కు వచ్చిన వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

## సర్వే నుంచి ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులను మినహాయించండి

**– సీఎం రేవంత్ కు మాజీ మంత్రి హరీశ్ రావు లేఖ**

గౌరవ ముఖ్యమంత్రి కి,

హైదరాబాద్ : రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన "సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే" కోసం ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుల సేవలను వినియోగించాలని ప్రభుత్వం నిర్ణయించడం విద్య హక్కు చట్టం ఉల్లంఘననే. 36,559 ఎస్జీటీలను, 3414 మంది ప్రధానోపాధ్యాయులను ఈ సర్వేలో భాగం చేస్తూ 1.11.2024 నాడు విద్యాశాఖ విడుదల చేసిన ఉత్తర్వులు నిబంధనలకు విరుద్ధం. ఉదయం 9 గంటల నుండి మ. 1 గంటల వరకే (ఒంటి పూట) పాఠశాలలు నిర్వహించాలనేది ఈ ఉత్తర్వుల సారాంశంగా కనిపిస్తున్నది. మీ పాలన పుణ్యమా అని ఇప్పటికే ప్రభుత్వ పాఠశాలపై ఉన్న నమ్మకం రోజురోజుకీ దిగజారుతున్నది. మీ నిర్లక్ష్యం, అనాలోచిత నిర్ణయాలు విద్యార్థులు, తల్లిదండ్రులకు తోడు ఉపాధ్యాయులకు శాపాలుగా మారుతున్నాయి. ఇప్పుడు కుటుంబ సర్వే పేరుతో టీచర్లు, విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తూ, విద్యావ్యవస్థను నిర్వీర్యం చేస్తున్నారు. విద్యాహక్కు చట్టం ప్రకారం, ఉపాధ్యాయులను జనాభా గణన లెక్కలు, ప్రకృతి వైపరిత్యాలలో సహాయ విధులు మరియు పార్లమెంటు, రాష్ట్ర శాసన సభ, స్థానిక ప్రభుత్వాలకు జరిగే ఎన్నికలకు సంబందించిన విధులకు మాత్రమే వినియోగించాలని స్పష్టం చేస్తుంది. ఇవి కాకుండా మరేఇతర పనులకు వినియోగించకూడదని విద్యా హక్కు చట్టం నిర్దేశిస్తుంది. ఈ నిబంధనలకు విరుద్ధంగా రాష్ట్ర ప్రభుత్వం కుల గణన కోసం ఉపాధ్యాయులను వినియోగించుకోవడం విద్యా హక్కు చట్ట ఉల్లంఘన కిందికి వస్తుంది. ప్రభుత్వ బడులలో చదివే పిల్లల తల్లిదండ్రులు అత్యధిక శాతం కూలి నాలి చేసుకునే వారే. అకస్మాత్తుగా ఒంటి పూట బడులు నడపడం వలన పిల్లలకే కాకుండా తల్లిదండ్రులకు కూడా ఇబ్బందులు ఉంటాయి. పిల్లల చదువులు కుంటుపడటంతో పాటు వారి భవిష్యత్తుపై ప్రభావం పడుతుంది.

కాబట్టి, విద్యా హక్కు చట్టాన్ని దృష్టిలో ఉంచుకొని సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నుండి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులను మినహాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం.

# ప్రైవేట్ ఆస్తుల స్వాధీనం కుదరదు..!

## ప్రైవేటు ఆస్తుల స్వాధీనం పై సుప్రీం కోర్ట్ చారిత్రాత్మక తీర్పు

న్యూ డిల్లీ నవంబర్ 5: ప్రైవేటు ఆస్తుల స్వాధీనం విషయంలో సర్వోన్నత న్యాయస్థానం మంగళవారం చారిత్రాత్మక తీర్పును వెలువరించింది. ప్రైవేటు యాజమాన్యంలో ఉన్న అన్ని ఆస్తులను ఉమ్మడి ప్రయోజనం కోసం ప్రభుత్వం స్వాధీనం చేసుకునేందుకు వీలులేదని సీజేఐ జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని రాజ్యాంగ ధర్మాసనం స్పష్టం చేసింది. 8:1 మెజారిటీతో సుప్రీంకోర్టు ఈ తీర్పును ఇచ్చింది. సీజేఐ జస్టిస్ చంద్రచూడ్‌తో పాటు మరో ఆరుగురు న్యాయమూర్తులు ఒకటి.. జస్టిస్ బీవీ నాగరత్న, జస్టిస్ సుధాన్షు ధూలియా వేర్వేరుగా మూడు తీర్పును రాశారు.సీజేఐ జస్టిస్ చంద్రచూడ్, జస్టిస్ హృషికేశ్ రాయ్, జస్టిస్ బీవీ నాగరత్న, జస్టిస్ సుధాన్షు ధులియా, జస్టిస్ జేబీ పార్ధీవాలా, జస్టిస్ మనోజ్ మిశ్రా, జస్టిస్ రాజేశ్ బిండాల్, జస్టిస్ ఎస్సీ శర్మ, జస్టిస్ ఏజీ మసీహ్ రాజ్యాంగ ధర్మాసనం పిటిషన్లపై విచారణ జరిపి తీర్పును వెలువరించింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 39(బి) ప్రకారం ప్రతి ప్రైవేటు ఆస్తిని కమ్యూనిటీ ఆస్తిలో భాగంగా పరిగణించలేమని స్పష్టం చేసింది. చట్టాలు, విధానాల రూపకల్పనలో రాజ్యాంగం నిర్దేశించిన మార్గదర్శకాలను ప్రభుత్వాలు పాటించాలని ఈ ఆర్టికల్ చెబుతుందని.. ప్రైవేట్ యాజమాన్యంలోని ఆస్తులు ఉమ్మడి ప్రయోజనాల కోసం ప్రభుత్వాలు స్వాధీనం చేసుకోవచ్చని.. కానీ, ఒక వ్యక్తికి చెందిన ప్రతి వనరునూ ఉమ్మడి ప్రయోజనంగా పరిగణించబడదని.. అది భౌతిక అవసరాలకు తగినదని సర్వోన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది.దాంతో సుప్రీంకోర్టు 1978 నాటి ఏడుగురు న్యాయమూర్తుల ధర్మాసనం 4:3 మెజారిటీతో ఇచ్చిన తీర్పును పక్కనపెట్టింది. ఉమ్మడి ప్రయోజనాల కోసం ప్రభుత్వం అన్ని ప్రైవేట్ ఆస్తులను స్వాధీనం చేసుకోవచ్చని పేర్కొంది. ప్రత్యేక ఆర్థిక, సామ్యవాద భావజాలం స్ఫూర్తితో ప్రభుత్వం ప్రైవేట్ ఆస్తులను స్వాధీనం చేసుకోవచ్చని ఏడుగురు న్యాయమూర్తుల మెజారిటీ నిర్ణయం పేర్కొంది. సర్వోన్నత న్యాయస్థానం తాజా తీర్పుతో ప్రైవేట్ యాజమాన్యాల యాజమాన్యంలోని అన్ని వనరులను ఇకపై ప్రభుత్వం స్వాధీనం చేసుకునేందుకు వీలుండదు.సుప్రీంకోర్టు తొమ్మిది మంది న్యాయమూర్తుల ధర్మాసనంలో ఇద్దరు న్యాయమూర్తులు భిన్నమైన నిర్ణయం తీసుకున్నారు. బెంచ్ నిర్ణయాన్ని జస్టిస్ బివి నాగరత్న పాక్షికంగా విభేదించగా.. జస్టిస్ సుధాన్షు ధులియా పూర్తిగా విభేదించారు. రాజ్యాంగం ప్రకారం, ఉమ్మడి ప్రయోజనాల కోసం ప్రైవేట్ యాజమాన్యంలోని అన్ని వనరులను స్వాధీనం చేసుకునే హక్కు ప్రభుత్వాలకు లేదని మంగళవారం 7:2 మెజారిటీ నిర్ణయంలో సుప్రీంకోర్టు పేర్కొంది. అయితే, కొన్ని కేసుల్లో ప్రభుత్వాలు ప్రైవేట్ ఆస్తులను క్లెయిమ్ చేసుకోవచ్చని సీజేఐ నేతృత్వంలోని తొమ్మిది మంది న్యాయమూర్తుల ధర్మాసనం పేర్కొంది.

# సంపాదకీయం

## ఈ అంధకారం ఇంకా ఎన్నాళ్లు?

ఈ దేశంలో ప్రధానంగా దళితుల పరిస్థితి రోజుకు రోజుకు మరింత అధ్వానంగా మారుతుంది. ఇప్పటికీ మెజారిటీ దళితులకు పారిశుధ్య రంగమే దిక్కవుతుంది. ఇది అధికారిక లెక్కల్లో కూడా తేలింది. ఈ దేశంలో పారిశుధ్య రంగంలో ఎక్కువగా సేవ చేసేది దళిత సామాజిక వర్గానికి చెందిన వారే.. క్షేత్ర స్థాయిలో ఉండే ఈ రంగం తప్ప దళితులకు మెరుగైన అవకాశాలు ఆశించినంత దక్కడం లేదు. ఇదిలా ఉంటే దేశంలో వివిధ నేరాలు చేసి జైలు జీవితం శిక్ష అనుభవించే వారిలోనూ జైళ్లలోనూ కుల ఆదారాన్ని బట్టి పనులు కేటాయించడాన్ని చూస్తే దళితుల పరిస్థితి ఈ దేశంలో ఎంత ఘోరమో అర్థం అవుతుంది. సమూలంగా దళితులకు రావాల్సిన అవకాశాలను కల్పించడంలో ప్రభుత్వాలు విఫలం కావడం బాధాకరం. వర్గీకరణ అమలుతో కూడిన నియామకాలు చేపడితే తప్పా మాదిగ, ఉపకులాల బతుకుల్లో వెలుగులు నిండవు. ప్రస్తుతం దేశంలో ఎస్సీ వర్గీకరణ మీద ఇటీవల సుప్రీంకోర్టు తీర్పును చూస్తే దళితుల భవిష్యత్తు అర్థమవుతుంది. మూడు దశాబ్దాలుగా ఎస్సీ వర్గీకరణ కోసం అలుపెరగని ఉద్యమం వల్ల ఎబీసీడీ వర్గీకరణ కోర్టు సానుకూల తీర్పునిచ్చింది. మరోవైపు ఏ రాష్ట్రంలో ఆ రాష్ట్రాలకే ఎస్సీ వర్గీకరణ చేసుకునే హక్కు ఇచ్చింది. దీంతో దళితుల్లోని మెజారిటీ ప్రజలకు, అటు ఉపకులాలకు ఈ తీర్పు వారి బతుకుల్లో వెలుగులా మారింది. అన్ని రాష్ట్రాల కంటే తమ రాష్ట్రమే తెలంగాణలో ఎస్సీ వర్గీకరణ అమలు చేసి తీరుతామని సీఎం రేవంత్ రెడ్డి నిండు అసెంబ్లీలో చెప్పారు. ఇప్పటికే ఉపాధి అవకాశాలు లేక మానసికంగా మాదిగ నిరుద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అదే గతంలో దేశ వ్యాప్తంగా ఈడబ్ల్యుఎస్ రిజర్వేషన్లను తీసుకువచ్చింది. అది తెలంగాణ రాష్ట్రంలో సంపూర్ణంగా అమలవుతుంది. ఎస్సీ, బీసీల కంటే తక్కువ మార్కులు వచ్చిన వారికి ఈడబ్ల్యుఎస్ కోటా కింద ఉద్యోగాలు పొందారు. ఈడబ్ల్యుఎస్‌ను అంత తొందరగా అమలులోకి తెచ్చిన ప్రభుత్వాలు ఎస్సీ వర్గీకరణ తీర్పు వచ్చినా కమిటీల పేరుతో కాలయాపన చేయడం మంచిది కాదు. తెలంగాణ గ్రూపు – 1లో మెయిన్స్ కోసం అనేక మంది అభ్యర్థులు వాయిదా వేయాలని ఆందోళనలు చేశారు. ఈ విషయంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన కొందరు ప్రజాప్రతినిధులు సైతం ప్రభుత్వ విధానాలను తప్పు బట్టారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు అయితే అన్యాయం జరుగుతుందని లెక్కలతో చెప్పారు. అయినా కోర్టులు సమర్ధించి పరీక్ష నిర్వాహణకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో పరీక్షలు నడుస్తున్నాయి. తెలంగాణలో ఎస్సీ వర్గీకరణ కోసం కేబినేట్ సబ్ కమిటీని మంత్రులతో కూడిన కమిటీని వేశారు. ఆ తరువాత ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి ఏక సభ్య కమిషన్ హై కోర్టు మాజీ న్యాయమూర్తి షమీమ్ అక్తార్‌తో వేసింది. 60 రోజుల్లో నివేదిక ఇవ్వాలని ఆదేశించింది. అయితే ఆ లోపు జరిగే ఉద్యోగ నోటిఫికేషన్లకు సంబందించిన పరీక్షలను సైతం ఆ కమిటీ రిపోర్ట్ వచ్చే వరకూ వాయిదా వేయాలి. లేదంటే గ్రూపు 2, గ్రూపు 3లోనూ మాదిగ అభ్యర్థులకు తీవ్రమైన నష్టం వాటిల్లే అవకాశం ఉంది. ఇప్పుడు ఎస్సీ జాబితాలోని పూర్తి లెక్కలు తీయకుండా.. వర్గీకరణ అమలు చేయకుండా నియామక పరీక్షలు నిర్వహిస్తే మాదిగ నిరుద్యోగ అభ్యర్థులు మరో దశాబ్దం అంధకారంలోకి వెళ్లే అవకాశం ఉంది. గ్రూపు –2, గ్రూపు 3లోనైనా ఎస్సీ వర్గీకరణ అమలు చేసేలా ప్రభుత్వం ఆర్డినెన్స్ తెచ్చి న్యాయం చేయాలి. మాదిగల కంటే మాల కమ్యూనిటీ ఒక తరం ముందు ఉందని స్వయంగా సీఎం రేవంత్ రెడ్డి ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. అలాగే మాదిగల ఓట్ల వల్లే తాను జడ్పీటీసీ కాగలిగానని, ఆ తరువాత ఎమ్మెల్యేగా ఇలా అనేక సందర్భాలలో మాదిగలు తన వెంట నిలిచారని ఆయన చెప్పారు. మాదిగలకు కొంత అన్యాయం జరుగుతున్న మాట వాస్తవమేనని సీఎం రేవంత్ రెడ్డి ఒప్పుకున్నారు. అటువంటి స్పష్టత ఉన్నప్పుడు తక్షణం ఎస్సీ వర్గీకరణ అమలులోకి తెచ్చి అత్యంత వెనుకబడిన మాదిగ, ఉపకులాల సామాజిక వర్గాలకు అండగా నిలవాలి. లేకుంటే మాదిగల బతుకులు చావు బతుకుల మధ్య కొట్టుమిట్టాడే పరిస్థితి ఉంది. ఆర్థిక వెనుకబాటు ఉన్న వారికి రిజర్వేషన్ల అమలులో ఎటువంటి జాప్యం లేకుండా అమలు చేస్తున్నప్పుడు .. తరతరాలుగా నలిగిపోతున్న ఈ వర్గాలకు సుప్రీం ధర్మాసనం ఇచ్చిన ఆదేశాలతోనైనా వీలైనంత త్వరగా అమలు చేయాలి. తెలంగాణలో జరగబోయే ఉద్యోగ నియామకాల్లో ఎస్సీ వర్గీకరణ రిజర్వేషన్లు అమలు అయ్యేలా చూడాలి. లేకుంటే డీఎస్సీ, గ్రూపు –1లో నష్టపోయినట్లు మరోసారి నష్టపోయే అవకాశం ఉంది. నవంబర్‌లో గ్రూపు 3, డిసెంబరులో గ్రూపు 2 పరీక్షలు నిర్వహించడానికి ప్రభుత్వం సిద్ధమవుతోంది. ఒకవేళ ఈ నియామకాల్లో ఎస్సీ వర్గీకరణ రిజర్వేషన్లు కల్పించకపోతే నష్టం జరిగే అవకాశం లేకపోలేదు. ప్రభుత్వం ఇప్పటికైనా పునరాలోచన చేసి... తరతరాల మాదిగల ఆవేదనను అర్థం చేసుకోవాలి. వర్గీకరణ అమలుతో కూడిన నియామకాలు చేపడితే తప్పా మాదిగ, ఉపకులాల బతుకుల్లో వెలుగులు నిండవు. ఎవరి జనాభా ప్రతిపాదికన వారికి దక్కాల్సిన వాటా దక్కాల్సిందే. ఆ దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. పాలకుల అధికార దాహనికి...మాదిగల నినాదం బలమై... మా బతుకులు బలిపీఠం మీద వేలాడేలా చేయడం మంచిది కాదు.

# ప్రవాస భారతీయులపై ప్రేమ లేని ప్రభుత్వాలు

దేశ సరిహద్దులు దాటి అరబ్ గల్ఫ్ దేశాలలో సేవలందిస్తున్న వలస కార్మికులు భారతదేశానికి అపారమైన విదేశీ మారకద్రవ్యం ఆర్జించి పెడుతున్నారు. దేశ సరిహద్దుల్లో సేవలందిస్తున్న భారత సైనికుల మాదిరిగా వలస కార్మికులు కూడా దేశాభివృద్ధికి పాటుపడుతున్నారు. గల్ఫ్ దేశాలకు వలస వెళ్లే వారు 95% ఒంటరిగానే వెళుతున్నారు. తక్కువ వేతనం వలన కుటుంబాన్ని వెంట తీసుకెళ్ళలేరు. కార్మికులు తమ భార్యా బిడ్డలను, తల్లి దండ్రులను, కుటుంబాన్ని, కన్న ఊరును, దేశాన్ని వదిలి విదేశాల్లో ఒంటరిగా జీవిస్తున్నారు. వారి కుటుంబ సభ్యులు కూడా ఎడబాటుతో బాధపడు తున్నారు. బతుకు తెరువు కోసం ఎడారి బాట పట్టిన 15 లక్షల మంది తెలంగాణ గల్ఫ్ వలస కార్మికుల, వారి కుటుంబాలవి దుర్భర జీవితాలు. వలస వెళ్లిన అభాగ్యులు ఎందరో వివిధ కారణాలలో గల్ఫ్ దేశాలలో అసువులు బాస్తున్నారు. ఆరు గల్ఫ్ దేశాలలో 89 లక్షల మంది భారతీయులు నివసిస్తుండగా ఇందులో సగటున రోజుకు పదిహేను మంది ఎన్నారైలు మృత్యువాత పడుతున్నారు. ఇంటర్నేషనల్ జర్నల్ ఆఫ్ కమ్యూనిటీ మెడిసిన్ అండ్ పబ్లిక్ హెల్త్ 2018లో విడుదల చేసిన నివేదిక ప్రకారం ఎన్నారైలు ఎక్కువగా హృదయ సంబంధిత సమస్యల కారణంగా మరణి స్తున్నారు. పగలు ఎండలో.. రాత్రి ఏసీ వాతావ రణంలో నివసించడం, శారీరక, మానసిక ఒత్తిడి, జీవన శైలి, నిద్ర లేమి, ఆహారపు అలవాట్లు, స్మార్ట్ ఫోన్ అధిక వినియోగం, ఆరోగ్య రక్షణకు తగిన చర్యలు తీసుకోకపోవడం లాంటి కారణాలు ఆకస్మిక మరణాలకు కారణాలని కొందరి అభిప్రాయం. గల్ఫ్ దేశాల్లో భారతీయుల బలవన్మరణాలు పెరుగుతున్నాయి. మానసిక, వ్యక్తిగత సమస్యలు, అప్పులు, కలలు కల్లలవడం, పనిలో ఒత్తిడి, అధమ స్థాయిలో జీవన పరిస్థితులు, సరిఅయిన వేతనాలు లేకపోవడం, భౌతిక దోపిడీ, మోసం, ద్రవ్యోల్బణం, ప్రియమైన కుటుంబ సభ్యులకు దూరంగా ఉండటం, ఒంటరితనం, సమస్యలను భావాలను పంచుకోవడానికి ఒక సర్కిల్ లేకపోవడం, వైవాహిక జీవితానికి దూరం, నిరాశ, మద్యానికి బానిస అవడము లాంటి కారణాలతో ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. 2014 నుండి 2019 వరకు ఆరు సంవత్సరాల కాలంలో ఆరు అరబ్ గల్ఫ్ దేశాలలో 33,930 మంది ప్రవాస భారతీయులు మృతి చెందారని ప్రభుత్వం 20 నవంబర్ 2019 న లోక్ సభకు తెలిపింది. ఆరేళ్లలో సౌదీ అరేబియా (15,022), యుఏఈ (9,473), కువైట్ (3,580),



ఒమాన్ (3,009), ఖతార్ (1,611), బహరేన్ (1,235) మంది ఎన్నారైలు చనిపోయినట్లు రికార్డులు స్పష్టం చేస్తున్నాయి. విదేశాలలో ప్రమాదాల్లో మరణించిన భారతీయుల వివరాలను 3 డిసెంబర్ 2021 న ప్రభుత్వం లోక్ సభ లో వెల్లడించింది. గత మూడేళ్లలో 63 దేశాలలో 2,384 మంది ఎన్నారైలు ప్రమాదాలలో మృతి చెందారు. సౌదీ అరేబియా (683), యుఏఈ (370), కువైట్ (195), ఓమాన్ (94), ఖతార్ (60), బహరేన్ (44) ఆరు గల్ఫ్ దేశాలలో 1,446 మంది ప్రమాదాలలో మృతి చెందారు. ప్రపంచ వ్యాప్తంగా జరిగిన భారతీయుల ప్రమాద మరణాలలో గల్ఫ్ లోనే 61 శాతం సంభవించాయి. ఇదిలా ఉండగా గత మూడేళ్లలో నేపాల్ (227), ఫిలిప్పీన్స్ (153), మలేసియా (76), సింగపూర్ (55) మంది ప్రమాదాల్లో మృతి చెందారు. విదేశాల్లో 468 ప్రమాద పరిహార కేసులు పెండింగ్ లో ఉన్నాయి. కువైట్ (142), ఓమాన్ (127), సౌదీ అరేబియా (85), ఖతార్ (41), యుఏఈ (24) కేసులు పెండింగ్ లో ఉన్నాయి. విదేశాలలో కోవిడ్ వలన 4,048 మంది ఎన్నారైలు మృతి చెందారని ప్రభుత్వం 3 డిసెంబర్ 2021 న లోక్ సభ కు తెలిపింది. సౌదీ అరేబియా (1,154), యుఏఈ (894), కువైట్ (668), ఓమాన్ (551), బహరేన్ (200), ఖతార్ (109) ఆరు అరబ్ గల్ఫ్ దేశాలలో 3,576 మంది కోవిడ్ తో చనిపోయారు. అన్ని దేశాల మొత్తం మరణాలలో పోలిస్తే గల్ఫ్ లోనే 88 శాతం మంది కోవిడ్ తో మృతి చెందారు. 2015 నుండి 2019 వరకు అయిదు సంవత్సరాల కాలంలో 125 దేశాలలో మృతి చెందిన 21,930 మంది మృతదేహాల శవపేటికలను భారత్ కు తెప్పించామని ప్రభుత్వం 5 ఫిబ్రవరి 2020 న లోక్ సభకు తెలిపింది.

వీటిలో అత్యధికం గల్ఫ్ దేశాలలో సంభవించడం గమనార్హం. శంషాబాద్ విమానాశ్రయం పోలీస్ స్టేషన్ రికార్డుల ప్రకారం.. ప్రతి సంవత్సరం దాదాపు 200 శవపేటికలు గల్ఫ్ దేశాల నుండి తెలంగాణకు చేరుతున్నాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన 2 జూన్ 2014 నుండి ఏప్రిల్ 2022 వరకు దాదాపు ఎనిమిదేళ్ల కాలంలో సుమారు 1,600 మంది తెలంగాణ వలస కార్మికుల శవపేటికలు రాష్ట్రానికి చేరుకున్నాయి. శవపేటికల కోసం నెలల తరబడి ఎదిరి చూడాల్సి వస్తున్నది. కొందరిని అక్కడే ఖననం చేస్తున్నారు. గల్ఫ్ దేశాల ఆసుపత్రుల మార్చురీ (శవాగారం) లలో వందలాది భారతీయుల మృతదేహాలు దిక్కులేక మగ్గుతున్నాయి. ఇదిలా ఉండగా... మృతుల కుటుంబాలను ఆదుకోవడానికి ఆనాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రూ. ఒక లక్ష చొప్పున ఎక్స్ గ్రేషియా (మృతధన సహాయం) ప్రకటిస్తూ 9 మే 2008 నాడు జీఓ నెం. 266 ను జారీ చేసింది. తర్వాతి కాలంలో గల్ఫ్ దేశాలలో వివిధ కారణాలతో చనిపోయిన పేద కార్మికులకు కూడా ఆర్థిక సహాయం చేయడం ప్రారంభమైంది. కొంత మందికి ఎక్స్ గ్రేషియా అందింది.

తెలంగాణ రాష్ట్రానికి చెందిన 15 లక్షల మంది కార్మికులు గల్ఫ్ దేశాలలో నివసిస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో ప్రవాస భారతీయుల పాత్ర ముఖ్యంగా... గల్ఫ్ దేశాలలోని వలస కార్మికుల పాత్ర మరువలేనిది.



రామ కిష్టయ్య సంగన భట్ల...

ఇటీవల రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం గల్ఫ్ మృతుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ. 5 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించాలని చారిత్రాత్మకమైన నిర్ణయం తీసుకుని, ఉత్తర్వులు జారీచేసింది. గల్ఫ్ బాధితులకు ప్రత్యేక ప్రజా వాణి, విజ్ఞప్తుల స్వీకరణ, పరిష్కార దిశగా అడుగులు వేస్తున్నది. ఎన్నారై పాలసీ (ప్రవాసీ విధానం) ఏర్పాటు చేయాలని, ఆరోగ్య బీమా, జీవిత బీమా, ప్రమాద బీమా, పెన్షన్ లాంటి సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టాలని గల్ఫ్ కార్మికులు డిమాండ్ చేస్తున్నారు.

# క్యాన్సర్ వ్యాధి ప్రమాదకరం, ప్రాణాంతకం !



డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

శరీరంలోని ఏదైనా ఒక అవయవ భాగంలో కణజాలం అపరిమితంగా, నియంత్రణ లేకుండా పెరగడం, ఇతర కణజాలాలకు వ్యాపించడం కారణంగా ఆయా భాగాల్లో గడ్డలు లేదా రాచ పుండు ఏర్పడడాన్ని క్యాన్సర్ వ్యాధిగా పిలుస్తారు. అతి ప్రమాదకర, ప్రాణాంతక క్యాన్సర్‌కు సరైన చికిత్స లేదు. తొలి దశలో గుర్తించడం వల్ల చికిత్సతో నయం చేయవచ్చు. క్యాన్సర్ రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవడమే మన చేతుల్లో ఉందని గమనించాలి. క్యాన్సర్ పట్ల పూర్తి అవగాహన, తీసుకోవలసిన జాగ్రత్తలు, చికిత్సా మార్గాలు, తెలి దశలో గుర్తించడం లాంటి పలు అంశాలను చర్చించే వేదికగా ప్రతి ఏట 07 నవంబర్ రోజున "జాతీయ క్యాన్సర్ అవగాహన దినం (నేషనల్ క్యాన్సర్ అవేర్‌నెస్ డే)"ను 2014 నుంచి పాటించుట ఆనవాయితీగా మారింది.

క్యాన్సర్‌లు పలు రకాలు: క్యాన్సర్ చికిత్సలో వినియోగపడే రేడియేషన్ థెరపీకి అవసరమైన రేడియం, పొలోనియం రేడియోధార్మిక మూలకాలను కనుగొన్ననోబెల్ బహుమతి గ్రహీత మేడమ్ క్యూరీ జన్మదినం సందర్భంగా 07 నవంబర్ రోజున క్యాన్సర్ అవగాహన దినంగా పాటిస్తున్నాం. వందకు పైగా క్యాన్సర్ రకాలున్నాయి. వీటిలో రొమ్ము, నోటి, గర్భాశయ, ఊపిరితిత్తుల, క్లోమ, ప్రోస్టేట్, ఎముకలు, రక్తం లాంటి అవయవాల క్యాన్సర్లు ప్రధానమైనవి. క్యాన్సర్లలో కార్సినోమా (చర్మ, రొమ్ము, క్లోమ, ఇతర గ్రంథులకు), సర్కోమా (రక్తనాళాల, ఎముకల, కండరాల), మెలనోమా (చర్మ, పిగ్మెంట్), లింఫోమా (లింఫోసైట్స్), ల్యుకేమియా (రక్తం) అనబడే వర్గాలు ఉన్నాయి. క్యాన్సర్లలో క్లోమ లేదా పాంక్రియాటిక్ క్యాన్సర్ అతి ప్రమాదకరమైనదిగా గుర్తించబడింది. భారత్‌లో ప్రతి రోజు 1,300 మంది క్యాన్సర్ బారినపడి మరణిస్తున్నారు. మన దేశ పురుషుల్లో ఊపిరితిత్తుల క్యాన్సర్, మహిళల్లో గర్భాశయ క్యాన్సర్‌లు ప్రాణాంతకంగా మారుతున్నాయి.

భారత్‌ను కబళించ చూస్తున్న ర్యాన్సర్ భూతం:

ప్రపంచవ్యాప్తంగా అసంక్రమిత వ్యాధులతో 71 శాతం మరణాలు నమోదు కాగా భారత్‌లో మాత్రం 63 శాతం మరణాలు సంభవిస్తుండగా, ఇందులో 9 శాతం మరణాలు క్యాన్సర్ వల్లనే నమోదు అవుతున్నాయి. 1975లో భారత ప్రభుత్వం ప్రారంభించిన "జాతీయ క్యాన్సర్ నియంత్రణ ప్రోగ్రామ్" ద్వారా క్యాన్సర్‌కు వైద్య సదుపాయాలను దేశవ్యాప్తంగా నెలకొల్పడం, 1984–85 నుంచి నివారణ చర్యలు/తొలి దశలో గుర్తించే ప్రయత్నాలు కొనసాగుతున్నాయి. ఆస్ట్రేలియా, న్యూజీలాండ్, హంగేరి, బెల్జియం, కెనడా, డెన్మార్క్, ఐర్లాండ్, అమెరికా లాంటి దేశాల్లో క్యాన్సర్ వ్యాధిగ్రస్తులు అధికంగా ఉన్నట్లు తేలింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ వివరాల ప్రకారం గరిష్టంగా 8.17 శాతం క్యాన్సర్ పేగులు భారత్‌లోనే ఉన్నట్లు పేర్కొనబడింది. భారత్‌లో 2.25 మిలియన్ల క్యాన్సర్ రోగులు ఉండగా, ప్రతి ఏట 1.1 మిలియన్ల కొత్త కేసులు బయట పడుతుండడం ప్రమాదకర హెచ్చరికగా భావించాలి. మన దేశంలో ప్రతి 8 నిమిషాలకు ఒక గర్భాశయ క్యాన్సర్ రోగి మరణిస్తున్నట్లు గణాంకాలు తెలుపుతున్నాయి. క్యాన్సర్ కేసుల్లో 66 శాతం వరకు ముదిరిన తర్వాతనే బయట పడడంతో ఆ రోగులను కాపాడడం కష్టం అవుతున్నది. భారతీయుల్లో ప్రతి 10 మందిలో ఒక్కరికి జీవితకాలంలో క్యాన్సర్ వచ్చే అవకాశం ఉందని, చనిపోయిన ప్రతి 15 మందిలో ఒక్కరు క్యాన్యర్ వ్యాధితో మరణిస్తున్నారని తెలుస్తున్నది. పొగాకు ఉత్పత్తుల దురలవాట్లతో నోటి, ఊపిరితిత్తుల క్యాన్సర్ కేసులు అధికంగా నమోదు కావడంతో పాటు భారతీయ మహిళల్లో రొమ్ము, గర్భాశయ క్యాన్సర్లు అధికంగా కనిపిస్తున్నాయి. వీటికి కోడు ఆల్కహాల్, మాదకద్రవ్యాలు, ఆహారలేమి, పోషకాహారలోపం, కాలుష్యం లాంటి కారణాలు కూడా క్యాన్సర్‌కు ఆజ్యం పోస్తున్నాయి.


క్యాన్సర్ లక్షణాలు, చికిత్సా మార్గాలు, జాగ్రత్తలు:

క్యాన్సర్ వ్యాధికి ఎలాంటి ముందస్తు లక్షణాలు కనిపించని కారణంగా తొలి దశలో గుర్తించడం కష్టంగా తోస్తున్నది. క్యాన్సర్ రోగ లక్షణాల్లో విరోచనాలు, దగ్గు, చర్మంపై మచ్చలు, ఉమ్మితే రక్తం పడడం, రక్తహీనత, రొమ్ములో గడ్డలు, మూత్ర సంబంధ మార్పులు, మలంలో రక్తం పడడం, బీజాల్లో గడ్డలు లాంటివి పేర్కొబడినవి. భారతంలో దాదాపు 50 శాతం క్యాన్సర్ కేసుల్లో రొమ్ము, గర్భాశయ, ఊపిరితిత్తుల, జీర్ణకోశ, పెద్ద పేగు క్యాన్సర్లు బయట పడుతున్నాయి. క్యాన్సర్ ప్రధాన చికిత్సల్లో ఇమ్యునోథెరపీ, రేడియోషన్ థెరపీ, కీమోథెరపీ, హార్మోన్ థెరపీ, టార్గెటెడ్ థెరపీ, స్టెమ్ సెల్ మార్పిడి, శస్త్ర చికిత్స, ప్రిసీషన్ మెజిసిన్ లాంటివి బహుళ ప్రచారంలో ఉన్నాయి. శరీర బరువు నియంత్రణ, పోషకాహారం, శారీరక శ్రమ, టీకాలు, క్రమం తప్పకుండా చెక్‌అప్‌లు, తీవ్రమైన ఎండ పడకుండా చూసుకోవడం, పొగాకు/ఆల్కహాల్ దురలవాట్లకు దూరంగా ఉండడం లాంటి జాహ్రత్తలు క్యాన్సర్ రోగం బారినపడకుండా అడ్డుకుంటాయి. శరీరంలోని ఏ భాగంలోనైనా గడ్డలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించడం తప్పనిసరి అని గమనించాలి. క్యాన్సర్ పట్ల అవగాహన కలిగి ఉండడం, జీవనశైలిని మార్చుకోవడం లాంటి చర్యలతో క్యాన్సర్‌ను తిప్పికొట్టి క్యాన్సర్ లేని ప్రపంచాన్ని నిర్మించే ప్రయత్నాలు చేద్దాం.

# పర్యావరణ పరిరక్షణ సామాజిక బాధ్యత

అంతర్జాతీయ పర్యావరణ దోపిడీ అనేది ఒక దేశం లేదా సంస్థ తన ఆర్థిక లాభం కోసం సహజ వనరులను దోచుకోవడం, దుర్వినియోగం చేయడం. ఇది ప్రధానంగా అడవుల నరికివేత, ఖనిజ సంపదను పెద్ద స్థాయిలో తవ్వుకోవడం, నీటి వనరులను అతిగా వినియోగించడం వంటి రూపాలలో ఉంటుంది. ఈ దోపిడీ వల్ల స్థానిక జీవజాలం, స్థానిక జనాభా తీవ్రంగా ప్రభావితం అవుతుంది. తక్కువ అభివృద్ధి చెందిన దేశాలు లేదా అభివృద్ధి చెందుతున్న దేశాలు, తమ పర్యావరణం మరియు వనరులను పరిరక్షించడానికి తగిన విధానాలను అనుసరించలేక పోతున్నాయి. ఇది ఆ దేశాల పర్యావరణాన్ని తీవ్ర స్థాయిలో నాశనం చేస్తోంది. ప్రపంచం మొత్తం పర్యావరణ సమస్యలతో కొట్టుమిట్టాడుతోంది. గ్లోబల్ వార్మింగ్, వాయు కాలుష్యం, నీటి ప్రదూషణ, జీవవైవిధ్యం నష్టం వంటి అనేక సమస్యలు మన జీవన విధానాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయి. ఈ సమస్యలకు ప్రధాన కారణం అంతర్జాతీయ స్థాయిలో జరుగుతున్న పర్యావరణ దోపిడీ. ఒక దేశం లేదా సంస్థ తన ఆర్థిక ప్రయోజనాల కోసం ఇతర దేశాల సహజ వనరులను దోపిడీ చేయడం, తద్వారా స్థానిక ప్రజల జీవన విధానాలపై ప్రతికూల ప్రభావం చూపడం, పర్యావరణ దోపిడీకి ఉదాహరణలుగా చెప్పవచ్చు. ఈ సమస్యను అరికట్టేందుకు మరియు పర్యావరణ పరిరక్షణను ప్రోత్సహించేందుకు ప్రతి సంవత్సరం ఒక నిర్దిష్ట దినాన్ని పాటిస్తారు. ఈ సందర్భంలో అంతర్జాతీయ పర్యావరణ దోపిడీ అంటే ఏమిటి, దాని ప్రభావాలు, నివారణ చర్యలు, మన బాధ్యతలు వంటి అంశాలను పరిశీలించడం అవసరం. అడవుల నరికివేత, భారీ పరిశ్రమల నెలకొల్పటం, రసాయనాల వాడకం వంటివి అనేక జంతువుల, వృక్షజాలం నివాసాలను ధ్వంసం చేస్తాయి. వీటి వల్ల అనేక జీవజాతులు అంతరించి పోతాయి. జీవవైవిధ్యం కనుమరుగవడం వల్ల పర్యావరణ సమతుల్యతలో గణనీయమైన మార్పులు వస్తాయి. పరిశ్రమల నుంచి ఉద్గారాలు, వ్యవసాయ రసాయనాలు, మరియు ఇతర వ్యర్థ పదార్థాలు నదులు, సముద్రాలు, వాయు మండలాన్ని కలుషితం చేస్తాయి. ఇది పర్యావరణానికి మాత్రమే కాకుండా, మన ఆరోగ్యానికీ ప్రమాదకరం. దీని వలన వాయు కాలుష్యం, నీటి కాలుష్యం, భూసమర్థవంతత తగ్గిపోవడం వంటి సమస్యలు తలెత్తుతాయి. వనరులను అతిగా వినియోగించడం, చెట్లను నరికివేయడం, గ్రీన్‌హౌస్ వాయువుల ఉద్గారాలను పెంచడం వలన వాతావరణంలో వేడి పెరుగుతోంది. దీని కారణంగా గ్లోబల్ వార్మింగ్ అనే సమస్య పెరిగి వాతావరణంలో అతివృష్టి, కరువు వంటి ప్రతికూల మార్పులు చోటు. చేసుకుంటున్నాయి. వాతావరణ మార్పు వల్ల వరదలు, కరువులు, అగ్ని ప్రమాదాలు వంటి సహజ వైపరీత్యాలు ఎక్కువగా సంభవిస్తున్నాయి. ఈ ప్రక్రియలతో పర్యావరణ నాశనం తక్షణమే కనిపించక పోయినా, దీర్ఘకాలంలో వీటి ప్రతికూల ప్రభావం పెద్ద స్థాయిలో ఉంటుంది. కాలుష్యం వల్ల మన ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావాలు ఏర్పడతాయి. వాయు కాలుష్యం వల్ల శ్వాసకోశ వ్యాధులు, నీటి కాలుష్యం వల్ల నీటి ద్వారా వ్యాప్తిచెందే వ్యాధులు ప్రబలుతున్నాయి.





శరీరంలో విష పదార్థాలు చేరటం వల్ల కేన్సర్, జన్యు వ్యాధులు వంటి తీవ్రమైన ఆరోగ్య సమస్యలు కూడా ఉత్పన్నం అవుతున్నాయి. అంతర్జాతీయ పర్యావరణ దోపిడీని అరికట్టడానికి ప్రయత్నాలు జరిగాయి. పర్యావరణ పరిరక్షణ కోసం పలు అంతర్జాతీయ ఒప్పందాలు కుదిరాయి. టోక్యో ప్రోటోకాల్, పారిస్ ఒప్పందం వంటి ఒప్పందాలు ద్వారా వాయు కాలుష్యాన్ని తగ్గించేందుకు దేశాలు ఒక ప్రణాళికను అనుసరిస్తున్నాయి. ఈ ఒప్పందాలు పర్యావరణ పరిరక్షణకు దేశాల మధ్య సహకారాన్ని పెంపొందిస్తున్నాయి.

ప్రతి దేశం పర్యావరణ పరిరక్షణ కోసం స్వంత చట్టాలను రూపొందిస్తోంది. వనరులను అధికంగా వినియోగించే సంస్థలపై నియంత్రణ విధించేలా చట్టాలు అమలు చేస్తున్నాయి. కాలుష్య నియంత్రణ, వనరుల పరిరక్షణ, రక్షణాత్మక చర్యలు తీసుకునేలా ప్రభుత్వాలు చట్టాలను రూపొందిస్తున్నాయి. పర్యావరణ అవగాహన కార్యక్రమాలు:

పర్యావరణ పరిరక్షణపై ప్రజలలో అవగాహన పెంచేందుకు ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు మరియు ఇతర సంస్థలు జాగృతి కార్యక్రమాలను నిర్వహిస్తున్నాయి. పర్యావరణ సమస్యలను ప్రజలకు వివరించడం, అవగాహన కల్పించడం వల్ల ప్రజలు తమ జీవనశైలిని సవరించుకోవడానికి ఆసక్తి చూపిస్తారు.

శిలాజ ఇంధనాలకు ప్రత్యామ్నాయంగా సౌరశక్తి, పవనశక్తి వంటి పునరుత్పాదక ఇంధనాలను వినియోగించడాన్ని ప్రోత్సహిస్తున్నారు. ఈ వనరులు పర్యావరణానికి హానికరమైన కర్బన ఉద్గారాలను తగ్గించడంలో సహాయ. పడతాయి. ప్రతి వ్యక్తి పర్యావరణ పరిరక్షణలో తన వంతు బాధ్యతను నిర్వర్తించాలి. వాహనాలను తక్కువగా వినియోగించడం, పునర్వినియోగ పదార్థాలు ఉపయోగించడం, నీటి వనరులను ఆదా చేయడం ద్వారా కాలుష్యాన్ని తగ్గించవచ్చు. పర్యావరణానికి మేలు చేసే మొక్కలను నాటి, వాటిని సంరక్షించడం ద్వారా వాయు కాలుష్యం తగ్గించవచ్చు.

పర్యావరణానికి హాని కలిగించని ఉత్పత్తులను ఎంచుకోవడం, ప్లాస్టిక్ వంటి పదార్థాల వాడకాన్ని తగ్గించడం,

మన పరిసరాల్లోని వారికి పర్యావరణ పరిరక్షణ యొక్క ప్రాముఖ్యతను వివరించడం చేపట్టాలి. అంతర్జాతీయ పర్యావరణ దోపిడీ ఒక తీవ్రమైన సమస్యగా మనముందుంది. దీనిని అరికట్టడానికి ప్రభుత్వాలు, సంస్థలు, మరియు ప్రజలు కలిసి కృషి చేయాలి. పర్యావరణాన్ని కాపాడడంలో ప్రతి ఒక్కరి బాధ్యత అత్యంత కీలకం. మనం పర్యావరణాన్ని కాపాడుకుంటేనే భవిష్యత్తు తరాలకు ఆరోగ్యకరమైన జీవనం అందించ గలుగుతాం.

# అసమానతలు లేని నూతన సమాజం కోసం పోరాడుదాం

## –గౌని. ఐలయ్య, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి.





కొత్తగూడ నవంబర్ 05(వుదయం ప్రతినిధి ):అసమానతలు లేని నూతన సమాజం కోసం పోరాడుదాం అని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య అన్నారు. సోమవారం సాయంత్రం కామ్రేడ్ జానకి రామ్ రెడ్డి ( మంగన్న) పాలడుగు కృష్ణ ల మినీ స్మారక సభ లడాయి గడ్డ ప్రాంతీయ కమిటీ ఆధ్వర్యంలో గుగ్గిళ్ళ వెంకన్న అధ్యక్షతన నిర్వహించారు. ఈ యొక్క సభకు ముందు కొర్ర తండా, రామన్నగూడెం, లడాయిగడ్డ, గ్రామాలలో అరుణోదయ డప్పు దళంతో భారీ ర్యాలీ ప్రదర్శన నిర్వహించి కామ్రేడ్ జానకి రామ్ రెడ్డి పాలడుగు కృష్ణ స్మారక స్తూపం పై పిట్టల దేవేందర్ జెండా ఆవిష్కరణ చేశారు.అనంతరం కామ్రేడ్ ఎల్లన్న, ముస్మీ అమరవీరులు,కామ్రేడ్ సుజాత, కూమర్,ఎదునూరి వెంకన్న, ముస్మి ప్రాంతీయ కమిటీ సీనియర్ నాయకులు మనుగొండ సాయన్న ల చిత్రపటాలకు పూలతో విప్లవ జోహార్లు అర్పించి రెండు నిమిషాలు మౌనం పాటించడం జరిగింది.ఈ యొక్క సభకు ముఖ్య అతిథిగా గౌవిని ఐలయ్య సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి హాజరై మాట్లాడుతూ 75 సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో ప్రజలకు ఒరిగింది ఏమీ లేదు. ఎక్కడ వేసిన గొంగళి అక్కడిలాగనే ఉన్న చందంగా నేటి సమాజంలో ప్రజల యొక్క సమస్యలు పరిష్కరించకుండా ప్రజల హక్కులనుహరిస్తూ కేవలం ఓటు బ్యాంకు కోసవే ప్రజల్ని ఉపయోగించుకొని ప్రభుత్వాలను ఏలుతూ ప్రజల్ని విస్మరిస్తున్న సందర్భంలో గోదావరి లోయ సాయుధ ప్రతిఘటన పోరాటంలో అమరులైన విప్లవ వీరుల త్యాగ ఫలితంగా నేడు ప్రజలు మూడు పూటలా అన్నం తినగలుగుతున్నారు అనే వాస్తవ విషయాన్ని ప్రజలు గమనించి దోపిడీ అసమానతలు లేని నూతన సమాజం కోసం అమరుల బాటలో ఉండాలని వారు పిలుపునిచ్చారు.అదే విధంగా వేలుబెల్లి గ్రామంలో అమరులు ఉల్లెంగుల సాయన్న, ఎట్టి లక్ష్మన్న, సిద్ధబోయిన లక్ష్మయ్య స్మారక స్తూపాలపై నేతుల అంజయ్య, కొమురన్నల జెండాలు ఎగరవేశారు.ఈ యొక్క సభలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు బూర్కా వెంకటయ్య, శ్రీశైలం ఎస్ డి ఎల్ సి కార్యదర్శి, పసునూరి రాజమల్లు, గట్టి సురేందర్, పిట్టల దేవేందర్, రాసమల్ల శ్రీను, రవీందర్,సత్యనారాయణ పిట్టల రాఘవులు,రామ్ సింగ్, పూర్ణ చందర్, ఈసం రామస్వామి, జామ్లా, డప్పు డప్పు దళం మాస్టర్ రామచంద్ర, కాసర్ల నాగేష్, నరేష్, గట్టి వెంకన్న,రాజా, నాంపల్లి వెంకన్న,కావటి రజిత, గట్టి లక్ష్మి, ఎన్నం భారతమ్మ, నాగమ్మ మనుగొండ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# మద్యం మత్తులో ప్రభుత్వ ఉపాధ్యాయుడు

కోదాడ, మోతే నవంబర్ 5(వుదయం )ఉపాధ్యాయుడు అంటే పదిమందికి మార్గదర్శి. వారు చెప్పే విద్యాబుద్ధులు విద్యార్థుల భవిష్యత్తును ప్రభావితం చేస్తాయి. అలా అనేకమంది విద్యార్థులను ఉపాధ్యాయులు తీర్చిదిద్ది ఉన్నత స్థానాలలో నిలబెట్టారు. కానీ కొన్ని చోట్ల ఉపాధ్యాయులు చేస్తున్న పని విద్యావ్యవస్థకు మాయని మచ్చగా కనిపిస్తుంది.విద్యాబుద్ధులు చెప్పాల్సిన ఓ ఉపాధ్యాయుడు మద్యానికి బానిసై విద్యా వ్యవస్థకు చెడ్డ పేరు తెస్తున్న ఘటన సూర్యాపేట జిల్లా మోతె మండలం రామాపురం తండాలో చోటుచేసుకుంది. ఉపేందర్ రామాపురం తండాలో ఎస్జీటీ ఉపాధ్యాయుడిగా గత మూడేళ్ళుగా పనిచేస్తున్నాడు. ఈ ఉపాధ్యాయుడికి మద్యం లేనిదే పూట గడవదు. ప్రతిరోజు పాఠశాలలో మద్యం, ధూమపానం ఉండాల్సిందే. నిత్యం పుష్టిగా తాగి తరగతి గదిలోనే పడుకోవడం ఆనవాయితీగా మారింది. విద్యార్థులకు దినదిన గండంలా మారిన ఉపేందర్ ను సస్పెండ్ చేయాలని గ్రామస్థులు, విద్యార్థులు ఉన్నతాధికారులకు



పలుమార్లు విన్నవించినప్పటికీ ఫలితం లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# ఎండోమెంట్ అధికారులకు ప్రోటోకాల్ తెలువదా

(గద్వాల ,నవంబర్05(వుదయం ప్రతినిధి): జోగులాంబ గద్వాల జిల్లా గ్రంథాలయం చైర్మన్ నీలి శ్రీనివాసులు వుదయం తెలుగు డైలీ దినపత్రిక ప్రతినిధితో మాట్లాడుతూజోగులాంబ గద్వాల జిల్లా కెటి దొడ్డి మండలం వెంకటాపురం శ్రీలక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోస్సవాలు ( జాతర ) జరుగు ఉస్సవాలకు ప్రతీ ముక్య నాయకులకు ముందుగానే ఆహ్వాన పత్రికను అందరికి అందజేశారు ఎండోమెంట్ అధికారి ( ఈవో ) పురెందర్ , అయితే గత నెల 18 వ తారీకున నీలి శ్రీనివాసులు గ్రంథాలయ ఛైర్మెన్ గా ప్రామానం శిఖరం చేశారు అయితే గ్రంథాలయ ఛైర్మెన్ కు ప్రోటోకాల్ ప్రకారంగా నీలి శ్రీనివాసులుకు ఎటువంటి ఆహ్వాన పత్రిక ఇవ్వలేదని ఎందుకు, ఈవో కి బడుగు బలహీన వర్గాలపై



బేధాభిప్రాతాలు ఎందుకు అని నీలి శ్రీనివాసులు అన్నారు. ఆహ్వాన పత్రిక ఇవ్వక పోయినా ఫోన్ చేసి చెప్పినా బాగుంటుంది కధ మాపై ఎందుకు ఇంత కక్ష ఈఓ పురెందర్ కు , ఈఓ అంటే ఏదో ఒక ఆలయానికి పట్టం కట్టిస్తే బాగుంటుంది కానీ , అల్లంపూరు , రేణుకా ఎల్లమ్మ , పాగుంట ఇలా ఎన్నో ఆలయాలకు అధికారం కట్టపెడితే అధికార దాహం తలకెక్కి పిచ్చి పిచ్చి షాష్టాలు చేస్తున్న ఈఓ పై వెంటనే చర్యతీసుకోవాలని ఈ విషయాన్ని వదిలేదు లేదని ఎండోమెంట్ కమీషనర్ దృష్టికి తీసుకెళతామని గ్రంథాలయ ఛైర్మెన్ నీలి శ్రీనివాసులు అన్నారు.

# ఎన్యుమరేటర్లు ఖచ్చితమైన శిక్షణనుపొంది ఉండాలి...

## –ఎంపీడీఓ రామకృష్ణ





పినపాక నియోజకవర్గం ,నవంబర్05(వుదయం ప్రతినిధి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక, ఆర్థిక సర్వే ప్రక్రియలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను నిర్వహించడానికి ఎన్యుమరేటర్లు ఖచ్చితమైన శిక్షణను పొంది ఉండాలని పినపాక ఎంపీడీవో రామకృష్ణ అన్నారు. సోమవారం పినపాక మండల కేంద్రంలో గల రైతు వేదిక సమావేశ మందిరం లో సామాజిక, ఆర్థిక, సర్వే నిర్వహణలో ట్రైనర్స్ నిర్వహించిన శిక్షణా కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సర్వే నిర్వహణపై దిశానిర్దేశం చేశారు.ఈసందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ నవంబర్ 6నుండి రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే చేపట్టబోతున్న సందర్భంగా సర్వేలో పాల్గొనే ఎన్యుమరేటర్లు శిక్షణ పొంది నిష్ణాతులు కావాలని తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా కుటుంబాల సమగ్ర సమాచార సేకరణ చేపట్టాలని సూచించారు. సమగ్ర సర్వే ద్వారాప్రభుత్వ పథకాలు చిట్టచివరి పేదవారికి చేరేందుకు దోహదపడతాయని పేర్కొన్నారు. ప్రతి కుటుంబం సామాజిక, ఆర్థిక, విద్య , ఉపాధి, రాజకీయ, కులాల వారిగా సర్వేలో వివరాలు నమోదులు చేయాలని తెలిపారు. నిర్వహణకు పదిమంది ఎన్యూమరేటర్లను పర్యవేక్షణ చేసేందుకు ఒక సూపర్ వైజర్ ను నియమించడం జరిగిందని అన్నారు. గ్రామంలోని 150 కుటుంబాలకు ఒక ఎన్యూమరేటర్ ను నియమించనున్నట్లు తెలిపారు.ఇంటి నెంబరు ఆధారంగా సర్వే ఉంటుందని, ఎన్యూమరేటర్లు తు.చ తప్పక ప్రతి ఇంటికి వెళ్లి సమగ్ర సమాచారాన్ని నింపాల్సి ఉంటుందని అన్నారు. ఆధార్ కార్డు ప్రకారం కచ్చితంగా వివరాలు నమోదు చేయాలన్నారు. సర్వే ప్రక్రియలో సూపర్ వైజర్స్ పది శాతం కచ్చితంగా తనిఖీ చేయాలని తెలిపారు.కుటుంబాన్ని క్రమ పద్ధతిలో జాబితా తయారు చేయాల్సి ఉంటుందని తెలిపారు. ప్రతి ఇంట్లో నివసించే వారి సంఖ్యను నిర్ధారించాలని, ప్రతి కుటుంబానికి సంబంధించిన ప్రాథమిక సమాచారం సేకరించి (ఇంటి నంబరు, ఇంటి యజమాని పేరు వంటి వివరాలు) ఫారంలో నవోదు చేయాలని సూచించారు. సర్వే పూర్తి అయిన తదుపరి వివరాలు నింపిన స్టిక్కర్ ని ఇంటి గోడపై అతికించాలన్నారు. సర్వే నిర్వహణ ఎన్యుమరేటర్ల మార్గదర్శకాలను అనుసరించి సర్వే నిర్వహించాలని పేర్కొన్నారు. ఎన్యుమరేటర్లు సర్వేలో ప్రజలతో గౌరవంగా, హుందాగా వ్యవహరించాలని తెలిపారు.ఈ సర్వే యొక్క ప్రధాన ఉద్దేశంపై ప్రజలకి పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. తయారు చేయబడిన ప్రశ్నావళిని ఉపయోగించి సమాచారాన్ని సేకరించాలని, ప్రతి ఇంటి నుండి స్పష్టత కల్గిన ఖచ్చితమైన సమాచారాన్ని నమోదు చేయాలన్నారు. సూపర్వైజర్ లు ఫీల్డ్ ఎన్యుమరేటర్ల పనితీరును పర్యవేక్షించి అవసరమైన సహాయాన్ని అందించాలని, ఏదేని సందేహాలు వస్తే వారి సందేహాలను నివృత్తి చేయాలన్నారు.2011 జనాభా లెక్కల ప్రకారం ఈ సర్వే నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు.నమోదులో జిల్లా కోడ్, మండల కోడ్, ఎన్యూమరేషన్ నంబర్స్ కచ్చితంగా నమోదు చేయాలన్నారు. ఎన్యూమరేషన్ ప్రక్రియలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. సర్వే అనంతరం వివరాలను డేటా ఎంట్రీ చేసేందుకు డేటా ఎంట్రీ ఆపరేటర్లును ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ఎంపీఓ వెంకటేశ్వరరావు, ఏపీవో వీరభద్రస్వామి, ట్రైనర్లు, ఉపాధ్యాయులు,సెక్రటరీలు తదితరులుపాల్గొన్నారు .

# దివ్యాంగుల..దీన గాధ.?

### ఏడు నెలల నుండి సదరం స్లాబ్ ఆకపోవడంతో
### దివ్యాంగులు రోడ్డున పడుతున్నాం
### పట్టించుకోని జిల్లా అధికారులు

**ఇప్పటికైనా సదరం స్లాబ్ బుక్ అయ్యే విధంగా చొరవ తీసుకోవాలని దివ్యాంగుల దీనగాధ**





లింగాల ,నవంబర్05(వుదయం ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగులైన మూగ చెవిటి తదితర దివ్యాంగులకు ఆదుకునే వారు సరిగ్గా పోవడంతో వారి బతుకులు చిన్న భిన్నం అవుతున్న నేపథ్యంలో ప్రభుత్వాలు వారికి ఆసరా పథకం ద్వారా నాలుగు వేల 16 రూపాయలను అందించి వారికి ఆదుకోవడం జరుగుతుంది. కానీ ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత దివ్యాంగులకు కొత్తవారికి రెన్యువల్ చేసే వారికి సదరం స్లాబ్ బుక్ కాకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ముఖ్యంగా నాగర్కర్నూల్ జిల్లా లింగాల మండల లో ఉన్న దివ్యాంగుల ప్రతినెలా ఒకటవ రెండవ తేదీన సదరం క్యాంపు నిర్వహిస్తున్నామని ఈ క్యాంపుకు సదరం స్లాబ్ బుక్ చేసుకుని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా అధికారులు పత్రికల్లో ప్రకటనలు చేయడం జరుగుతుంది.ఆ ప్రకటన ద్వారా దివ్యాంగులు మీసేవ కేంద్రాలకు వెళ్లి గంటల తరబడి ఉన్న స్లాబ్ బుక్ కాకూడదు వెనుతిరిగి మళ్లీ వచ్చేనెల రావాలని మీసేవ నిర్వాహకులు వారికి తెలపడంతో నాన్న తిప్పలు పడుకుంటూ తమ ఊళ్ళకు వెళ్లడం జరుగుతుందని దివ్యాంగులు వాపోతున్నారు. ఏడు నెలల నుంచి ఇదే పరిస్థితి నెలకొందని దివ్యాంగులు వాపోతున్నారు. కొందరు కన్నబిడ్డలు కూడా ఆదరించకపోయినా పించెను ద్వారా తమ జీవనాన్ని నెట్టుకోస్తున్నామని అన్నారు. ఇప్పటికైనా జిల్లా సంబంధిత అధికారులు చొరవ తీసుకొని సదరం స్లాబ్ బుక్ అయ్యే విధంగా చొరవ తీసుకోవాల్సిన అవసరం ఉందని దివ్యాంగులు దీనగాధతో వేడుకుంటున్నామన్నారు.

# వారిధాన్యం పై అధికారులు తనిఖీలు..



(వుదయంప్రతినిధి) కామారెడ్డి మద్నూర్ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలనుసారంగా రాష్ట్ర సరిహద్దు ప్రాంతాలలో వ్యవసాయ అధికారులు మమ్మరంగా తనిఖీలు చేపడుతున్నారు ఇతర రాష్ట్రాల నుండి తెలంగాణ రాష్ట్రంలో వరి ధాన్యం సరఫరా కాకుండా ఎప్పటికి అప్పుడు మమ్మరంగా తనిఖీలు చేస్తున్నారు ఇందులో ఏవో రాజు ఏఈఓ భజన రికార్డ్ అసిస్టెంట్ సంగ్రామ్ మరియు ఎక్సైజ్ జంధర్ దేవిసింగ్ హన్మంత్ ఉన్నారు..

# భక్తులతో కళకళలాడుతున్న ఆలయాలు.

నాగుల చవితి సందర్భంగా పుట్టలో పాలు పోస్తున్న భక్తులు.



ఖానాపురం నవంబర్ 5 వుదయం ప్రతినిది.కార్తీక మాస%శీ% శుభ సందర్భంగా నాగుల చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని మండలంలోని 20 గ్రామ పంచాయతీల పరిధిలోని ఆలయాల వద్ద పుట్టల వద్ద భక్తులతో ఆలయాలు కలకలాడుతున్నాయి. ఆలయాల వద్ద పుట్టల వద్ద భక్తులు మహిళలు పురుషులు పుట్టల వద్ద పసుపు కుంకుమ వేసి కోడి గుడ్డు పాలు పండ్లు నైవేద్యం సమర్పించి ఆయా ఆలయాల వద్ద పుట్టల వద్ద పాలు పోసి కొబ్బరికాయ కొట్టి ప్రత్యేక పూజలు చేస్తున్నారు. పూజల అనంతరం ఆయా ఆలయాల వద్ద అర్చక స్వాములు భక్తుల గోత్ర నామాలు చదివి తీర్థ ప్రసాదలను అర్చక స్వాములు భక్తులకు అందజేస్తున్నారు.

ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ఆలయల అర్చక స్వాములు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు 4 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం.

### ఉమ్మడి జిల్లా ఓడిసిఎంఎస్ చైర్మన్ రామస్వామి నాయక్ ఆధ్వర్యంలో.
### సొసైటీ సీఈవో ఆంజనేయులు.



ఖానాపురం నవంబర్ 5 వుదయం ప్రతినిధి.ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పరిధిలోని నేడు బుధవారం ఉదయం నాలుగు సెంటర్లలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఉమ్మడి జిల్లా ఓడిసిఎంఎస్ చైర్మన్ గూగులోతు రామస్వామినాయక్ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్నట్లు సొసైటీ సీఈవో ఎల్లబోయిన ఆంజనేయులు తెలిపారు. ఈ సందర్భంగా సొసైటీ సీఈవో మాట్లాడుతూ రైతులు పండించిన వరి ధాన్యమును ప్రభుత్వ మద్దతు ధరతో కొనుగోలు చేస్తామని రైతులకు తెలుపుతూ, నేడు బుధవారం ఉదయం 8 గంటలకు మండల కేంద్రంలోని సబ్ మార్కెట్ యార్డ్ ఆవరణలోని, 8.30 నరకు ధర్మరావుపేట గ్రామంలోని, 9 గంటలకు బుధరావుపేట గ్రామంలో, 9 30 నరకు మంగలవారిపేట గ్రామంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఉమ్మడి జిల్లా ఓడిసిఎంఎస్ చైర్మన్ కొనుగోలు సెంటర్లను ప్రారంభిస్తారని తెలుపుతూ, ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు, మాజీ మార్కెట్ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మహాలక్ష్మి వెంకటనరసయ్య, సొసైటీ పాలకవర్గం, ఆయా గ్రామాల మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు గ్రామ పార్టీ అధ్యక్షులు కార్యదర్శులు మాజీ రైతుబంధు కన్వీనర్లు రైతులు అన్ని పార్టీలకు చెందిన ముఖ్యనాయకులు తదితరులు సకాలంలో ఆయా కొనుగోలు కేంద్రాల వద్దకు హాజరుకావాలని సీఈవో తెలిపారు.

# తేమతో మద్దతు ధర పొందాలి.

### ఎన్ డి టి కాటన్ ఇండస్ట్రీస్ లో కొనుగోలు కేంద్రం ప్రారంభం.



నాగర్ కర్నూల్ నవంబర్ 05(వుదయం ప్రతినిధి) పత్తి రైతులు ఎనిమిది శాతం తేమను కలిగి ఉన్న పత్తిని సిసిఐ కెనుగోలు కేంద్రానికి తరలించి మద్దతు ధరను పొందాలని సిసిఐ అధికారి రమేష్ కోరారు మంగళవారం జిల్లాలోని ఉరుకొండ పేట ఎన్ డి టి కాటన్ ఇండస్ట్రీస్ లో కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పత్తి రైతులను ఆదుకునేందుకు మద్దతు ధరను ప్రకటించడం జరిగిందని ప్రతి రైతు తేమ శాతాన్ని కలిగి ఉన్న పత్తిని తరలించి మద్దతు ధరకు విక్రయించాలని కోరారు. దళారులను ఆశ్రయించకుండా నేరుగా రైతులు పత్తిని సిసిఐ కొనుగోలు కేంద్రాలకు తరలించాలని సూచించారు ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ అధికారి భగవంతు మిల్లు యజమాని నర్సిని వంశీ సూపర్వైజర్ జాజుల బాలరాజు తో పాటు అధికారులు రైతులు పాల్గొన్నారు

# రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన అనిల్




ధరూర్ ,నవంబర్05(వుదయం ప్రతినిధి): జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల నియోజక వర్గంలోని ధరూరు మండలం కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి అనిల్ ఎన్నికయ్యారు. సోమవారం రోజు ఉండవెల్లి లో జరిగిన జోనల్ స్థాయి అండర్ 14 కబడ్డీ పోటీలలో గద్వాల జిల్లా తరపున పాల్గొని చక్కటి ప్రతిభ కనబరిచారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన అనిల్ ఈనెల 7వ తేదీ నుండి పదవ తేదీ వరకు జరిగే రాష్ట్రస్థాయి అండర్ 14 కబడ్డీ పోటీలు యాదాద్రి భువనగిరి జిల్లాలో జరుగుతాయి. ఈ పోటీలలో పాల్గొని చక్కటి ప్రతిభ కనబరచాలని విద్యార్థికి గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు ప్రతాప్ రెడ్డి, పిఈటి శ్రీనివాసులు, పాఠశాల ఉపాధ్యాయ బృందం అభినందించారు.

# మియా

కూలీ అడ్డా వద్ద కలిసాడు
పనిమంతుడు బుద్ధిమంతుడు
నిజాలే చెబుతాడు
నిష్కాముడు, శ్రమజీవి
ఉత్తర భారతం అసలు ఊరు
తెలుగు రాదు, ఆంగ్లం కూడా
హిందీ కొంచెం కొంచెం
ఉదయం ఎనిమిదన్నరకే
కూడలికి వస్తాడు
మాటలు కుదిరితే, పని తక్షణమే
ఆరంభిస్తాడు, మనసు పెట్టి పని చేస్తాడు,
ఖచ్చితమైన మాటలు
నిశ్చితమైన కార్యదీక్ష
తక్కువ సంభాషణ
ఎక్కువ వ్యాసంగము
అందరి మంచి కోరుకుంటాడు
అడగక పోయినా ఆలోచించి
మంచి సలహాలిస్తాడు
సాయం చేసి చూపిస్తాడు
సూటి మనిషి నిర్మల హృదయం
మంచితనానికి ఆలోచన ఉంది
వివేకము ఉంది అడ్డుగోడలు లేవు
నీవు ఆనందిస్తే నా కెందుకు నొప్పి?
నీకు నొప్పయితే నాకెందుకు ఆహ్లాదము?
వివేకానికి స్థలాలు హద్దులు లేవు,
సమశీతోష్ణ నెలవుల్లో కుళ్ళు కుట్రలు
పనివాళ్ల గుడిసెల్లో ఉత్తమ చింతనలు
పనులు చిన్నవి, ఘనమైనవి ఉండవు
దృక్పథాలు అల్పాలు, ఉన్నతాలు ఉంటాయి

సీతా రామ రాజు సనపల

## ధర్మసాగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను సందర్శించిన డి.ఎం అండ్ హెచ్.ఓ డాక్టర్.అప్పారావ్







ధర్మసాగర్ వుదయం ప్రతినిధి2024 మంగళవారం 05ఈరోజు ధర్మసాగర్ మండలం లోని ముప్పారం నూతన ఆరోగ్య ఉపకేంద్రంను డి.ఎం అండ్ హెచ్.ఓ డాక్టర్.అప్పారావ్ సందర్శించి నెల రోజల లోపు అన్ని పనులను పూర్తి చేసి ఉపకేంద్రంను ప్రారంభించి ప్రజలకు అన్ని సేవలను అందిచాలని, మరియు ధర్మసాగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను సందర్శించి, ఈరోజు ఆశకార్యకర్తల సమావేశంలో ఆశలు అన్ని కార్యక్రమాలలో ముందుండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పి.హెచ్.సి డాక్టర్.గోపినాథ్, సి.హెచ్.ఓ నెహ్రూ చెంద్, డాక్టర్.మహేందర్, ఎం.ఎల్.హెచ్.పి డాక్టర్లు, సూపెర్వైసర్లు రాంమోహన్, సులోచన, ప్రసన్న మరియు ఏ.ఎన్.ఎంలు పాల్గొన్నారు.

## ఇండియన్ నేవీ లో ఉద్యోగం సాధించిన పూర్వ విద్యార్థికి ఘన సన్మానం



బాసర నవంబర్ 05 ( వుదయం ప్రతినిధి ) బాసర లోని శ్రీ నాగభూషణ విద్యాలయానికి సంబంధించిన పూర్వ విద్యార్థి రాథోడ్ సాయిప్రసాద్ ఇండియన్ నేవీ లో ఉద్యోగం సాధించడం జరిగింది. వీరిని నాగభూషణ ప్రధానోపాధ్యాయులు జే బాబురావు మంగళవారం ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా అతను తనకు చిన్నతనంలో విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను కలిసి కృతజ్ఞతలు తెలియజేశాడు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ ఇతను ఇండియన్ నేవీ లో ఉద్యోగం సాధించడం పాఠశాలకు గర్వ కారణం అని అతను జీవితంలో ముందు ముందు ఎన్నో ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు.

## తెలుగు భాషపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలి.

ఎం ఇ ఒ వి .ప్రభాకర్.



బెజ్జూర్ నవంబర్ 5 (వుదయం జిల్లా ప్రతినిధి)తెలుగు భాష పై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని మండల విద్యాశాఖ అధికారి వి .ప్రభాకర్ సార్ అన్నారు మంగళవారం కాగజ్నగర్ మండలంలో ఎమ్మార్సీలో ఎఫ్ ఎల్ ఎన్ లో భాగంగా తెలుగు భాష పై కాగజ్ నగర్ మండల విద్యాధికారి వి ప్రభాకర్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ప్రతి తరగతిలో ఒక గ్రంథాలయం పీరియడ్ ఉండాలని అన్నారు.ఓల్డ్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు జె. దేవాజీ సర్ రూమ్ టు రీడ్ సంస్థ ప్రతి పాఠశాలకు కథల పుస్తకాన్ని అందజేశారు .వాటిని వినియోగించుకోవాలని తెలియజేశారు. ఆరెగూడ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పర్ష చంద్రశేఖర్ ఒకటో తరగతి మరియు రెండవ తరగతి విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఉపాధ్యాయులకు తెలియజేశారు. అదేవిధంగా రూమ్ టు రీడ్ ఆధ్వర్యంలో ఫౌండేషన్ లిట్రసి న్యూమరసి అంశంపై ఒకటి రెండు తరగతులకు తెలుగు బోధించే ఉపాధ్యాయులకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. మండల విద్యాధికారి వి.ప్రభాకర్ సార్ మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాల ఒకటి రెండు తరగతులకు చదవడం రాయడంలో అభ్యసన సామర్థ్యాలను సాధించడానికి కృషి చేయాలన్నారు .ఈ కార్యక్రమంలో రూమ్ టు రీడ్ కోఆర్డినేటర్ పద్మశ్రీ తెలుగు బోధన రిసోర్సెస్ పర్సన్స్ టి రాజమణి ,సుందెల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి,సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

నారాయణఖేడ్, ,నవంబర్05(వుదయం ప్రతినిధి): నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణ పరిధిలోని ఎమ్మెల్యే నివాసంలో మంగళవారం ఎమ్మెల్యే సంజీవ రెడ్డి ఆదేశాల మేరకు మనూర్ మండలానికి చెందిన కళ్యాణ లక్ష్మి,సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్దిదారులకు సుధాకర్ రెడ్డి అందించారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు దిగంబర్ రెడ్డి, బ్రహ్మానంద రెడ్డి, రాజు తాజా మాజీ సర్పంచ్లు, శ్రీకాంత్ రెడ్డి, మథిన్, శివాజీ పటేల్, వెంకట్ రెడ్డి, ప్రజాప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు.

# మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గారి చేతుల మీదుగా భద్రావతి భావనారుషి దేవాలయ ప్రతిష్ట కరపత్రిక ఆవిష్కరణ

- కె.భాస్కర్రెడ్డి, యస్.గోవిందరెడ్డి,
- ఇ.రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో



మెళ్ళచెరువు /హుజూర్నగర్ నవంబర్ 5 సూర్యాపేట జిల్లా మేళ్లచెరువు మండల కేంద్రంలో శ్రీ ఇష్టకామేశ్వరి సమేత శ్రీ స్వయంభూ శంభు లింగేశ్వర స్వామి దేవస్థానం నందు నూతనంగా నిర్మిస్తున్న మార్కండేయ సహిత బద్రావతి భావన ఋషి దేవాలయ ప్రతిష్ట మహోత్సవ ఆహ్వాన పత్రికను తెలంగాణ రాష్ట్ర భారీ నీటిపారుదల మరియు పౌరసరపరాల శాఖ మాత్యులు నలమాద ఉత్తంకుమార్ రెడ్డి గారి చేతులమీదుగా ఆవిష్కరించటం జరిగింది. ఉత్తంకుమార్ రెడ్డి గారు మాట్లాడుతూ పద్మశాలీలందరూ ఐకమత్యంతో గ్రామ ప్రజలందరి సహాయ సహకారాలతో నవంబర్ 18 వ తారీఖున జరిగే ద్వార పాలకుల,

పులివాహన, కీర్తిధ్వజ ప్రతి స్టాపనలు, విమాన కలశ స్థాపనలు మరియు పంచాయతన పూర్వక చండీయాగ మహోత్సవాన్ని ఘనంగా జరుపుకోవాలని పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ అధ్యక్షులు యస్.రంగారావు, మేళ్లచెరువు మండల అధ్యక్షులు యం.సాయికుమార్, మేళ్లచెరువు గ్రామ అధ్యక్షులు ఏ.రాజు, కోదాడ నియోజకవర్గ అధ్యక్షులు కే.నరసింహారావు కోదాడ పట్టణ అధ్యక్షులు జి.నాగరాజు హుజూర్నగర్ నియోజకవర్గ అధ్యక్షులు జి. మార్కండేయ,వీరమల్లు, మటంపల్లి మండల అధ్యక్షులు రామచంద్రయ్య, జి.శ్రీను, వెంకటసుబ్బయ్య, నేరేడుచర్ల అధ్యక్షులు పుల్లారావు, పాలకీడు అధ్యక్షులు యం. నరసింహ, మేళ్లచెరువు నుంచి కొండలు, మధు, శివ,గణేష్, శ్రీను, అంజి, ఎలమంద, రమేష్, నరేష్, చందు పద్మశాలి కుల బాంధవులు పాల్గొన్నారు.

# హత్య కేసును నీరు కారుస్తున్నారు. కేసు నుండి నిందితులను తప్పించే ప్రయత్నం

. డబ్ల్యూజేఐ నేతలతో కేంద్ర మంత్రిని కలిసిన ఇల్లందు బాధిత విలేకరి సుదర్శన్



కరీంనగర్, నవంబర్5(వుదయం ప్రతినిధి):తనను హత్య చేసేందుకు ప్రయత్నించిన వ్యక్తులను అరెస్టు చేసే విషయంలో పోలీసులు విచారణ పేరిట కాలయాపనచేస్తున్నారని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు మండల విలేఖరి నిట్ట సుదర్శన్ కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ దృష్టికి తెచ్చారు.ఈ కేసులో తనకు న్యాయం జరుగుతుందన్న నమ్మకం లేకుండా పోయిందన్నారు. తనపై జరిగిన హత్యోదంతంలో పోలీసులు నిష్పక్షపాతంగా విచారణ చేపట్టే విధంగా సంబంధిత ఉన్నతాధికారులకుసూచన చేయాలని సుదర్శన్ కేంద్ర మంత్రిని అభ్యర్థించారు. మంగళవారం బిఎంఎస్ అనుబంధ వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా నాయకులు న్యాలకొండ అనిల్ రావ్, తాడూరు కరుణాకర్, శివనాద్రి ప్రమోద్ కుమార్, టి సత్యనారాయణ, దారం జగన్నాథరెడ్డి, ఆడెపు లక్ష్మీనారాయణ, మొగురం రమేష్ తదితరులతో ఆయన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ను కలిశారు.అక్టోబర్ 17న తనపై జరిగిన దాడికి సంబంధించి సూత్రాదారుల్లో స్థానిక ఎమ్మెల్యే అనుచరులు , రౌడీ షీటర్లు, డీఎస్పీ సమీప బంధువు ఉండడంతో కేసును నీరుగార్చేందుకు శత విధాలా ప్రయత్నాలు జరుగుతున్నాయనిసుదర్శన్ కేంద్ర మంత్రి దృష్టికి తెచ్చారు.స్థానిక డీఎస్పీ మొదటి నుండి కేసును నీరుగార్చేందుకు, నిందితులను కేసు నుండి తప్పించేందుకు ప్రయత్నిస్తున్నారని సుదర్శన్ ఆరోపించారు. ఎమ్మెల్యే సమీప బంధువు నాగేశ్వరరావు, అనుచరుడు ఆముదాల ప్రసాద్ ఈ కేసులో ఏ-8 గా ఉన్న విషయాన్ని బాధితుడు కేంద్ర మంత్రి దృష్టికి తీసుకువచ్చే ప్రయత్నం చేశారు. తనపై దాడికి సంబంధి స్పష్టమైన ఆధారాలు వీడియో ఫుటేజ్ రూపంలో ఉన్నప్పటికీ,అందులో కొందరిని కేసులో పేర్కొనకుండా డీఎస్పీ కిందిస్థాయి పోలీసులపై ఒత్తిడి తీసుకు వస్తున్నారని సుదర్శన్ ఆరోపించారు. తనపై దాడికి పాల్పడిన వారిపై హత్య, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు కాగా, ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసువిచారణ బాధ్యత డిఎస్పీపై ఉన్నప్పటికీ, ఆయన ఆ బాధ్యతను విస్మరించారని అన్నారు.సమాజంలో జరిగే తప్పులను ఎత్తిచూపే జర్నలిస్టులపై ఏకంగా దాడులు, హత్యా యత్నాలు జరుగుతున్నా ... అందుకు సంబంధించిన వీడియోలు కళ్ల ముందు కనబడుతున్నా అధికార ఎమ్మెల్యే అండదండలు, పోలీసు ఉన్నతాధికారుల ఆశీస్సులతో తనపై జరిగిన హత్య కేసు నీరు కార్చే ప్రయత్నాలు జరుగుతున్నాయని సుదర్శన్ కేంద్రమంత్రికి తెలిపారు. కేసులో పేర్కొన్న నిందితుల ఫోన్ డేటా పరిశీలిస్తే . వారికి అండగా ఉన్న రాజకీయ నాయకులు, పోలీసు ఉన్నతాధికారుల పాత్ర బయట పడుతుందని,కనుక ఆ దిశగా విచారణ జరిగేలా చూడాలని సుదర్శన్ కేంద్ర మంత్రికి విజ్ఞప్తి చేశారు.ఈ విషయంలో నిష్పాక్షిక విచారణ జరిగేలా చూసేందుకు, సంబంధిత అధికారులతో మాట్లాడతానని కేంద్ర మంత్రి బండి సంజయ్ సుదర్శన్ తో పాటు, డబ్ల్యూజేఐ ప్రతినిధి బృందానికి హామీ ఇచ్చారు.

# మెస్ చార్జీల పెంపుతో హర్ష వ్యక్తం చేస్తున్న విద్యార్థి లోకం..

. -రాష్ట్ర ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి బీసీ -సంక్షేమ శాఖ మంత్రి లకు కృతజ్ఞతలు తెలిపిన విద్యార్థులు.
-విద్యార్థులకు పండ్ల పంపిణీ చేసిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇంద్రసేనారెడ్డి.



ఎల్కతుర్తి నవంబర్ 5( వుదయం ప్రతినిది) ఎల్కతుర్తి : మండల కేంద్రంలో ఉన్నటువంటి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో విద్యార్థులకు 40% మెస్ మరియు వ్యక్తిగత చార్జీ పెంచడంతో రాష్ట్ర ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి బీసీ సంక్షేమ శాఖ మంత్రి లకు కృతజ్ఞతలు తెలిపిన విద్యార్థులు అనంతరం విద్యార్థులకు పండ్లు పంపిణీ చేసిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇంద్రసేనారెడ్డి. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి వసతి గృహాలకు గత ప్రభుత్వంలో ఉన్నటువంటి మేస్ మరియు విద్యార్థుల యొక్క వ్యక్తిగత శుభ్రత చెల్లించే ఛార్జీల విషయంలో నిర్లక్ష్యం వహించి చిన్నచూపు చూసినప్పటికీ రాష్ట్ర ముఖ్యమంత్రి మరియు మంత్రివర్గము క్యాబినెట్లో చర్చించి నిరుపేద కుటుంబాలకు చెందిన విద్యార్థులే ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్నారని అలాంటి విద్యార్థులకు నాణ్యమైన విద్య భోజనాలు మరియు సకల సౌకర్యాలు కల్పించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ముందుచూపుతో విద్యార్థి లోకం ఊహించని రీతిలో 40% మేస్ చార్జి పెంచడం చాలా సంతోషకరమైన విషయమైనప్పటికీ ఇంకా మెరుగ్గా సకల సౌకర్యాలు కల్పించాలని ఉద్దేశంతో విద్యార్థి లోకం వైపే రాష్ట్ర ప్రభుత్వం ఆలోచిస్తుందని అన్నారు కాంగ్రెస్ పార్టీ నిరంతరం పేదలకు పేద విద్యార్థుల కోసం తప్పించే పార్టీ అని అన్నారు ఈ కార్యక్రమంలో ఇంద్రసేనారెడ్డి తో పిసిసి సభ్యులు బొమ్మనపల్లి అశోక్ రెడ్డి పాటు మాజీ మండల అధ్యక్షులు సుకేని సంతాజి మండల సింగిల్ విండో డైరెక్టర్ ముప్పు మహేందర్ ప్రధాన కార్యదర్శి గొర్రె మహేందర్ మాజీ యూత్ అధ్యక్షులు అంబాల స్వామి ఎస్సి సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రత్నాకర్ శనగరపు వెంకటేష్ -స్వరూప డాక్టర్ బొల్లెపోవు రమేష్, శీలం అనిల్ కుమార్ గౌతమ్ రవీందర్,మండల యూత్ అధ్యక్షులు హింగే శ్రీకాంత్ యూత్ కాంగ్రెస్ నాయకులు అంబాల శ్రీకాంత్ శనిగరపు సాహూ అంచనగిరి వెంకటేష్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించండి

-నూతన కమిషనర్ ను కలిసిన టీడబ్ల్యూజేఎఫ్ నేతలు



హైదరాబాద్ ,నవంబర్05(వుదయం ప్రతినిధి): తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర నేతలు మంగళవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర సమాచార, పౌరసంబంధాల శాఖ నూతన కమిషనర్ ఎస్. హరీష్ ను కలిసి పూలబొకే ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు. ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, ప్రధాన కార్యదర్శి బి. బసవపున్నయ్య, ఉపాధ్యక్షుడు పులిపలుపుల ఆనందం, కార్యదర్శులు ఎస్ కే సలీమా, నిరంజన్ తదితరులు కమీషనర్ కు శుభాకాంక్షలు తెలిపారు. సందర్భంగా జర్నలిస్టుల సమస్యలపై ఫెడరేషన్ తరపున కమిషనర్ కు మెమోరాండం సమర్పించారు. దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న పలు జర్నలిస్టుల సమస్యలపై దాదాపు అరగంట సేపు కమీషనర్ తో చర్చించడం జరిగింది. ముఖ్యంగా జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సమస్యపై చర్చించారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్య గత నలభై ఏళ్లుగా పెండింగ్ లో ఉందని, జూబ్లీహిల్స్ జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ, గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటి, దక్కన్ సొసైటీ, తెలంగాణ సొసైటీ తదితర సొసైటీలలో సభ్యులుగా ఉన్న జర్నలిస్టులతో పాటు ఏ సొసైటీలో లేని అర్హులైన జర్నలిస్టులకు కూడా ఇళ్ల స్థలాల ఇవ్వాలని వారు కోరారు. అదేవిధంగా జర్నలిస్టులకు ప్రభుత్వం హెల్త్ కార్డులు ఇచ్చినప్పటికీ ఏ ఒక్క ప్రైవేటు ఆసుపత్రిలో పనిచేయడంలేదని, ప్రభుత్వ ఉద్యోగుల తరహాలో జర్నలిస్టులకు కూడా హెల్త్ కార్డులు ఇవ్వాలని కోరారు.చిన్న పత్రికలకు సంబంధించిన సమస్యలు చాలా ఉన్నాయని, ఆ సమస్యలను పరిష్కరించి చిన్న పత్రికలను ఆదుకోవాలని అన్నారు. మీడియా అకాడమి ఛైర్మన్ అనుసరిస్తున్న ఏకపక్ష ధోరణిపై వారు కమిషనర్ కు ఫిర్యాదు చేశారు. జర్నలిస్టుల సమస్యలపై కమీషనర్ హరీష్ స్పందిస్తూ, జర్నలిస్టుల సమస్యలు పెండింగ్ లో ఉన్నాయని, సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నారు.

## చిట్యాల మున్సిపాలిటీకి ఎల్ఈడీ లైట్స్ సెట్స్ అందజేసిన సంజయ్ దాస్ గౌడ్



నల్లగొండ నవంబర్ 05(వుదయం ప్రతినిధి): నల్లగొండ జిల్లా నకిరేకల్ నియోజకవర్గం చిట్యాల పట్టణంలో జాతీయ రహదారి ఇరువైపులా ఉన్న విద్యుత్ స్తంభాలకు వీధి దీపాలు (లైట్స్) లేక ప్రజలు, వ్యాపారస్థులు ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకున్న బిజెపి రాష్ట్ర నాయకుడు, జాతీయ సేవా రత్న అవార్డు గ్రహీత కూనూరు సంజయ్ దాస్ గౌడ్ మంగళవారం రోజు మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ వీరేందర్ కు 12 వేల విలువగల వీధి దీపాలను (ఎల్ఈడీ లైట్స్) అందజేశారు. ఈ సందర్భంగా సంజయ్ దాస్ గౌడ్ మాట్లాడుతూ జాతీయ రహదారికి ఇరువైపులా ఎక్కువ స్తంభాలకు వీధి దీపాలు లేకపోవడం వల్ల సాయంకాలం వేల రాత్రి వేళల్లో ప్రజలు వ్యాపారస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తన దృష్టికి వచ్చిందని తక్షణమే 12 ఎల్ఈడీ వీధిలైట్లను కొనుగోలు చేసి కమిషనర్ వీరేందర్ కు అందజేయడం జరిగిందని వీటిని ముఖ్యమైన జనావాస వ్యాపార ప్రాంతాల్లో వెంటనే వేసి ప్రజలకు ఇబ్బంది జరగకుండా చూడాలని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి బొడిగే అశోక్, బిజెపి లీగల్ సెల్ నకిరేకల్ నియోజకవర్గం కన్వీనర్ గుండాల నరేష్ గౌడ్, దేవేందర్ లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

## మూడవ విద్య మహాసభల పోస్టర్ ఆవిష్కరణ



నిజాంసాగర్, అక్టోబర్ 25 (వుదయం ప్రతినిధి): ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం నిజాంసాగర్ శాఖ ఆధ్వర్యంలో ఉమ్మడి నిజాంసాగర్ మండలంలో తెలంగాణ 3వ విద్య మహా సభల పోస్టర్ ను నిజాంసాగర్ మండలం తహసిల్దార్ భిక్షపతి , మండల అభివృద్ధి అధికారి గంగాధర్, వ్యవసాయ శాఖ అధికారి అమర్ ప్రసాద్, మహమ్మద్ నగర్ మండల విద్యాశాఖ అధికారి అమర్ సింగ్, నిజాంసాగర్ మండల విద్యాశాఖ అధికారి తిరుపతి రెడ్డిలు ఆవిష్కరించడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ నిజాంసాగర్ మండల శాఖ అధ్యక్షులు దేవిసింగ్, ప్రధాన కార్యదర్శి భీం రావ్, శ్రీరామ్,సురేందర్, లాల్ సింగ్, రవిధర్,సాయిలు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.


## సోషల్ ఎకనామిక్స్ సర్వే పై అవగాహన



నిజాంసాగర్, అక్టోబర్ 05 (వుదయం ప్రతినిధి): ఉమ్మడి నిజాంసాగర్ మండలాల పరిధిలోని నిజాంసాగర్ మహమ్మద్ నగర్ మండలాలకు సంబంధించిన సోషల్ ఎకనామిక్స్ సర్వే మండల టిఓటి ల ద్వారా మండల సూపర్వైజర్ మరియు ఎలిమినేటర్లకు మంగళవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామపంచాయతీ అచ్చంపేట రైతు వేదికలో ఈ కార్యక్రమం కొనసాగింది. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ తిరుమల ప్రసాద్, ఎంపీడీవో, రెండు మండలాల ఎమ్మార్వోలు,ఎంపీ ఓ , రెండు మండలాల ఎంఈవోలు , ఎనిమినేటర్ డ్యూటీ డ్యూటీ పడిన ఉపాధ్యాయులు , గ్రామపంచాయతీ కార్యదర్శులు మరియు మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్క రైస్ మిల్లర్లు ప్యాడిని దిగుమతులు చేసుకోవాలి

జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్



జగిత్యాల జిల్లా ప్రతినిధి నవంబర్ 05( వుదయం ):ప్రస్తుత సీజన్ లో ప్రతి ఒక్క రైస్ మిల్లర్లు ప్యాడిని దిగుమతులు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. మంగళవారం రోజున కలెక్టరేట్ ఆడిటోరియంలో జిల్లా రైస్ మిల్లర్ల తో సమావేశం నిర్వహించారు. ముందుగా రా రైస్ మిల్లర్లు, బాయిల్డ్ రైస్ మిల్లర్లు తమ యొక్క సమస్యలను కలెక్టర్ గారి దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ రూల్స్ ప్రకారం 10% బ్యాంకు గ్యారంటీ రైస్ మిల్లులకు యధావిధిగా వర్తిస్తుందని తెలిపారు. గతంలో లీడ్ బ్యాంకు మేనేజర్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశం లో భాగంగా వారు చెప్పిన రూల్స్ ప్రకారం బ్యాంకు గ్యారెంటి వర్తిస్తాయని తెలిపారు. అలాగే రైస్ మిల్లర్ గతంలో చెల్లించాల్సిన బకాయి బిల్లును చెల్లింపు చేస్తామని హామీ ఇచ్చారు. అందరి సహకారంతో ప్యాడి దిగుమతి కెపాసిటీ బట్టి మిల్లర్లు రైతులకు ప్రభుత్వానికి సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి. ఎస్.లత, డి ఎస్ ఓ ,డి ఏం ఓ జిల్లా అగ్రికల్చర్ ఆఫీసర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు భాష పై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలి : ఎం ఇ ఓ వి ప్రభాకర్.



కాగజ్ నగర్, నవంబర్ 5, (వుదయం ప్రతినిధి)తెలుగు భాష పై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని మండల విద్యాశాఖ అధికారి వి .ప్రభాకర్ అన్నారు. మంగళవారం కాగజ్ నగర్ మండలంలో ఎమ్మార్సీలో ఎఫ్ ఎల్ ఎన్ లో భాగంగా తెలుగు భాష పై కాగజ్ నగర్ మండల విద్యాధికారి వి ప్రభాకర్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ప్రతి తరగతిలో ఒక గ్రంథాలయం పీరియడ్ ఉండాలని అన్నారు. ఓల్డ్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు జె. దేవాజీ రూమ్ టు రీడ్ సంస్థ ప్రతి పాఠశాలకు కథల పుస్తకాన్ని అందజేశారు .వాటిని వినియోగించుకోవాలని తెలియజేశారు. ఆరెగూడ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పర్ష చంద్రశేఖర్ ఒకటో తరగతి మరియు రెండవ తరగతి విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఉపాధ్యాయులకు తెలియజేశారు. అదేవిధంగా రూమ్ టు రీడ్ ఆధ్వర్యంలో ఫౌండేషన్ లిట్రసి న్యూమరసి అంశంపై ఒకటి రెండు తరగతులకు తెలుగు బోధించే ఉపాధ్యాయులకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. మండల విద్యాధికారి వి.ప్రభాకర్ మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాల ఒకటి రెండు తరగతులకు చదవడం రాయడంలో అభ్యసన సామర్థ్యాలను సాధించడానికి కృషి చేయాలన్నారు .ఈ కార్యక్రమంలో రూమ్ టు రీడ్ కోఆర్డినేటర్ పద్మశ్రీ తెలుగు బోధన రిసోర్సెస్ పర్సన్స్ టి రాజమణి ,సుందెల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఫారెస్ట్ అధికారుల పై చర్యలు తీసుకునే వరకు దీక్షను విరమించేది లేదు : ఎమ్మెల్యే





కాగజ్ నగర్, నవంబర్5, (వుదయం ప్రతినిధి) : రైతులపై ఫారెస్ట్ అధికారులు థర్డ్ డిగ్రీ ప్రయోగించిన నేపథ్యంలో నిరసిస్తూ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్ష మంగళవారంతో రెండో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా సిర్పూర్ టి ఫారెస్ట్ ఆఫీస్ ఎదురుగా చేపట్టిన ఆమరణ దీక్ష సందర్భంగా బాధ్యులైన ఫారెస్ట్ అధికారులపై చర్యలు తీసుకునే వరకు దీక్షను విరమించేదిలేదని సిర్పూర్ ఎమ్మెల్యే డా. పాల్వాయి హరీష్ బాబు మంగళవారం రోజున దీక్ష శిబిరం వద్ద ముడియాలో మాట్లాడుతూ డిమాండ్ చేశారు.
ఎమ్మెల్యే ఆమరణదీక్షకు మద్దత్తు పలికిన ఎంపీ.
కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ టీ మండల కేంద్రంలో ఆమరణ నిరాహారదీక్ష చేస్తున్న సిర్పూర్ ఎమ్మెల్యే హరీష్ బాబుకు మంగళవారం ఆదిలాబాద్ ఎంపీ గెడం నగేష్ తన సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అటవిశాఖ అధికారులు రైతులను ఇబ్బందులు పెట్టడం సరికాదని అన్నారు. రైతులపై తర్డ్ డిగ్రీ ప్రయోగించిన అధికారులను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. హరీష్ బాబు దీక్షకు బీజేపి పార్టీ అండగా ఉంటుందన్నారు.
ఆమరణదీక్షలో ఉన్న ఎమ్మెల్యేను పరీక్షించిన వైద్యులు.
సిర్పూర్ టీ మండల కేంద్రంలోని అటవిశాఖ కార్యాలయం ఎదురుగా సోమవారం నుండి సిర్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు ఆమరణ నిరహారదీక్షను చేస్తున్నారు. మంగళవారం దీక్ష శిబిరం వద్ద వైద్యులు ఎమ్మెల్యే ను పరీక్షించారు. ఈ సందర్భంగా వైద్యులు ఎమ్మెల్యే బీపీ, షుగర్ టెస్టుల కోసం రక్తం నమూనాలను సేకరించారు. ప్రస్తుతం ఎమ్మెల్యే ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని అన్నారు. ఈ దీక్షకు సిర్పూర్ నియోజకవర్గం లోని రైతులు మహిళలు పాల్గొని ఆయనకు సంఘీభావాన్ని తెలిపారు.

# బ్లాస్టింగ్ విధానాన్ని పరిశీలించిన ప్రేమ్ కుమార్ (డీడీఎంఎస్)



బెల్లంపల్లి, నవంబర్05 (వుదయం ప్రతినిధి) బెల్లంపల్లి ఏరియా లో మంగళవారం (డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ) కె ప్రేంకుమార్ పర్యటించారు. ఖైరిగుర ఓసి పని స్థలాలకు చేరుకొని బ్లాస్టింగ్ విధానాన్ని పరిశీలించారు. బ్లాస్టింగ్ సమయంలో తీసుకుంటున్న రక్షణ చర్యలపై ఆరా తీశారు. ఈస్ట్ వ్యూ పాయింట్ నుండి బ్లాస్టింగ్ ను వీక్షించారు. ఎక్ప్లోసివ్స్ బద్రపరిచే మ్యాగజిన్ కేంద్రాన్ని తనిఖీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ. రక్షణ తో కూడిన బొగ్గు ఉత్పత్తి చేయాలని అధికారులకి సూచనలిచ్చారు. అంతకుముందు గోలేటి జీఎం కార్యాలయంలో జనరల్ మేనేజర్ ఎం శ్రీనివాస్ అధికారులతో కలిసి ఆయనను సన్మానించి పూల మొక్కతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పిఓ ఎం నరేందర్, ప్రాజెక్ట్ ఇంజినీర్ వీరన్న, మేనేజర్ జె శంకర్ , సేఫ్టీ ఆఫీసర్ రాజేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# సరస్వతీ పుత్రున్ని సన్మానించిన గ్రామస్తులు



జన్నారం,నవంబర్ 5(వుదయం విలేఖరి) జన్నారం మండలంలోని రోటిగూడ గ్రామానికి చెందిన నస్పూరి సంతోష్ వరుసగా ప్రభుత్వ ఉద్యోగాలు సాధించి అందరికీ ఆదర్శంగా నిలిచాడు. రోటిగుడా గ్రామనికి చెందిన నస్పూరి లచ్చన్న-రాజవ్వ ల కుమారుడు సంతోష్ ఇటీవల ప్రకటించిన ప్రభుత్వ జూనియర్ లెక్చరర్ ఫలితాలలో అర్హత సాధించి వరుసగా ఏడు ప్రభుత్వ కొలువులకు అర్హత పొందాడు. ఈ సందర్భంగా మంగళవారం రోజున గ్రామస్తులు సంతోష్ కు శాలువా కప్పి ఘనంగా సన్మానించి మిఠాయిలు తినిపించారు. భవిష్యత్ లో మరిన్ని ఉన్నత పదవులు సాధించి గ్రామానికి, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలంటూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు,యువకులు తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి ఎమ్మెల్యే రామారావు పటేల్



ముథోల్, నవంబర్ 5 (వుదయం ప్రతినిధి)ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ముథోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ అన్నారు. మంగళవారం ముథోల్ మండల కేంద్రంతో పాటు మండలంలోని చించాల, వెంకటాపూర్, విట్టోలి, బొరేగాం, వడ్తాల, చింతకుంట, కారేగాం గ్రామాలలో వరి కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్యెల్యే మాట్లాడుతూ రైతు సంక్షేమం కోసం రైతుల అభివృద్ధి కోసం ఎల్లవేళలా అందుబాటులో ఉంటానన్నారు. రైతులు తమ ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో విక్రయిస్తే వారికి ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర పొందే అవకాశం ఉంటుందని అన్నారు. అందువల్ల ప్రతి రైతు తమ పంట ధాన్యాన్ని వ్యాపారులకు అమ్మకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో విక్రయించాలన్నారు. ఈ కార్యక్రమంలో పిఏసీఎస్ ఛైర్మన్ తీగల వెంకటేష్ గౌడ్, బైంసా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనంద్ రావ్ పాటిల్, ముథోల్ పిఏసీఎస్ డైరెక్టర్ సుదర్శన్, ముథోల్ తహసీల్దార్ శ్రీకాంత్, నాయకులు నర్సాగౌడ్, సావ్లి రమేష్, ముథోల్ మండల బీజేపీ అధ్యక్షుడు కోరి పోతన్న, మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు రోళ్ల రమేష్, నాయకులు ధర్మపురి శ్రీనివాస్, కదం సంతోష్, సప్పటోళ్ల పోతన్న, మాజీ సర్పంచ్లు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# బి ఆర్ యస్ అధినేతను కలిసిన మాజీ ఎమ్మెల్యే లు



కోదాడ నవంబర్ 4(వుదయం ) తెలంగాణ జాతిపిత, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావుని మంగళవారం ఎర్రవెల్లి లోని వ్యవసాయ క్షేత్రంలో మర్యాద పూర్వకంగా కలిశారు మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి.ఆయనతో పాటు కోదాడ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ , ఉమ్మడి నల్లగొండ జిల్లా మాజీ శాసనసభ్యులు డా.గాదరి కిశోర్ కుమార్ , కంచర్ల భూపాల్ రెడ్డి, కంచర్ల కృష్ణారెడ్డి ఉన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన జిల్లా వైద్యాధికారి



మెదక్, ( 2024 నవంబర్ 05 వుదయం ప్రతినిధి : రామాయంపేట మండలం ప్రగతి ధర్మారం ప్రభుత్వ ఆసుపత్రిని మెదక్ జిల్లా వైద్యాధికారి డాక్టర్ శ్రీరామ్ సందర్శించారు. ఈ సందర్భంగా డాక్టర్ హరి ప్రియతో కలిసి జిల్లా వైద్యాధికారి 'సే నో టు డ్రగ్స్' పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి మాట్లాడుతూ... నేటి తరం యువత మత్తుకు బానిస కావడంతో వారి విలువైన జీవితాన్ని కోల్పోతున్నారని అన్నారు. మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నవీన్, శ్రీనివాస్, శంకర్ రాథోడ్, లక్ష్మణ్, సూపర్వైజర్లు, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్ర స్థల పరిశీలన చేసిన జిల్లా వైద్యాధికారి



మెదక్, ( 2024 నవంబర్ 05 వుదయం ప్రతినిధి : నిజాంపేట మండల కేంద్రంలో నూతనంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రూ. 2 కోట్ల 43 లక్షల నిధులు మంజూరు కాగా మంగళవారం డీఎంహెచ్వో శ్రీరామ్ స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజాంపేట నూతన మండలం కావడంతో ప్రజల ఆరోగ్యరీత్యా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మంజూరు కావడం జరిగిందని త్వరలో పనులు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. డీఎంహెచ్ఓ తో పాటు ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ హరిప్రియ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు ప్రక్రియలో అధికారులు సమన్వయంతో పని చేయాలి : జిల్లా కలెక్టర్.



కాగజ్ నగర్, నవంబర్ 5,(వుదయం ప్రతినిధి): ఖరీఫ్ వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ అధికారులకు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. మంగళవారం జిల్లాలోని కౌటాల మండలం సాండ్ గాం గ్రామ రైతు వేదికలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా తో కలిసి ఖరీఫ్ వరి ధాన్యం కొనుగోలుపై రైతులు, వ్యవసాయ, విస్తరణ అధికారులు, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహకులు, సహకార శాఖ అధికారులతో నిర్వహించిన అవగాహన సదస్సుకు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఖరీఫ్ వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలని అన్నారు. వరి ధాన్యం కొనుగోలు కొరకు జిల్లాలో 34 కేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఈనెల 15వ తేదీ తరువాత దాన్యం వచ్చే అవకాశం ఉన్నందున అధికారులు పూర్తిస్థాయి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని తెలిపారు. జిల్లాలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల వివరాలను ఆ ప్రాంత రైతులకు సమాచారం తెలియజేయాలని తెలిపారు. రైతులు వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చే సమయంలో తప్ప, తాలు, ప్రేమ లేకుండా నిబంధనల ప్రకారం తీసుకువచ్చే విధంగా రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రభుత్వం సన్న రకం ధాన్యానికి ఒక క్వింటాలుకు 500 రూపాయల బోనస్ ఇస్తున్నందున క్వాలిఫైయర్ మిషన్ ద్వారా నిర్ధారించిన సన్న రకం ధాన్యానికి బోన చెల్లించడం జరుగుతుందని, ఇట్టి యంత్రాలపై వ్యవసాయ విస్తరణాధికారులు, కొనుగోలు కేంద్రాల నిర్వహకులకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో వద్ద ధరల పట్టిక ఏర్పాటు చేయాలని, కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన తాగునీరు, నీడ, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు, టార్పాలిన్లు, గన్ని సంచులు అందుబాటులో ఉంచాలని, ధాన్యం తూకం అయిన తర్వాత వెంటనే కేటాయించిన రైస్ మిల్లులకు తరలించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఇతర రాష్ట్రాల నుండి జొన్నరకం ధాన్యం రాకుండా సరిహద్దు ప్రాంతాలైన వాంకిడి, హడ్కలి, వెంకట్రావుపేట, గూడెం వద్ద చెక్ పోస్టులు ఏర్పాటు చేయాలని, మండల ప్రత్యేక అధికారులు కొనుగోలు ప్రక్రియపై పర్యవేక్షిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించండి

## -నూతన కమిషనర్ ను కలిసిన టీడబ్ల్యూజేఎఫ్ నేతలు



హైదరాబాద్,నవంబర్05(వుదయం ప్రతినిధి): తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర నేతలు మంగళవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర సమాచార, పౌరసంబంధాల శాఖ నూతన కమిషనర్ ఎస్. హరీష్ ను కలిసి పూలబొకే ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు. ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, ప్రధాన కార్యదర్శి బి. బసవపున్నయ్య, ఉపాధ్యక్షుడు పులిపలుపుల ఆనందం, కార్యదర్శులు ఎస్ కే సలీమా, నిరంజన్ తదితరులు కమీషనర్ కు శుభాకాంక్షలు తెలిపారు. సందర్భంగా జర్నలిస్టుల సమస్యలపై ఫెడరేషన్ తరపున కమిషనర్ కు మెమోరాండం సమర్పించారు. దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న పలు జర్నలిస్టుల సమస్యలపై దాదాపు అరగంట సేపు కమీషనర్ తో చర్చించడం జరిగింది. ముఖ్యంగా జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సమస్యపై చర్చించారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్య గత నలభై ఏళ్లుగా పెండింగ్ లో ఉందని, జూబ్లీహిల్స్ జర్నలిస్ట్స్ హౌసింగ్ సొసైటీ, గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్ట్స్ హౌసింగ్ సొసైటి, దక్కన్ సొసైటీ, తెలంగాణ సొసైటీ తదితర సొసైటీలలో సభ్యులుగా ఉన్న జర్నలిస్టులతో పాటు ఏ సొసైటీలో లేని అర్హులైన జర్నలిస్టులకు కూడా ఇళ్ల స్థలాల ఇవ్వాలని వారు కోరారు. అదేవిధంగా జర్నలిస్టులకు ప్రభుత్వం హెల్త్ కార్డులు ఇచ్చినప్పటికీ ఏ ఒక్క ప్రైవేటు ఆసుపత్రిలో పనిచేయడంలేదని, ప్రభుత్వ ఉద్యోగుల తరహాలో జర్నలిస్టులకు కూడా హెల్త్ కార్డులు ఇవ్వాలని కోరారు. చిన్న పత్రికలకు సంబంధించిన సమస్యలు చాలా ఉన్నాయని, ఆ సమస్యలను పరిష్కరించి చిన్న పత్రికలను ఆదుకోవాలని అన్నారు. మీడియా అకాడమి ఛైర్మన్ అనుసరిస్తున్న ఏకపక్ష ధోరణిపై వారు కమిషనర్ కు ఫిర్యాదు చేశారు. జర్నలిస్టుల సమస్యలపై కమీషనర్ హరీష్ స్పందిస్తూ, జర్నలిస్టుల సమస్యలు పెండింగ్ లో ఉన్నాయని, సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నారు.

# ఇట్లాయితే.. వెళ్ళేదెట్లా..?

- అరకొర దారి.. వాహనాలకే సరిపాయే!
- సామాన్యుడి సంగతేంటి?
- 60 ఫీట్లతో.. అభివృద్ధి సాధ్యం
- డోర్నకల్ అభివృద్ధి కాంక్షనీయులు



మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ / (వుదయం ప్రతినిధి )డోర్నకల్ పేరు వింటేనే పెద్ద వాహనదారులు హడలిపోతున్నారంటే అతిశయోక్తి కాదు. డొంకదారుల కంటే అధ్వానంగా ప్రధాన రహదారులు ఉండడం దీనికి తోడు ఇరుకు మూల మలుపులు.. వాహన డ్రైవర్లు మలుపు తిప్పడానికి ముప్పు తిప్పల పడుతున్నారు. గతంలో ఈ జిల్లా పరిపాలనాధికారి మున్సిపాలిటీ పర్యటనలో భాగంగా ప్రధాన రహదారిని పరిశీలించిన ఆయన కనీసం 60 ఫీట్ల వెడల్పుతో మధ్యలో డివైడర్,గ్రీనరీ,వీధి దీపాలు ఏర్పాటు చేయాలని నిశ్చయించారు. మునిసిపల్ పాలకవర్గంలోని ఇద్దరు ముగ్గురు సభ్యులు.. మాజీ సహకారంతో ప్రతిపాదనలను పాతాళంలో తొక్కినట్లు అప్పట్లో ప్రచారం జరిగింది. దీంతో 60 నుంచి 40 కుదింపు జరిగినట్లు ప్రజలు చర్చించుకున్నారు. మున్సిపాలిటీ నియమ నిబంధనల ప్రకారం గల్లి రోడ్లు 30 ఫీట్లు వెడల్పుతో నిర్మాణాలు చేపడుతున్నారు.
అలాంటిది రైల్వే స్టేషన్ రోడ్డు 30 నుంచి 40 ఫీట్ల వెడల్పు ఉండవచ్చని భావిస్తున్నారు. భవిష్యత్ తరాలు ఏమైపోతే మాకేంటి మేము బాగుంటే చాలు.. అనే స్వార్థపరుల పాదాల కింద డోర్నకల్ అభివృద్ధి నలిగిపోతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నియోజకవర్గ కేంద్ర అభివృద్ధిని నిలువరించుటకు మొదటి నుంచే అడుగులు పడ్డట్లు అభివృద్ధి కాంక్షనీయులు ఆరోపిస్తున్నారు. డిమాండ్ మేరకు వెడల్పు లేని రోడ్లపై పట్టపగలు పెద్ద పెద్ద వాహనాలు నడి రోడ్లపై నిలిపి దుకాణ సముదాయాలకు సరుకు దిగుమతి చేస్తున్నారు. దీంతో చిన్నా,చితక వాహనదారులు నరకం చూస్తున్నట్లు వాపోతున్నారు.
ఇట్లాయితే.. వెళ్ళేదెట్లా? అని ప్రశ్నిస్తున్నారు. అలాగే దుకాణదారులు రోడ్ల ఆక్రమించుకొని టీ,టిఫిన్,జ్యూస్,నాలుగు చక్రాల బండ్లు విక్రయాలు జరుపుతున్నారు.
మున్సిపాలిటీకి నెలకు దాదాపు లక్షన్నర ఆదాయానికి గండి కొడుతున్నారు. మమ్ములను ఎవ్వడు ఏమి పీకలేడు అంటున్నట్లు ప్రచారం జరుగుతుంది. పాలకవర్గం గడువు సమీపిస్తున్న తరుణంలో చివరి దశలోనైనా రోడ్ల ఆక్రమణలు తొలగించి.. మున్సిపాలిటీ ఖజానాకు ఆదాయాన్ని మళ్ళించి ప్రజలకు ఉపయుక్తంగా ఉండాలని మేధావి వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

# కలెక్టరేట్ ఎదుట ఉపాధ్యాయుల ధర్నా



మెదక్, ( 2024 నవంబర్ 05 వుదయం ప్రతినిధి : తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర శాఖ పిలుపు మేరకు ఉద్యమ కార్యాచరణలో భాగంగా ఉపాధ్యాయులు మెదక్ జిల్లా కలెక్టర్ ఆఫీస్ ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించారు. తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నవాత్ సురేష్ మాట్లాడుతూ... పెండింగ్ లో ఉన్న నాలుగు డీఏ లను వెంటనే ప్రకటించాలని, పి ఆర్ సి వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. ధర్నా కార్యక్రమంలో భారీ ఎత్తున ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కుల గణన డ్యూటీ ఉపాధ్యాయులందరికీ వేయాలి



మెదక్, ( 2024 నవంబర్ 05 వుదయం ప్రతినిధి : కులగణన సర్వేకు కేవలం ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకే కేటాయించడాన్ని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం మెదక్ జిల్లా ఉపాధ్యక్షులు వెంకటస్వామి ఖండించారు. మంగళవారం మెదక్ పట్టణంలో ఆయన మాట్లాడుతూ... ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత, ప్రైవేట్ పాఠశాల ఉపాధ్యాయులను ఉపయోగించుకొని పాఠశాలలకు రెండు రోజులు సెలవు ప్రకటించి కేవలం ఉదయం పూట సర్వేను నిర్వహించినట్లయితే తక్కువ సమయంలో పూర్తి చేయొచ్చని వారు పేర్కొన్నారు.

# ఆర్మీ జవాన్ కు సన్మానం



కాగజ్ నగర్,నవంబర్5, (వుదయం ప్రతినిధి) : బెజ్జూర్ మండల కేంద్రానికి చెందిన బి ఎస్ ఎఫ్ ఆర్మీ జవాన్ అవుత్కర్ గిరిందర్ ఉద్యోగం సాధించి ట్రైనింగ్ తీసుకొని గ్రామానికి వచ్చిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ టీపీసీసీ మెంబర్ అర్షద్ హుస్సేన్ ఆధ్వర్యంలో మంగళవారం రోజున సాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొండవీటి భాస్కర్ రాజ్,సూర్ల ఇస్తారి,కాంగ్రెస్ పార్టీ నాయకులు సల్మాన్,జంగిటి మల్లేష్,షెల్ముఖ చారి,ఇగురపు వెంకటేష్,సాకారం,చటారి బక్కన్న,బోగ శంకరయ్య,రపెల్లి సమ్మన్న బెజ్జూర్ యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఇంటిని సమగ్ర కుటుంబ సర్వే చేయాలి



బెల్లంపల్లి, నవంబర్05 (వుదయం ప్రతినిధి)తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ మరియు కుల సర్వే (సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే - 2024) నేటి నుండి (6న) జరగబోయే సర్వే పై మంగళవారం తాండూర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే విధి విధానాలపై ఎన్యుమరేటర్లకు ప్రభుత్వ టీచర్లు(ఎన్యుమరేటర్ల)కు కు పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్వే ఫారం పై ఎన్యుమరేటర్లకు శిక్షణ అందజేసి సర్వేను సమర్థవంతంగా పూర్తి చేయాలని అధికారులు సూచించారు. ప్రతి ఇంటిని సర్వే చేయాలని ఏమైనా సందేహాలుంటే స్థానిక కార్యదర్శులను అడిగి తెలుసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మండలం నోడల్ అధికారి శ్రీనివాస్, తాసిల్దార్ ఇమ్రాన్ ఖాన్, ఏ ఎస్ ఓ శ్రీనివాస్, ఎం ఈ ఓ మల్లేశం, ఎంపీఓ అనిల్ కుమార్ ఉపాధ్యాయులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో అన్నదాన కార్యక్రమం

ఆందోల్, ,నవంబర్05(వుదయం ప్రతినిధి): గజ్వేల్ ప్రభుత్వ దవాఖాన వద్ద లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అల్పాహార పంపిణీ షెడ్డులో మంగళవారం మర్కుక్ మండలం చేబర్తికి చెందిన ఎర్రబాగు రఘుపతి శ్యామల సాయి కుమార్ పుట్టిన రోజు సందర్భంగా సాయి కుమార్ జ్ఞాపకార్థం అన్నదానం నిర్వహించారు. మాజీ ఉప సర్పంచ్ సత్యనారాయణ మాట్లాడుతూ.. సాయి కుమార్ మరణించడం బాధాకరమని.. వారి జ్ఞాపకార్థం తన పుట్టినరోజు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు

# తహసీల్దార్ దాడి ఘటనపై మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ స్పందించాలి

## బీఎస్పీ జిల్లా అధ్యక్షులు ఆకేపోగు రాంబాబు.



అలంపూర్ నవంబర్ 5 (వుదయం ప్రతినిధి)కాంగ్రెస్ నాయకులు ఇటిక్యాల మండల తహసీల్దార్ నరేందర్ పై దాడి చేసిన ఘటనపై అలంపూర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, ఏఐసీసీ కార్యదర్శి ఎస్ఏ సంపత్ కుమార్ స్పందించాలని బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆకేపోగు రాంబాబు డిమాండ్ చేశారు. మంగళవారం రాంబాబు అయిజ మండల కేంద్రంలో కార్యకర్త లతో కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటిక్యాల తహసిల్దార్ పై ఘటన జరిగినేటికీ ఐదు రోజులైనా స్పందించకపోవడం బాధాకరమన్నారు. అలంపూర్ ఎస్సీ నియోజక వర్గంలో దళితులపై దాడులు జరిగినప్పుడు దళిత ప్రజాప్రతినిధులు స్పందించకుంటే మరెవరు స్పందిస్తారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ తరపున మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ విఎమ్ అబ్రహాంలు స్పందించాలన్నారు. స్పందించకపోతే దాడి వెనుక కాంగ్రెస్ కుట్ర ఉంటుందని ప్రజలు అనుకుంటారని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. అదేవిధంగా ప్రస్తుత బీఆర్ఎస్ ఎమ్మెల్యే విజేయుడు కూడా స్పందించాలన్నారు. ఓటు బ్యాంకు రాజకీయాల కోసమే నేటికీ స్పందించకుండా కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. ఎన్నికలలో ఇంటింటికి తిరిగి ఓట్లు వేయాలని ప్రజలను ప్రాదేయపడే ప్రజాప్రతినిధులు, దళిత అధికారులు, దళితులపై దాడులు జరుగుతుంటే స్పందించకుండా ఉండడం దేనికి నిదర్శనమని అన్నారు. దాడులను ఖండించడం ప్రజాప్రతి నిధుల బాధ్యత కాదా అని ప్రశ్నించారు. నియోజక వర్గంలో ఎక్కడైనా ఎస్సీ, ఎస్టీ, బీసీ,మైనార్టీలపై దాడులు జరిగితే స్పందించే బాధ్యత ప్రజాప్రతి నిధులది కాదా అని ప్రశ్నించారు. దళిత ప్రజా ప్రతినిధులు స్పందించకుంటే మరెవరు స్పందిస్తారని అన్నారు. ఇప్పటికైనా దాడి పై దళిత ప్రజాప్రతినిధులు స్పందించాలని డిమాండ్ చేశారు. ఈ జిల్లా ఉపాధ్యక్షులు గద్దెపాగ మణి కుమార్, బీఎస్పీ సీనియర్ నాయకులు రాజారత్నం, శశి కుమార్, వర్మ, వావిలాల మోహన్, రాజు ఇతరులు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారం కోరుతూ దీక్ష మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలని డిమాండ్





పెద్దపల్లి జిల్లా: నవంబర్,5, వుదయం ప్రతినిధి,పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్, మరియు, వర్కర్స్ యూనియన్ (సీఐటియు) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పెద్దపల్లి కలెక్టర్ కార్యాలయం వద్ద ఒకరోజు దీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు మాట్లాడుతూ, పంచాయతీ కార్మికుల వేతనాల పెంపు, పర్మినెంట్ చేయడం, మల్టీపర్పస్ వర్కర్ విధానం రద్దు చేయాలన్న ఎన్నికల హామీలు అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీలపై కార్మికులు ఆశగా ఎదురుచూస్తున్నా, ప్రభుత్వం స్పందించకపోవడం సిగ్గుచేటని అన్నారు.

ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సిపెల్లి రవీందర్, ఎండి కాజా, ఉపాధ్యక్షులు అశోక్, లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

# గ్రాడ్యుయేట్ల ఓటర్ నమోదుకు నేడు లాస్ట్ డేట్



బెల్లంపల్లి, నవంబర్05 (వుదయం ప్రతినిధి) కరీంనగర్-మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్ పట్టభద్రుల, టీచర్ ఎమ్మెల్సీ స్థానాల ఓటర్ నమోదు గడువు నేటితో(బుధవారం)తో ముగియనుంది. 2019లో ఓటరు దరఖాస్తుల సంఖ్య 1.96 లక్షలు ఉండగా.. ప్రస్తుతం ఆ సంఖ్య 2.40 లక్షలకు పెరిగింది. కాగా ఇంకా సగం మంది గ్రాడ్యుయేట్లు ఓటు నమోదుకు దూరంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఈనెల 23న డ్రాఫ్ట్ ఓటర్ లిస్ట్, అభ్యంతరాల స్వీకరణ తర్వాత డిసెంబర్ 30న ఫైనల్ లిస్ట్ను రిలీజ్ చేస్తామని అధికారులు తెలిపారు.

# తమ్మర లో ఘనంగా నాగుల చవితి వేడుకలు.



కోదాడ టౌన్ నవంబర్ 5(వుదయం) కోదాడ పరిధిలోని తమ్మర లో నాగుల చవితి వేడుకలను అత్యంత భక్తిశ్రద్ధల మధ్య మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని ఘనంగా నిర్వహించారు. వేకువ జాము నుండి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి శివలింగానికి అభిషేకం తో పాటు నాగేంద్రుని పుట్ట వద్ద పాలు, కోడిగుడ్లు, పూలు పెట్టి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం సుబ్రమణ్య స్వామి కళ్యాణాన్ని కనుల పండువగా నిర్వహించారు. భారీగా తరలివచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కోదాడ సీనియర్ సివిల్ జడ్జి కే సురేష్ ఆలయంలో పుట్ట వద్ద పాలు పోసి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# తుర్కపల్లి మండలంఅభివృద్ధి కోసం అధిక ప్రాధాన్యత ఇవ్వాలి

## - ప్రభుత్వ విప్ బీర్లా ఐలయ్య ని కలిసి విజ్ఞప్తి చేసిన - తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎరుకల వెంకటేష్ గౌడ్



యాదాద్రి భువనగిరి / తుర్కపల్లి : నవంబర్ వుదయం ప్రతినిధి : తుర్కపల్లి మండల అభివృద్ధి కోసం అధిక ప్రాధాన్యత ఇవ్వాలని కోరుతూ మంగళవారం నాడు హైదారాబాద్ లోని మినిస్టర్స్ క్వార్టర్స్ లో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్లా ఐలయ్య ను తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎరుకల వెంకటేష్ గౌడ్ కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అత్యధిక శాతం గిరిజన ప్రాంతం కలిగిన తుర్కపల్లి మండలాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసుకోవాల్సిన ఆవశ్యకతను ఎమ్మెల్యేకు వివరించారు. సానుకూలంగా స్పందించిన ఆయన తనతో పాటు ఎంపీ, ఎమ్మెల్సీ ఇతర నిధులను తీసుకువచ్చి మండలాన్ని అభివృద్ధి చేసేందుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చి నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు దేవరుప్పల ఐలయ్య, దేవరుప్పల మల్లేశం,దానబోయిన మల్లేశం,జిట్ట కిషన్ యాదవ్, గాజే మల్లేశం,దానబోయిన నవీన్ తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన మెదక్ జిల్లా కలెక్టర్



మెదక్, ( 2024 నవంబర్ 05 వుదయం ప్రతినిధి : మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మంగళవారం నర్సాపూర్ మండలం రెడ్డిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలో భాగంగా జిల్లా కలెక్టర్ ఆసుపత్రి లో పలు వార్డులను పరిశీలించి పేషెట్స్ తో మాట్లాడటం జరిగింది. ఈ తనిఖీలో భాగంగా జిల్లా కలెక్టర్ ఆసుపత్రి లో పలు వార్డులను పరిశీలించి పేషెట్స్ తో ఆసుపత్రి పనితీరుపై రోజువారి స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి సిబ్బంది అటెండెన్స్ ను పరిశీలించగా డాక్టర్స్, సిబ్బంది అందరూ విధులలో ఉన్నారని డాక్టర్స్ బయోమెట్రిక్ అటెండెన్స్ ద్వారా వారి విధివిధానాలను పరిశీలించడం జరుగుతుందని, విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పీహెచ్సీ ఆస్పత్రి ఆవరణలో ఆస్పత్రి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని రోగులకు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ తోపాటు పిహెచ్సి వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆంజనేయ స్వామి దేవాలయం లో అన్నదానం



కోదాడ చిలుకూరు నవంబర్ 4(వుదయం ) కోదాడ హుజూర్నగర్ జాతీయ రహదారి కటకమ్మ గూడెం కాలవ ఒడ్డు న గల శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్తీక మాసం మొదటి మంగళవారం నాగుల చవితి సందర్భంగా శ్రీ అభయాంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు ఉదయం 3 గంటల నుండి పుట్టలో పాలు పోసి నాగేంద్ర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి మంగళవారం అన్నదాన కార్యక్రమం నిర్వహణలో భాగంగా సంక్రాంతి శ్రీనివాసరావు జ్ఞాపకార్థం కుమార్తె శ్రీలత, కుటుంబ సభ్యులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. నిర్వాహకులు మాట్లాడుత గా,సంక్రాంతి ఫౌండేషన్ ద్వారా గ్రామంలో ఎన్నో కార్యక్రమాలు నిర్వహించామని అన్నారు. కోరిన కోరికలూ తీర్చే శ్రీ అభయాంజనేయ స్వామి కార్తీక మాసంలో పూజ చేసే ప్రతి భక్తుడు యొక్క కోరిక తీర్చాలని కోరుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ వెంకటేశ్వరరావు, మాజీ సర్పంచ్ సంక్రాంతి లక్ష్మీనారాయణ,సంక్రాంతి లక్ష్మయ్య, కరుణాకర్, రాజశేఖర్, విజయ శేఖర్ ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# సాలెగూడ లో ముగిసిన దండారి ఉత్సవాలు రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపిన ఆదివాసులు



కాసిపేట నవంబర్ 5 (వుదయం విలేకరి) కాసిపేట మండలం లోని సాలెగూడ గ్రామం లో ప్రతి ఏటా దండారి ఉత్సవాలను ఆదివాసీ అడవి బిడ్డలు తమ సంప్రదాయాలతో దీపావళికి ముందు ప్రారంభించి పది రోజుల పాటు నియమ నిష్ఠలతో దండారి ఉత్సావాలను జరుపుకుంటారు పది రోజులు పూర్తయిన సందర్భంగా మంగళవారం ముగింపు కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా దండారి ఎత్మా సూర్ దేవుల కు (ప్రతి దండారి బృందానికి) రాష్ట్ర ప్రభుత్వం 15000 వేల చొప్పున చెక్కుల ను అందజేయడం పై హర్షం వ్యక్తం చేస్తూ సాలెగూడ గ్రామస్తులు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఉమ్మడి అదిలాబాద్ జిల్లా ఇంఛార్జి మంత్రి సీతక్క కి ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమం లో సిడం జైతూ పటేల్. రాయిసిడం సోనేరావ్. పెందూర్ ప్రభాకర్. సిడం గణపతి. ఉయిక మోతిరం. కుడ్మెత జల్లు.గ్రామ యువత మహిళలు ఉన్నరు

# పోలీస్ శాఖ ఆధ్వర్యంలో వాలీబాల్ కిట్లు పంపిణీ...

## సుందరయ్య నగర్ ఆదివాసి యువతకు





పినపాక నియోజకవర్గం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ,నవంబర్05(వుదయం ప్రతినిధి): పినపాక మండల పరిధిలోని వలస ఆదివాసీ గ్రామమైన సుందరయ్య నగర్ వలస గొత్తికోయ యువతకు, బిసి బాయ్స్ హాస్టల్ విద్యార్థులకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సై రాజ్ కుమార్ వాలీబాల్ కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ యువత మంచి మార్గంలో నడుచుకుని ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. సామాజిక సేవా కార్యక్రమాలను అలవరుచుకుని ముందుకు సాగాలన్నారు. గిరిజనులకు ఎటువంటి సమస్యలు ఎదురైనా తమ దృష్టికి తీసుకురావాలన్నారు. గిరిజన యువత క్రీడల్లో రాణించేలా, ఉద్యోగాలు సాధించేలా శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# కమర్షియల్ పైలెట్ గా యశశ్విని ఎంపిక



మెదక్, ( 2024 నవంబర్ 06 వుదయం ప్రతినిధి : గజ్వేల్ మండలం దాచారానికి చెందిన మురళి వసుంధర దంపతులకు కొడుకు, కూతురు(యశశ్విని) ఉన్నారు. తండ్రి మురళి రామాయంపేటలోని ఎస్ బీ లో హెడ్ కానిస్టేబుల్ గా, కామారెడ్డి జిల్లాలో తల్లి ప్రభుత్వ ఉపాధ్యాయురాలిగా పనిచేస్తుంది. ఇటీవల మహారాష్ట్రలోని పూణేలో పైలట్ గా శిక్షణ పొంది ఇండిగో ఎయిర్ లైన్స్ లో అన్ని దశల ఇంటర్వ్యూలను దాటుకొని కమర్షియల్ పైలెట్ గా యశశ్విని ఉద్యోగం సాధించింది. ఈ సందర్భంగా పలువురు అభినందించారు.

# బిజినెస్







## తగ్గిన బంగారం-వెండి ధరలు..!

పండగలు, వివాహాది శుభకార్యాల వేళ ఇటీవల వరుసగా ఆకాశాన్నంటిన బంగారం, వెండి ధరలు కాస్త నెమ్మదించి సోమవారానికి కాస్త తగ్గుముఖం పట్టాయి. దేశ రాజధాని ఢిల్లీలో 10 గ్రాముల స్వచ్ఛమైన పసిడి ధర రూ.1300 మేర తగ్గి రూ.81,100కు చేరినట్లు ఆలిండియా సరాఫా అసోసియేషన్ తెలిపింది. 99.9 శాతం స్వచ్ఛత కలిగిన పుత్తడి ధర గురువారం గరిష్ఠంగా రూ.82,400 మేర పలికిన విషయం తెలిసిందే. ఇటీవల కాలం లక్ష రూపాయల మార్కు దాటిన కిలో వెండి ధర సైతం దిగొచ్చింది. గురువారం రూ.99,500 పలకగా.. ఢిల్లీలో సోమవారం దీని ధర రూ.4600 తగ్గి రూ.94,900కు చేరింది. బంగారం వర్తకులు, రిటైలర్ల నుంచి ఆశించిన మేర డిమాండ్ లేకపోవడంతో బంగారం, వెండి ధరల తగ్గుముఖం పట్టడానికి కారణమని అనలిస్టులు చెబుతున్నారు. అంతర్జాతీయంగా బంగారం ఔన్సు 2740 డాలర్ల వద్ద కొసాగుతుండగా.. వెండి ఔన్సు 32.80 డాలర్లుగా ఉంది. నవంబర్ 5న అమెరికా అధ్యక్ష ఎన్నికలు, 7న ఫెడరల్ రిజర్వ్ 7న వడ్డీ రేట్ల ప్రకటన వంటి ప్రధాన ఈవెంట్లు ఈ వారంలో ఉన్నాయి. ప్రస్తుతం ఒపీనియన్ పోల్స్ ప్రకారం రిపబ్లికన్ అభ్యర్థి ట్రంప్, డెమోక్రాట్ అభ్యర్థి కమలా హ్యారిస్ మధ్య పోటాపోటీ నెలకొంది. మరో వైపు ఫెడ్ ఈ వారంలో 25 బేసిస్ పాయింట్ల మేర వడ్డీ తగ్గించొచ్చని భావిస్తున్నారు.

ఈ రెండు అంశాలు ఈ వారం బంగారం ధరలను దిశా నిర్దేశం చేయొచ్చని అనలిస్టులు చెబుతున్నారు. చైనా కూడా ఈ వారంలో ఉద్దీపన ప్యాకేజీ ప్రకటించే అవకాశం ఉండడంతో ఇది కూడా అంతర్జాతీయంగా బంగారం ధరలను ప్రభావితం చేయొచ్చని భావిస్తున్నారు.

## రూ.2000 నోట్లపై కీలక అప్‌డేట్ ఇచ్చిన రిజర్వ్ బ్యాంక్!




రూ.2000 నోట్లు ప్రస్తుతం కనుమరుగైపోయాయి. పెద్దనోట్లను ఉపసంహరించుకునేందుకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గత ఏడాది కీలక ప్రకటన చేసిన విషయం తెలిసిందే. తాజాగా ఈ నోట్లకు సంబంధించి మరో విషయాన్ని వెల్లడించింది. రూ.2000 నోట్లలో 98.04 శాతం తిరిగి బ్యాంకులకు వచ్చాయని, కేవలం రూ.6,970 కోట్ల నోట్లు మాత్రమే ప్రజల వద్ద ఉన్నాయని తెలిపింది. మే 19, 2023న రూ.2000 బ్యాంకు నోట్లను చలామణి నుంచి ఉపసంహరించుకుంటున్నట్లు ఆర్బీఐ ప్రకటించింది. మే 19, 2023న బ్యాంకింగ్ వేళలు ముగిసే సమయానికి మొత్తం రూ.3.56 లక్షల కోట్ల విలువైన రూ.2000 నోట్లు చెలామణిలో ఉన్నాయని ఆర్బీఐ తెలిపింది. అక్టోబర్ 31, 2024న ట్రేడింగ్ ముగిసే సమయానికి చెలామణిలో ఉన్న నోట్ల విలువ రూ.6,970 కోట్లుగా ఉంది. మే 19, 2023 వరకు చలామణిలో ఉన్న రూ. 2000 నోట్లలో 98.04 శాతం తిరిగి వచ్చినట్లు ప్రకటనలో పేర్కొంది. ఈ నోట్లను డిపాజిట్ చేసే లేదా మార్చుకునే సదుపాయం అక్టోబర్ 7, 2023 వరకు అన్ని బ్యాంక్ శాఖలలో అందుబాటులో ఉంది. ఈ సదుపాయం ఇప్పటికీ రిజర్వ్ బ్యాంక్ 19 ఇష్యూ కార్యాలయాల్లో అందుబాటులో ఉంది. సెంట్రల్ బ్యాంక్ రూ. 2000 బ్యాంకు నోట్లను చెలామణి నుండి తీసివేసినప్పుడు 7 అక్టోబర్ 2023 వరకు ప్రజలకు సమీపంలోని ఏదైనా బ్యాంకు శాఖలో డిపాజిట్ చేసుకునే వెసులుబాటును కల్పించింది. దీని తరువాత ప్రజలు 19 ప్రాంతీయ కార్యాలయాలు, ఆర్బీఐ పోస్ట్‌ల ద్వారా నోట్లను మార్చుకునే సదుపాయాన్ని కల్పించారు. గత ఏడాది మే 19 నుండి రిజర్వ్ బ్యాంక్ 19 ప్రాంతీయ కార్యాలయాలలో కూడా రద్దు చేసిన రూ.2,000 బ్యాంక్ నోటును మార్చుకునే సదుపాయం అందుబాటులో ఉంది. అయినప్పటికీ అక్టోబర్ 9, 2023 తర్వాత ఈ కార్యాలయాల్లో నోట్ల మార్పిడికి రద్దీ పెరిగింది. అప్పటి నుంచి ప్రజల బ్యాంకు ఖాతాల్లో జమ చేసేందుకు రూ.2000 నోట్లను కూడా స్వీకరిస్తున్నారు.

## దలాల్ స్ట్రీట్‌పై బేర్ పంజా




దేశీయ స్టాక్ మార్కెట్లు మరోమారు కుప్పకూలాయి. రెండు రోజుల్లో అమెరికా అధ్యక్ష ఎన్నికల ఫలితాలు వెలువడనున్న నేపథ్యంలో మదుపర్లు ముందస్తు అప్రమత్తతో అమ్మకాలకు మొగ్గు చూపారు. దీంతో సోమవారం ఒక్క పూటలోనే బీఎస్ఇ సెన్సెక్స్ 942 పాయింట్లు పతనమై.. మూడు నెలల కనిష్టానికి పడిపోగా.. ఎన్ఎస్ఇ నిఫ్టీ 1 శాతం క్షీణించి 24,000 పాయింట్ల దిగువకు జారింది. రిలయన్స్ ఇండస్ట్రీస్, బ్యాంకింగ్ షేర్లలో అమ్మకాలు వెల్లువ చోటు చేసుకుంది. ఉదయం స్వల్ప నష్టాల్లో ప్రారంభమైన సూచీలు.. క్రమంగా భారీ నష్టాల్లోకి జారుకున్నాయి. ఈ క్రమంలోనే బీఎస్ఇ సెన్సెక్స్ 941.88 పాయింట్లు లేదా 1.18 శాతం క్షీణించి 78,782కు దిగజారింది.

ఇది ఆగస్టు 6 నాటి కనిష్ట స్థాయి. కాగా.. ఇంట్రాడేలో ఏకంగా 1,491 పాయింట్లు కోల్పోయి.. 78,232.60 కనిష్ట స్థాయిని తాకింది. ఎన్ఎస్ఇ నిఫ్టీ 309 పాయింట్ల నష్టంతో 23,995 వద్ద ముగిసింది. అమెరికా అధ్యక్ష ఎన్నికలు నవంబర్ 5న జరగనున్నాయి. దీంతో మదుపర్లు ముందు జాగ్రత్తగా అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా మార్కెట్లపై ఇదే ప్రభావం చూపించింది. మరోవైపు ఈ నెల 7న ఫెడ్ వడ్డీ రేట్ల నిర్ణయాలు వెలువడనున్నాయి. భౌగోళికంగా ఇజ్రాయెల్-ఇరాన్‌ల మధ్య ఘర్షణ వాతావరణం మరింత ముదురుతున్న సంకేతాలతో చమురు ధర 2 శాతం మేర పెరిగి 75 డాలర్లకు చేరడం ఇన్వెస్టర్లను ఆందోళనకు గురి చేస్తోంది.

మరోవైపు డాలర్‌తో రూపాయి మారకం విలువ 84.11 ఆల్‌టైం కనిష్టానికి పడిపోయింది. 2024 సెప్టెంబర్‌తో ముగిసిన త్రైమాసికంలో భారత కార్పొరేట్ కంపెనీల ఆర్థిక ఫలితాలు నిరాశజనకంగా ఉండటంతో వృద్ధిపై అనుమానాలు పెరిగాయి. విదేశీ పోర్టుఫోలియో మదుపరులు భారీగా పెట్టుబడులను తరలించుకుపోవడం దలాల్ స్ట్రీట్‌పై మరింత ఒత్తిడిని పెంచింది. అక్టోబర్‌లో రూ.1,13,858 కోట్ల ఎఫ్ఐఐలు తరలిపోయాయి. సెన్సెక్స్-30లో కేవలం ఆరు స్టాక్స్ మాత్రమే రాణించాయి.

## భారత్‌లో రికార్డ్ సెల్లింగ్ స్మార్ట్‌ఫోన్‌లు..




స్మార్ట్‌ఫోన్ అనేది నేడు దాదాపు ప్రతి ఒక్కరూ ఉపయోగిస్తున్నారు. సరికొత్త ఫీచర్లతో వచ్చే కొత్త ఫోన్‌లను కొనుగోలు చేసేందుకు ప్రజలు ఇష్టపడుతున్నారు. ఈ సంవత్సరం మూడవ త్రైమాసికంలో (జూలై నుండి సెప్టెంబర్ 2024), భారతదేశంలో స్మార్ట్‌ఫోన్ విక్రయాలు ఉంటాయి 3 వార్షిక వృద్ధి ఉంది. అలాగే, వాటి ధరల వార్షికంగా 12 శాతం పెరిగింది. ఏ త్రైమాసికంలోనూ ఇదే అత్యధికం. ఈ త్రైమాసికంలో 5G ఫోన్‌లు ఆధిపత్యం చెలాయించాయి. వాటి అమ్మకాలు కూడా అత్యధికంగా ఉన్నాయి.కౌంటర్ పాయింట్ నివేదిక ప్రకారం.. ప్రజలు ఇప్పుడు ఖరీదైన ఫోన్‌లను కొనుగోలు చేయడం వల్ల స్మార్ట్‌ఫోన్ ధరలు పెరుగుతున్నాయి. అదే సమయంలో ఈ సంవత్సరం పండుగ సీజన్‌లో ప్రజలు చాలా ఫోన్‌లను కొనుగోలు చేయడం అమ్మకాలను పెంచడానికి దారితీసింది. భారత స్మార్ట్‌ఫోన్ మార్కెట్‌పై శాంసంగ్‌కు గట్టి పట్టు ఉంది. 2024 మూడో త్రైమాసికంలో అత్యధిక ఫోన్‌లను విక్రయించిన బ్రాండ్ ఇదే. దీని మార్కెట్ వాటా 22.8 శాతంగా ఉంది. కౌంటర్‌పాయింట్‌లో సీనియర్ విశ్లేషకుడు ప్రాచీర్ సింగ్ మాట్లాడుతూ..శామ్‌సంగ్ మార్కెట్ వాటా 23 అత్యధికం. కంపెనీ తన ఫ్లాగ్‌షిప్t Galaxy S సిరీస్‌పై దృష్టి సారించింది. ప్రధానంగా తక్కువ ధరల్లోనే మంచి ఫోన్ తీసుకురావడం దీని లక్ష్యం. గెలాక్సీ ఏ-సిరీస్ ఫోన్లు కూడా ఏఐ ఫీచర్లను అందజేస్తున్నాయని, దీంతో ప్రజలు ఫోన్లను కొనుగోలు చేసేందుకు ముందుకొస్తున్నారని ఆయన చెప్పారు. 2024 మూడవ త్రైమాసికంలో ఆపిల్ రెండవ అతిపెద్ద ఫోన్ విక్రయ బ్రాండ్. దీని మార్కెట్ వాటా 22 శాతం. ఆపిల్ చిన్న పట్టణాలపై కూడా ఎక్కువ దృష్టి సారిస్తోంది. ఇది కొత్త ఐఫోన్‌ల అమ్మకాలను పెంచుతోంది. పండుగ సీజన్‌కు ముందు ఐఫోన్ 15, ఐఫోన్ 16 బలమైన అమ్మకాల నుండి ఆపిల్ లాభపడింది. నివేదిక ప్రకారం, ప్రజలు ఇప్పుడు ఖరీదైన ఫోన్‌లను కొనుగోలు చేస్తున్నారు. భారతదేశంలో ఖరీదైన ఫోన్ కొనుగోలుదారులకు ఆపిల్ మొదటి ఎంపిక. దీనికి కారణం యాపిల్ బ్రాండ్ ఇమేజ్ పెరిగింది.

## అమరరాజా లాభం రూ.236 కోట్లు





అమరరాజా ఎనర్జీ అండ్ మొబిలిటీ లిమిటెడ్, సెప్టెంబరు త్రైమాసికానికి ఏకీకృత ఖాతాల ప్రకారం రూ.3,276.20 కోట్ల మొత్తం ఆదాయంపై రూ.235.61 కోట్ల పన్ను తర్వాత లాభాన్ని ఆర్జించింది. క్రితం ఆర్థిక సంవత్సరం ఇదేకాలంలో ఆదాయం రూ.2,989.13 కోట్లు, పన్ను తర్వాత లాభం రూ.238.40 కోట్లు ఉన్నాయి. దీంతో పోల్చితే ప్రస్తుత ఆదాయాలు కొంత మెరుగ్గా ఉన్నాయి. ఈ ఆర్థిక సంవత్సరం ప్రథమార్ధానికి ఈ సంస్థ, రూ.6,568.84 కోట్ల మొత్తం ఆదాయాన్ని, రూ.484.73 కోట్ల పన్ను తర్వాత లాభాన్ని నమోదు చేసింది. ప్రథమార్ధానికి రూ.26.48 ఈపీఎస్ ఉంది. 2023-24 ఇదేకాలంలో ఆదాయం రూ.5,808.96 కోట్లు, పన్ను తర్వాత లాభం రూ.436.71 కోట్లు, ఈపీఎస్ రూ.23.86 గా ఉన్నాయి.మధ్యంతర డివిడెండ్: వాటాదార్లకు రూ.1 ముఖ విలువ కల ఒక్కో షేరుకు రూ.5.30 చొప్పున (530%) మధ్యంతర డివిడెండ్ చెల్లించాలని అమరరాజా డైరెక్టర్ల బోర్డు ప్రతిపాదించింది. దీనికి ఈ నెల 14వ తేదీని రికార్డు తేదీగా నిర్ణయించారు. రూ.2,000 కోట్ల పెట్టుబడి: తన సబ్సిడరీ కంపెనీ అయిన అమరరాజా అడ్వాన్స్‌డ్ సెల్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ (ఏఆర్ఏసీటీ) లో రూ.2,000 కోట్ల వరకు పెట్టుబడి పెట్టాలనే ప్రతిపాదనను అమరరాజా డైరెక్టర్ల బోర్డు ఆమోదించింది. ఒకేసారి కానీ, రెండు మూడు దఫాలుగా గానీ ఈ పెట్టుబడి పెట్టే అవకాశం ఉంది. ఇంతకు ముందు గరిష్ఠంగా రూ.1,000 కోట్ల వరకు పెట్టుబడి పెట్టేందుకు అనుమతి తీసుకున్నారు. దీన్ని ఇప్పుడు రెట్టింపు చేశారు.

## గ్లోబల్ మార్కెట్లోకి పోసిడెక్స్ టెక్నాలజీస్

భారత్‌లో కస్టమర్ మాస్టర్ డేటా మేనేజ్‌మెంట్ సొల్యూషన్స్‌ను అందించే ప్రముఖ ప్రొవైడర్ పోసిడెక్స్ టెక్నాలజీస్ ఇక గ్లోబల్ మార్కెట్‌లోకి విస్తరిస్తున్నట్లు ప్రకటించింది. ఇందుకోసం వ్యూహాత్మక రీబ్రాండింగ్, ప్రణాళికలు చేపడుతున్నట్లు వెల్లడించింది. సోమవారం హైదరాబాద్‌లో పోసిడెక్స్ టెక్నాలజీ నూతన లోగోను పివి సింధు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పోసిడెక్స్ టెక్నాలజీస్ సహ వ్యవస్థాపకులు, సిఇఒ కె వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. సంక్లిష్టమైన డేటా సవాళ్లను, డిమాండ్‌లను నిర్వహించడంలో తమ అపారమైన అనుభవాన్ని మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. గ్లోబల్ మార్కెట్లోకి ప్రవేశించడంపై తాము గర్వపడుతున్నామన్నారు.

అంతర్జాతీయ సంస్థలకు తమ డేటా సెక్యూర్డ్, క్లౌడ్ ఉత్పత్తులను అందించనున్నామన్నారు. ప్రస్తుతం పోసిడెక్స్ దేశంలోని ఏడు బ్యాంక్‌లకు, తొమ్మిది ప్రముఖ ఎన్‌బిఎఫ్‌సిలకు సేవలందిస్తుందన్నారు. ఈ విజయం ఆధారంగా అమెరికా, దుబారు, సింగపూర్, థాయిలాండ్, ఫిలిప్పీన్స్‌లో క్రియాశీల మార్కెట్లపైన దృష్టి సారిస్తున్నామన్నారు.

తమ నూతన బ్రాండ్ దృశ్యపరమైన మార్పు మాత్రమే కాదని.. తమ ఆవిష్కరణలను ప్రపంచ స్థాయికి తీసుకెళ్లాలనేది లక్ష్యమని ఆ సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ దత్తా గౌరవెల్లి పేర్కొన్నారు.



## అక్టోబర్‌లో పుంజుకున్న తయారీ రంగం

తయారీ రంగం కిందటి నెలలో పుంజుకుంది. అంతకు ముందు నెలలో ఎనిమిది నెలల కనిష్టానికి పడిపోయిన తయారీ రంగ పనితీరు, అక్టోబర్‌లో కోలుకుంది. మాన్యుఫాక్చరింగ్ సెక్టార్ పనితీరును కొలిచే హెచ్ఎస్‌బీసీ పర్చేజింగ్ మేనేజర్స్ ఇండెక్స్ (పీఎంఐ) ఈ ఏడాది సెప్టెంబర్‌లో 56.5 గా రికార్డ్ కాగా, అక్టోబర్‌లో 57.5 కి పెరిగింది. పరిస్థితులు మెరుగయ్యాయనే విషయం అర్థమవుతోందని ఎనలిస్టులు చెబుతున్నారు. పీఎంఐ 50 కి పైన నమోదైతే సంబంధిత సెక్టార్ విస్తరిస్తున్నట్టు. కొత్త ఆర్డర్లు పెరిగాయని, కంపెనీల గ్లోబల్ సేల్స్ ఊపందుకున్నాయని హెచ్ఎస్‌బీసీ ఎకనామిస్ట్ ప్రంజుల్ భండారి అన్నారు. ఇండియాలో తయారైన ప్రొడక్ట్‌లకు డిమాండ్ పెరుగుతోందని, కొత్త మార్కెట్లలోకి ఎంట్రీ ఇవ్వడంతో సేల్స్ పెరిగాయని చెప్పారు.

# జాతీయం – అంతర్జాతీయం



## కాలుష్య విషనురుగు కక్కిన యమున నది

న్యూఢిల్లీ : కాలుష్య విష నురుగు కక్కుతున్న యమునా నదిలో కార్తీక మాసం స్నానాలు చేయడానికి యాత్రికులు ఆందోళన చెందారు. ఢిల్లీలోని కాళింది కుంజ్ ప్రాంతంలో యమునా నదిపై దట్టంగా విషపు నురుగు తేలుతూ కనిపించింది. ఇది నదిలో పెరుగుతున్న కాలుష్యం ప్రమాదకర స్థాయిని చూపుతుంది. కార్తీక మాసం సందర్భంగా మంగళవారం ఉదయం ప్రజలు యమునా నదిలోకి దిగి సంప్రదాయ పూజలు చేసి పుణ్యస్నానాలు ఆచరించారు. కానీ నదిలో వ్యాపించిన నురుగు ప్రజలను ఆందోళనకు గురిచేసింది. తాజాగా డ్రోన్ నుండి తీసిన చిత్రాలు, వీడియోలలో ఉదయం 8 గంటల సమయంలో, నదిపై ముదురు తెల్లని నురుగు తేలుతున్నట్లు స్పష్టంగా కనిపించింది. ఈ విషపు నురుగు మధ్య ప్రజలు స్నానాలు చేశారు. ఇది వారి ఆరోగ్యానికి ప్రమాదాన్ని సూచిస్తుంది. నదిలో కాలుష్యం దృశ్యం నీటి నాణ్యతను హైలైట్ చేయడమే కాకుండా.. అనేక రకాల రసాయన మూలకాలు, పారిశ్రామిక వ్యర్థాల కరిగిపోవడాన్ని కూడా చూపిస్తుంది. ఇవి కాలక్రమేణా ప్రమాదకర స్థాయికి చేరుకున్నాయి. ముఖ్యంగా పండుగల సమయంలో యమునా నదిలో ఈ రకమైన కాలుష్యం ఏర్పడడం ప్రభుత్వానికి, స్థానిక పరిపాలనకు పెద్ద సవాలుగా మారింది. యమునా నదిలో గాఢమైన నురగ ఉండటంతో ప్రజలు స్నానాలు చేస్తే వారి ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉంది. ఇది ఆరోగ్యం, పర్యావరణం పట్ల పరిపాలనా ప్రయత్నాలపై కూడా పలు ప్రశ్నలను లేవనెత్తుతుంది.

## కెనడియన్ పోలీసు అధికారి సస్పెండ్

ఒట్టావా : బ్రాంప్టన్‌లోని హిందూ దేవాలయం వెలుపల ఖలిస్తానీ వాదుల నిరసనలో పాల్గొన్నందుకు కెనడియన్ పోలీసు అధికారిని సస్పెండ్ చేశారు. పీల్ ప్రాంతీయ పోలీసు అధికారి హరీందర్ సోహిని సస్పెండ్ చేశారు. నిరసన కార్యక్రమంలో పాల్గొన్న పోలీసు అధికారి వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ నేపథ్యంలో సోమవారం చర్యలు తీసుకోనున్నారు.పీల్ ప్రాంతీయ పోలీసు అధికారిగా ఉన్న హరీందర్ సోహి నిరసనలో పాల్గొన్న వీడియో సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్న పోలీసు బలగాల దృష్టికి వచ్చింది. కమ్యూనిటీ సేఫ్టీ అండ్ పోలీసింగ్ యాక్ట్ కింద సదరు అధికారిని సస్పెండ్ చేసినట్లు మీడియా రిలేషన్స్ ఆఫీసర్ రిచర్డ్ చిన్ తెలిపారు. బ్రాప్టన్‌లోని హిందూ దేవాలయానికి వచ్చిన వారిపై సోమవారం ఖలిస్తానీ వాదుల దాడి జరిగింది. దాడికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. వీడియోలో, ఖలిస్తానీ జెండాను ఊపుతున్న వ్యక్తులు ఆలయానికి వచ్చిన వారిపై దాడి చేయడం చూడవచ్చు.

## గాజా కీలక దస్త్రాలు లీక్.. నెతన్యాహు సహాయకుడి అరెస్టు!

గాజా కీలక దస్త్రాల లీకేజీ వ్యవహారం ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు ప్రభుత్వాన్ని కుదిపేస్తోంది. ఈక్రమంలో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. లీకేజీ వ్యవహారంలో అనుమానితులుగా పేర్కొన్న ప్రధాని సన్నిహితుడు ఎలియేజర్ ఫెల్డ్ స్టెయిన్‌ను పోలీసులు అరెస్టు చేసినట్లు తెలుస్తోంది. ఈమేరకు పలు అంతర్జాతీయ మీడియాల్లో కథనాలు వచ్చాయి.భద్రతా సంబంధిత చర్చల్లో ఫెల్డ్‌సటెయిన్ ఎప్పుడూ పాల్గొనలేదని ప్రధానమంత్రి కార్యాలయం పేర్కొంది. ఈ లీకేజీ వ్యవహారాన్ని హాస్యాస్పదంగా అభివర్ణించింది. అలాగే గాజాలోని తమ బందీలను ఈజిప్టు సరిహద్దు మీదుగా అక్రమంగా తరలించాలని హమాస్ మిలిటెంట్ గ్రూప్ ప్రయత్నిస్తుందని ఆరోపించింది. దీంతో ఇజ్రాయెల్‌లో కల్లోలం సృష్టించి.. కాల్పుల విరమణ ఒప్పందానికి నెతన్యాహుపై ఒత్తిడి తేవాలని చూస్తున్నట్లు పేర్కొంది.గత ఏడాది అక్టోబరు 7న ఇజ్రాయెల్‌పై హమాస్ దాడి చేయడంతో 1,200 మంది ప్రాణాలు కోల్పోగా.. 250



మందిని మిలిటెంట్ సంస్థ బందీలుగా తీసుకెళ్లిన విషయం తెలిసిందే. ఈక్రమంలో సెప్టెంబరులో ఆరుగురు బందీల మృతదేహాలను దక్షిణ గాజాలోని రఫాలు గుర్తించారు.

బందీల మృతిపై ఇజ్రాయెల్‌లో అలజడి రేగింది. దీంతో ప్రధాని నెతన్యాహుపై విపక్షాలు, బందీల కుటుంబాలు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డాయి. కాల్పుల విరమణ ఒప్పందం కుదరకపోవడానికి నెతన్యాహునే కారణమని ఆరోపించాయి. ఆ తర్వాత కొన్ని రోజులకే ఆ కీలకపత్రాల సమాచారం యూరోపియన్ మీడియా సంస్థలో ప్రచురితమైంది. అందులో హమాస్ చర్చల వ్యూహాన్ని వెల్లడించారు. ఈ పత్రాలు లీకవడంపై నెతన్యాహు స్పందిస్తూ.. తమ కార్యాలయంలో ఎలాంటి తప్పు జరగలేదని పేర్కొన్నారు.

## ఇండోనేషియాలో బద్దలైన అగ్ని పర్వతం

ఇండోనేషియా: తూర్పు ఇండోనేషియాలోని అగ్నిపర్వతం ఆదివారం రాత్రి బద్దలైంది. పెద్దయెత్తున వెదజల్లిన బూడిద, లావా ఆ చుట్టుపక్కల గ్రామాలను కమ్మేసింది. ఈ ప్రకృతి వైపరీత్యానికి 10మంది బలయ్యారు. ఇంకా అనేక మంది గాయపడ్డారు. వందలాది ఇళ్ళు సమాధి అయ్యాయి. కీలకమైన పర్యాటక ప్రాంతం ఫ్లోర్స్ దీవిలోని మౌంట్ లూటొబి లాకి-లాకి జంట అగ్ని పర్వతాలు ఆదివారం అర్ధరాత్రి బాగా పొద్దుపోయాక ఈ ఘటన చోటుచేసుకుంది. రాత్రివేళ అందరూ గాఢ నిద్రలో ఉన్న సమయంలో జరగడంతో ప్రజలు భయంతో అటు ఇటు పరుగులు తీశారు. దాదాపు 10వేలమందికి పైగా ప్రజలు దీని బారిన పడ్డారని దేశ విపత్తుల నిర్వహణా సంస్థ ప్రతినిధి అబ్దుల్ ముహారి తెలిపారు. ఫ్లోర్స్ దీవిలోని మౌంట్ లెవొటోబి లకిలకిలో విస్ఫోటనాలు ఏర్పడుతున్నట్లు అధికారులు పేర్కొన్నారు. అగ్నిపర్వతం గురువారం నుంచి ప్రతిరోజూ దాదాపు 2 వేల మీటర్ల ఎత్తున మందంపాటి బూడిదను వెదజల్లుతున్నట్లు తెలిపారు. ఈ విస్ఫోటనాలు డేంజర్ జోన్‌ను దాటిపోయాయని అధికారులు ప్రకటించారు. అగ్నిపర్వతం మందంపాటి బూడిదను వెదజల్లుతుండటంతో ఆ వేడి బూడిద పడి సమీపంలోని పలు నివాసాలు మంటల్లో చిక్కుకున్నట్లు తెలుస్తుంది.

## యుపిలో జర్నలిస్టులపై దారుణాలు




లక్నో : ఉత్తరప్రదేశ్‌లో ఇటీవల కాలంలో జర్నలిస్టులపై దాడులు పెరిగిపోతున్నాయి. వారం రోజుల వ్యవధిలో ఇద్దరు జర్నలిస్టులు హత్యకు గురయ్యారు. దీంతో యుపిలో పత్రికా స్వేచ్ఛపై మీడియా సంస్థలు, జర్నలిస్టులు ఆందోళన వ్యక్తం చేశారు. అక్టోబరు 30వ తేదీ అర్ధరాత్రి ఫతేపూర్ జిల్లాలో ఒక జర్నలిస్టు హత్యకు గురయ్యాడు. అక్టోబరు 27న హమీర్‌పూర్ జిల్లాకు చెందిన ఇద్దరు జర్నలిస్టులను అక్కడి పంచాయితీ చైర్మన్, ఆయన అనుచరగణం బట్టలూడదీసి, బాదారు. జర్నలిస్టు దిలీప్ సైని హత్యకు ఆస్తి తగాదాలే కారణమని పోలీసులు కేసును తప్పుదారి పట్టించే యత్నం చేశారు. సరిళా నగర్ పంచాయితీ చైర్మన్ పవన్ అనురాగి, ఆయన అనుచరులు తమపై హింసాత్మక దాడులకు పాల్పడ్డారని హమీర్‌పూర్‌కి చెందిన ఇద్దరు జర్నలిస్టులు అమిత్ ద్వివేది, శైలేంద్ర కుమార్ మిశ్రా పేర్కొన్నారు. అనురాగి మనుషులు లైట్లు ఆర్పేసి చీకట్లో తమను చావబాదారని, తుపాకీతో బెదిరించి బట్టలూడదీయించారని వారు వాపోయారు.. అవమానకరమైన ఆ సంఘటనలను వీడియో తీశారని, పైగా మూత్రం తాగాలంటూ తమపై ఒత్తిడి తెచ్చారని చెప్పారు. తమ ఫోన్లను లాక్కున్నారని, తమను బందీలుగా వుంచారని జరియా పోలీస్ స్టేషన్‌లో వారు ఫిర్యాదు చేశారు. దీనిపై చర్యతీసుకోవాల్సిన పోలీసులు బాధితులనే దోషులుగా చిత్రీకరించేందుకు యత్నించారు. ఆ ఇద్దరు జర్నలిస్టులపై తప్పుడు కేసులు బనాయించారు.

## తొమ్మిది చోట్ల కాంగ్రెస్ బరిలో భారతీయ అమెరికన్లు..!

అమెరికాలో అధ్యక్ష స్థానంతో పాటు కాంగ్రెస్‌లోని ప్రతినిధుల సభకు కూడా ఎన్నికలు జరుగుతున్నాయి. వీటికి తొమ్మిది మంది భారతీయులు పోటీపడుతున్నారు. వారిలో ఐదుగురు పునఃఎన్నిక కోసం ప్రయత్నిస్తున్నారు. 1957లో తొలిసారి దలీప్ సింగ్ సంధూ కాలిఫోర్నియా 29వ కాంగ్రెషనల్ డిస్ట్రిక్ట్ నుంచి విజయం సాధించారు. అమెరికా ప్రతినిధుల సభలో తొలిసారి అడుగుపెట్టిన తొలి ఇండో-అమెరికన్ ఆయనే. మొత్తం మూడుసార్లు అక్కడ విజయం సాధించారు. ఆ తర్వాత 2005లో బాబీ జిందాల్ లూసియానా నుంచి విజయం సాధించారు. ఆ తర్వాత రెండుసార్లు ఆ రాష్ట్ర గవర్నర్‌గా కూడా పనిచేశారు. ఈసారి పలుచోట్ల ప్రతినిధుల సభలో స్థానం కోసం భారతీయులు పోటీపడుతున్నారు.వర్జీనియా నుంచి పోటీ చేస్తున్న 38 ఏళ్ల సుహాస్ సుబ్రహ్మణ్యం విజయావకాశాలు మెరుగ్గా ఉన్నాయి. కాంగ్రెస్‌కు ఎన్నికైతే మాత్రం తొలిసారి ఈ రాష్ట్రం నుంచి గెలిచిన ఇండో-అమెరికన్‌గా రికార్డు సృష్టించనున్నారు. ఆయన వర్జీనియాలోని 10వ కాంగ్రెషనల్ డిస్ట్రిక్ట్ నుంచి డెమోక్రటిక్ పార్టీ అభ్యర్థిగా బరిలో నిలిచారు. ఇక్కడ భారీ సంఖ్యలో భారతీయ మూలాలున్న వారున్నారు. గతంలో ఆయన మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామాకు శ్వేతసౌధంలో సహాయకుడిగా పనిచేశారు. కాలిఫోర్నియాలోని 6వ కాంగ్రెషనల్ డిస్ట్రిక్ట్ నుంచి డాక్టర్ అమిబెరా మరోసారి బరిలో నిలిచారు. 59 ఏళ్ల అమి 2013 నుంచి ఈ స్థానంలో విజయం సాధిస్తున్నారు. ఈసారి డెమోక్రాట్లు ప్రతినిధుల సభలో ఆధిక్యం సాధిస్తే.. ఆయనకు కీలక పదవి దక్కే అవకాశం ఉంది.

## మహారాష్ట్ర డిజిపి బదిలీ



ముంబయి : మహారాష్ట్ర డిజిపి రష్మీ శుక్లాను తక్షణమే బదిలీ చేయాలని కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశించింది. ఆమె బిజెపి పట్ల పక్షపాతంతో వ్యవహరిస్తున్నారన్న కాంగ్రెస్, ఇతర ప్రతిపక్షాల ఫిర్యాదు మేరకు ఈ నిర్ణయం తీసుకుంది. అత్యంత సీనియర్ అయిన మరో అధికారికి వెంటనే బాధ్యతలు అప్పగించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ఆదేశించింది. నూతన డిజిపి నియామకం కోసం మంగళవారం మధ్యాహ్నానికి ముగ్గురు ఐపిఎస్ అధికారుల పేర్లు పంపాలని సూచించింది. డిజిపి రష్మీ శుక్లా బిజెపికి అనుకూలంగా వ్యవహరిస్తున్నారని, ఆమె ఆ పదవిలో ఉంటే రాష్ట్రంలో నిష్పక్షపాతంగా ఎన్నికలు జరగవని శివసేన (ఉద్ధవ్ ఠాక్రే) నేత సంజరు రౌత్ శుక్రవారం ఆరోపించారు. '2019లో మేము ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసినప్పుడు ఈ డిజిపి బిజెపి కోసం బహిరంగంగానే పనిచేశారు. మా ఫోన్లను ట్యాప్ చేసి, మా కార్యాచరణపై దేవేంద్ర ఫడ్నవీస్‌కు సమాచారం చేరవేశారు' అని ఆయన చెప్పారు. రష్మీ శుక్లాను పదవి నుండి తొలగించాలని గత నెల 31న పిసిసి అధ్యక్షుడు నానా పటోలే కూడా ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్‌కు ఓ లేఖ రాశారు.

అన్ని ప్రతిపక్ష పార్టీలపై వివక్ష ప్రదర్శిస్తున్నారని ఆరోపించారు. గత 20 రోజులలో రాష్ట్రంలో ప్రతిపక్షాలను లక్ష్యంగా చేసుకొని అనేక హింసాత్మక ఘటనలు జరిగాయని, ప్రతిపక్ష నేతలపైనే పెద్ద ఎత్తున కేసులు పెడుతున్నారని లేఖలో పేర్కొన్నారు.

## గుజరాత్‌లో ఘోర విషాదం

గుజరాత్ : గుజరాత్‌లో ఘోర విషాదం జరిగింది. ఒకే కుటుంబానికి చెందిన నలుగురు చిన్నారులు ఆడుకోవడానికి కారెక్కగా, కారు డోర్ లాక్ పడి ఊపిరాడక ఆ నలుగురు చిన్నారులు మృతి చెందారు. పోలీసుల కథనం మేరకు %ా% మధ్యప్రదేశ్‌లోని ధార్ జిల్లాకు చెందిన దంపతులు గుజరాత్ రాష్ట్రం ఆమ్రేలీ జిల్లాలోని రంధియా గ్రామంలో కూలీపనులు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు. గత ఆదివారం వారి ఏడుగురు పిల్లలను ఇంటి దగ్గర విడిచి పెట్టి పనికి వెళ్లారు. ఈ క్రమంలోనే నలుగురు చిన్నారులు ఆడుకుంటూ ఇంటికి సమీపంలో పార్క్ చేసిన ఓ కారులోకి వెళ్లారు. ఈ సమయంలో కారు డోర్ లాక్ అయింది. దీంతో నలుగురు చిన్నారులు ఊపిరాడక కారులోనే మరణించారు. ఆరోజు సాయంత్రం తల్లి దండ్రులు ఇంటికి తిరిగి రాగా వారి పిల్లలు కనిపించలేదు. స్థానికుల సాయంతో చుట్టుపక్కల వెతకగా కారులో చిన్నారులు మృతి చెంది కనిపించారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాలను స్వాధీనం చేసుకున్నారు. మృతుల్లో ఇద్దరు బాలురు, బాలికలు ఉన్నారు. ప్రాణాలు కోల్పోయినవారిని సునీత (7), సావిత్రి (4), కార్తీక్ (2), విష్ణు (2)గా గుర్తించారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతదేహాలను వారి స్వగ్రామానికి తరలించేందుకు ఏర్పాట్లు చేశారు.

## అమెరికా అధ్యక్ష ఎన్నికల వేళ..
### కిమ్ క్షిపణి పరీక్షలు



ఉత్తర కొరియా ఇటీవల ఖండాంతర బాలిస్టిక్ క్షిపణిని పరీక్షించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే తాజాగా మరోసారి బాలిస్టిక్ క్షిపణి పరీక్షలు చేపట్టినట్లు తెలుస్తోంది.ఈ మేరకు దక్షిణకొరియా మిలిటరీ వెల్లడించింది. అమెరికాలో అధ్యక్ష ఎన్నికలకు కొన్ని గంటల ముందు కిమ్ జోంగ్ ఉన్ సర్కారు ఈ ప్రయోగాలు చేపట్టడం చర్చనీయాంశమైంది. "ఉత్తర కొరియా మరో బాలిస్టిక్ క్షిపణిని పరీక్షించింది. క్షిపణిని ఆ దేశ తూర్పు తీరం నుంచి దక్షిణ కొరియా తూర్పు సముద్రం వైపునకు ప్రయోగించారు. దీనికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది' అని సియోల్ జాయింట్ చీఫ్స్ ఆఫ్ స్టాఫ్ వెల్లడించారు. అటు జపాన్ ప్రభుత్వం కూడా ఇదే విషయాన్ని వెల్లడించింది. మరోవైపు, ఈ పరీక్షలపై ఉత్తర కొరియా అధినేత కిమ్ జోంగ్ ఉన్ సోదరి కిమ్ యో జోంగ్ స్పందించారు. తమ శత్రు దేశమైన దక్షిణ కొరియా దుందుడుకు స్వభావానికి ప్రతిస్పందనగా ఈ పరీక్ష నిర్వహించామని ఆమె పేర్కొన్నట్లు అక్కడి అధికారిక మీడియా కథనాలు తెలిపాయి. "అణు శక్తులను మరింత బలోపేతం చేసుకోవాల్సిన సమయం వచ్చింది. అందుకే కార్యాచరణ చేపట్టాం. కొరియా ద్వీపకల్పంలో మా ప్రత్యర్థుల ఆధిపత్యంలో సమతుల్యత ఉండాలి. లేదంటే ఈ ప్రాంతంలో యుద్ధం వచ్చినట్లే" అని ఆమె పేర్కొన్నట్లు ఆ కథనాలు వెల్లడించాయి. ఇదిలా ఉండగా.. గత వారం ఖండాంతర బాలిస్టిక్ క్షిపణిని ప్రయోగించినట్లు స్వయంగా ఉత్తర కొరియా ప్రకటించింది. కిమ్ సమక్షంలో జరిగిన ఈ ప్రయోగం దేశ భద్రతకు ముప్పు కలిగించే శత్రువుల ఎత్తుగడలకు ప్రతిస్పందన చర్య అని ఆయన అభివర్ణించారు. ఉక్రెయిన్‌పై యుద్ధానికి మద్దతుగా ఉత్తర కొరియా వేలమంది సైనికులను రష్యాకు పంపుతున్నట్లు ఇటీవల దక్షిణ కొరియా పేర్కొన్న విషయం తెలిసిందే.

## బాణాసంచా నిషేధాన్ని ఎందుకు అమలు చేయలేదు?

న్యూఢిల్లీ: దేశరాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం పెరగడం పట్ల ఢిల్లీ సర్కారుపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. పత్రికల్లో వస్తున్న వార్తలను చూస్తే.. ఢిల్లీలో బాణాసంచా నిషేధం అమలు కాలేదని అనిపిస్తోందని పేర్కొంది. దీనికి సమాధానం చెప్పాలని సుప్రీం ఆదేశించింది. బాణాసంచా నిషేధంపై ఢిల్లీ ప్రభుత్వం కీలక చర్యలు తీసుకోవాలని స్పష్టం చేసింది. దీపావళి నుంచి ఢిల్లీ నగరంలో కాలుష్యం విపరీతంగా పెరిగింది. దాంతో జనం తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ముఖ్యంగా శ్వాసకోశ సమస్యలు, కండ్లు ఎర్రబారడం, చికాకు తదితర సమస్యలతో బాధపడుతున్నారు. ప్రస్తుతం నగరంలోని చాలా ప్రాంతంలో గాలి నాణ్యత సూచి 400 మార్క్‌ని దాటింది. పెరుగుతున్న కాలుష్యాన్ని దష్టిలో పెట్టుకొని డిసెంబర్ 2, 2016న ఎంసీ మెహతా వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసులో సుప్రీంకోర్టు చారిత్రాత్మక తీర్పునిచ్చింది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఢిల్లీలో గ్రాప్ పాలసీని అమల్లోకి తీసుకొచ్చారు. చలికాలంలో వాతావరణ కాలుష్యాన్ని తగ్గించేందుకు



ఇందులో పలు నిబంధనలు ఉన్నాయి. బాణాసంచాపై నిషేధం సైతం ఉన్నది. వాయు కాలుష్యం పట్ల ఢిల్లీ ప్రభుత్వంపై సుప్రీంకోర్టు సోమవారం తీవ్ర వ్యాఖ్యలు చేసింది. బాణాసంచా నిషేధాన్ని ఎందుకు అమలు చేయడం లేదని ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. నిషేధం ఉంటే పటాకులు ఎలా పేల్చారు? వీలైనంత త్వరగా సమాధానం ఇవ్వాలని ప్రభుత్వాన్ని సుప్రీం ఆదేశించింది. ఢిల్లీలో వాయుకాలుష్యం పెరిగిపోవడంతో మార్నింగ్ వాక్ చేయడం మానేస్తున్నట్లు సీజేఐ చంద్రచూడ్ ఇటీవల వ్యాఖ్యానించారు.




## 3 రాష్ట్రాల్లో 14 అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నిక తేదీ మార్పు

న్యూఢిల్లీ: కేరళ, పంజాబ్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల్లో 14 అసెంబ్లీ స్థానాలకు ఈ నెల 13న నిర్వహించాల్సిన ఉప ఎన్నికలను ఈ నెల 20కి వాయిదా వేసినట్లు కేంద్ర ఎన్నికల సంఘం (ఇసిఐ) గతంలో ప్రకటించింది. ఆ రోజున పలు మతపరమైన కార్యక్రమాల కారణంగా బిజెపి, కాంగ్రెస్, బిఎస్‌పి, ఆర్‌ఎల్‌డి సహా పలు రాజకీయ పార్టీలు పోలింగ్‌ను వాయిదా వేయాలని ఇసిఐని కోరాయి. సాంస్కృతిక, మతపరమైన కార్యక్రమాల కారణంగా ఓటింగ్ శాతం తగ్గే అవకాశం ఉందని రాజకీయ పార్టీలు దృష్టికి తేవడంతో, వాటి అభ్యర్థన మేరకు ఉప ఎన్నికల పోలింగ్‌ను ఈ నెల 20కు వాయిదా వేస్తున్నట్లు తెలిపింది. ప్రభావితమైన 14 అసెంబ్లీ నియోజకవర్గాల్లో కేరళలోని పాలక్కాడ్, పంజాబ్‌లోని డేరా బాబా నానక్, చబ్బేవాల్, గిద్దర్ బాహా, బర్నాల్, ఉత్తరప్రదేశ్‌లోని ఖైర్, మీరాపూర్, కుందర్కి, ఘజియాబాద్, కర్హాల్, సిషామౌ, ఫుల్‌పూర్, కతేహరి, మజావాన్ ఉన్నాయి.

## గంగాలో మునిగిన చిన్నారి.. రీల్స్‌లో కుటుంబం

ఘాజీపూర్: రీల్స్ వీడియో తీస్తున్న పనిలో నిమగ్నమై తన బిడ్డను పోగొట్టుకుంది ఓ తల్లి. యూపీ రాష్ట్రం ఘాజీపూర్‌లోని సైద్‌పూర్ నగరంలో పక్కా ఘాట్ వద్ద ఈ విషాద ఘటన చోటుచేసుకుంది. వారణాసిలోని చౌబేపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉమ్రా గ్రామానికి చెందిన సందీప్ పాండే భార్య అంకితా పాండే.. తన ఐదేళ్ల ఏకైక కుమార్తె తాన్య, ఇతర కుటుంబ సభ్యులతో కలిసి గంగానదిలో స్నానం చేసేందుకు వెళ్లారు. అందరూ స్నానం చేస్తుండగా చిన్నారి తల్లి ఒడ్డుకు వచ్చి స్నానం చేస్తున్న కుటుంబ సభ్యులను వీడియో రీల్ చేస్తోంది. ఈ సమయంలో చిన్నారి లోతైన ప్రాంతానికి వెళ్లి మునిగిపోతుంది. ఆమెను ఎవరూ గమనించలేదు. కొంత సేపటి తరువాత చిన్నారి కోసం కుటుంబ సభ్యులంతా కేకలు వేశారు. తాము తీసిన వీడియోలను పరిశీలించగా మునిగిపోతున్న చిన్నారిని గమనించారు. ఈ ఘటనపై స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. కొద్దిసేపటికే సంఘటనా స్థలానికి చేరుకున్న స్థానిక డైవర్లు, పోలీసుల సహాయంతో సంఘటన జరిగిన రెండు గంటల తర్వాత తాన్య మృతదేహాన్ని బయటకు తీశారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు తాన్యను వెంటనే కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌కు తరలించగా అప్పటికే ఆమె మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. దీంతో తల్లి అంకితతో సహా కుటుంబసభ్యులు రోదనలు మిన్నంటాయి.



# చక్కని ఆరోగ్యం

## ఈ ఆహారాలు తింటే.. తప్పక రొమ్ము క్యాన్సర్ బారిన పడినట్లే!

ప్రస్తుతం మారిన జీవనశైలి వల్ల చాలామంది మహిళలు అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. పురుషులతో పోటీగా మహిళలు కూడా ఉద్యోగాలు చేస్తున్నారు. కుటుంబ బాధ్యతలు, ఇంట్లో పని, ఆఫీస్‌లో పని వల్ల వాళ్ల ఆరోగ్యంపై అంతగా దృష్టి పెట్టడం లేదు. దీంతో వాళ్లు ఒత్తిడికి గురి అయి అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. ఈరోజుల్లో మహిళలు ఎక్కువగా రొమ్ము క్యాన్సర్, అండాశయ క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్ వంటి సమస్యలతో ఎక్కువగా ఇబ్బంది పడుతున్నారు. అలాగే గుండె సమస్యలు, మధుమేహం వంటి వాటితో కూడా మహిళలు బాధపడుతున్నారు. బిజీగా ఉండటం వల్ల వాళ్ల ఆరోగ్యాన్ని పెద్దగా పట్టించుకోరు. జ్వరం, ఇంకా ఏదైనా వచ్చిన కూడా ఏం కాదులే అని వదిలేస్తారు. ఇలా చిన్న సమస్యలను పెద్దగా చేసుకుని అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. అయితే డైలీ తీసుకునే కొన్ని ఆహారాల వల్ల మహిళలు ఎక్కువగా క్యాన్సర్ బారిన పడతారని నిపుణులు చెబుతున్నారు. ఈ మధ్య కాలంలో ముఖ్యంగా ప్లాస్టిక్‌లో ఉండే ఆహారాలు ఎక్కువ అయ్యాయి. వీటివల్ల మహిళలు క్యాన్సర్ బారిన పడుతున్నారని నిపుణులు చెబుతున్నారు. ప్రస్తుతం మనం తినే ప్రతీ వస్తువు కూడా ప్లాస్టిక్‌తోనే వస్తుంది. చిన్న పిల్లలు తినే పదార్థాల నుంచి అన్ని కూడా ప్లాస్టిక్‌తోనే ముడిపడి ఉన్నాయి. ముఖ్యంగా సూపర్ మార్కెట్‌లో పండ్లు, కూరగాయలు, వాటి ముక్కలను కూడా కట్ చేసి ప్లాస్టిక్ దాంట్లోనే అమ్ముతున్నారు. ఎక్కువ రోజులు ప్లాస్టిక్‌లో నిల్వ ఉండే ఆహార పదార్థాలను తినడం వల్ల అనారోగ్య సమస్యలు తప్పకుండా వస్తాయి. ముఖ్యంగా మహిళలు అయితే క్యాన్సర్ బారిన పడే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. ప్లాస్టిక్‌లో ఉండే ఆహార పదార్థాలను పూర్తిగా తినడం మానేయాలి. వీటివల్లే సగం వ్యాధులన్నీ వస్తాయి. ఎందుకంటే ఈ ప్లాస్టిక్‌లోనే ఎన్నో రకాల హానికరమైన రసాయనాలు ఉన్నాయి. ఇవి శరీర ఆరోగ్యాన్ని దెబ్బతీస్తాయి. ప్లాస్టిక్ ప్యాకెట్‌లో పీఎఫ్ఏ పాలేట్లు ఉంటాయి. ఇవి అంత తొందరగా నశించవు. ఇందులో ఉన్న ఆహారం తీసుకోవడం వల్ల అందులోని రసాయనాలు ఈజీగా కడుపులోకి వెళ్లిపోతాయి. దీంతో క్యాన్సర్ వంటి ప్రమాదాకర వ్యాధులు వస్తాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ప్లాస్టిక్‌తో తయారు చేసిన పదార్థాలు అసలు తినకూడదు. ఈ రోజుల్లో ప్రతీ ఒక్కరూ కూడా అన్నింటికి ప్లాస్టిక్ డబ్బాలు వాడుతున్నారు. ఆఖరికి తినే ప్లేట్లు కూడా ప్లాస్టిక్. పిల్లలు వాడే వాటర్ బాటిల్, స్నాక్స్, లంచ్ ఇలా అన్నింటికి కూడా ప్లాస్టిక్ వినియోగిస్తున్నారు. ఇలా చేయడం ఆరోగ్యానికి అంత మంచిది కాదని నిపుణులు హెచ్చరిస్తున్నారు.



## జాక్‌ఫ్రూట్ తిన్న తర్వాత ఈ పదార్థాలు తింటున్నారా!



మార్కెట్లో ఎన్నో రకాల పండ్లు రోజూ మనకి కనిపిస్తూనే ఉంటాయి. కానీ చాలామందికి కొన్ని రకాల పండ్లు గురించి మాత్రమే తెలుసు. పండ్లు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. రోజూ పండ్లను తినడం వల్ల ఎన్నో రకాల అనారోగ్య సమస్యల నుంచి విముక్తి పొందవచ్చు. అయితే కొన్ని రకాల పండ్లు కేవలం సీజన్‌లో మాత్రమే దొరుకుతాయి. వీటిని తినడం వల్ల ఆరోగ్యానికి చాలా ప్రయోజనాలు అందుతాయి. అయితే అందరికి జాక్‌ఫ్రూట్ గురించి తెలిసిందే. దీనిని పనస పండు అని కూడా అంటారు. ఇది వేసవిలో మాతమే దొరుకుతుంది. ఇందులోని పోషకాలు శరీర ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో బాగా ఉపయోగపడతాయి. ఈ పనస కాయను కూరల్లో, బిర్యానీలో కూడా వాడుతుంటారు. మరికొందరు దీంతో ఊరగాయ కూడా పెడుతుంటారు.

ఈ పండు అంటే చాలా మందికి ఇష్టం ఉంటుంది. ఇందులో ఉండే పోషకాలు శరీరానికి మేలు చేస్తాయి. ఈ పండులో ఫైబర్, విటమిన్ ఎ, విటమిన్ సి, విటమిన్ బి, పొటాషియం, కార్బోహైడ్రేట్లు, జింక్, కాల్షియం పుష్కలంగా ఉంటాయి. ఈ పోషకాలన్నీ రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడతాయి. అయితే కొందరికి తెలియక ఈ పండు తిన్న తర్వాత కొన్ని రకాల పదార్థాలను తింటారు. వీటిని తినడం ఆరోగ్యానికి అంత మంచిది కాదు. మరి జాక్‌ఫ్రూట్ తిన్న తర్వాత ఏ పదార్థాలు తినకూడదో ఈ స్టోరీలో తెలుసుకుందాం. పాలు: పనస పండు ఆరోగ్యానికి మంచిదే. కానీ తిన్న తర్వాత పాలు తాగకూడదు. పాలతో చేసిన పదార్థాలు కూడా తినకూడదు. ఎందుకంటే వెంట వెంటనే తినడం వల్ల చర్మ వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. పనస పండు తిన్న తర్వాత పాలు తాగితే గజ్జి, దురద, తామర, సోరియాసిస్ వంటి చర్మ వ్యాధులు రావడంతో పాటు జీర్ణక్రియ ఆరోగ్యం కూడా దెబ్బతింటుందని నిపుణులు చెబుతున్నారు. తేనె: పనస పండు, తేనె కలయిక ఆరోగ్యానికి అంత మంచిది కాదు. పనస పండు తిన్న వెంటనే తేనెతో చేసిన ఏ పదార్థాలను కూడా తీసుకోకూడదు. ఎందుకంటే రెండు కలిపి తినడం వల్ల శరీరంలో బ్లడ్ షుగర్ లెవెల్స్ పెరుగుతాయి. దీంతో మధుమేహం వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. బెండకాయ: కొందరు పనస పండు తిన్న వెంటనే బెండకాయలను తింటారు. ఇలా తినడం వల్ల చర్మ సంబంధిత సమస్యలు తలెత్తుతాయి. ముఖ్యంగా ముఖంపై తెల్ల మచ్చలు వస్తాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. సాధారణంగా బెండకాయ ఆరోగ్యానికి మంచిదే. ఇందులోని పోషకాలు మెదడు పనితీరును మెరుగుపరుస్తుంది. దీన్ని ఎక్కువగా వేపుడు లేదా పులుసు పెట్టి తింటారు.

## ఈ అనారోగ్య సమస్యల నుంచి విముక్తి పొందాలంటూ..



జీవనశైలిలో మార్పులు, వ్యాయామం లేకపోవడం వల్ల చాలా మంది ఈ రోజుల్లో అనారోగ్య సమస్యల బారిన పడుతున్నారు. చిన్న పిల్లల నుంచి పెద్ద వాళ్ల వరకు అందరూ కూడా ఏదో ఒక సమస్యతో బాధపడుతూనే ఉన్నారు. అనారోగ్య సమస్యలు రాకుండా ఆరోగ్యంగా ఉండాలని చాలా మంది ఎన్నో రకాల ప్రయత్నాలు చేస్తారు. మందులు వాడుతుంటారు. అయిన కూడా కొన్ని సమస్యల నుంచి విముక్తి పొందలేరు. ఈ రోజుల్లో చాలా మంది మలబద్ధకం సమస్యతో ఎక్కువగా ఇబ్బంది పడుతున్నారు. ఆరోగ్యానికి మేలు చేసే ఆహారం కాకుండా బయట దొరికే ఫాస్ట్‌ఫుడ్, ప్రాసెస్డ్ ఫుడ్ ఎక్కువగా తింటున్నారు. దీనివల్ల ఈ సమస్య బారిన పడుతున్నారు. ఈ సమస్య నుంచి తప్పించుకోవాలంటే తప్పకుండా ఆహార విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకోవాలి. పోషకాలు ఉండే ఆహారం, ఫైబర్ ఎక్కువగా ఉండే ఫుడ్‌ను తీసుకోవాలి. లేకపోతే ఈ సమస్య తీవ్రం అవుతుంది. ఆరోగ్యమైన ఫుడ్ తీసుకోకపోతే జీర్ణ క్రియ కూడా దెబ్బతింటుంది. దీంతో కడుపు సంబంధిత సమస్యలు అన్ని కూడా వస్తాయి. ఈ సమస్యలన్నింటి నుంచి విముక్తి పొందాలంటే తప్పకుండా గోండ్ కటిరా వాడాల్సిందే. దీన్ని వాడటం వల్ల ఎలాంటి సమస్యలు అయిన కూడా తక్కువ రోజుల్లోనే తగ్గించుకోవచ్చు. మరి ఈ గోండ్ కటిరాను ఎలా వాడితే ఫలితాలు ఉంటాయో ఈ స్టోరీలో తెలుసుకుందాం. గోండ్ కటిరాను గమ్ కటిరా అని కూడా అంటారు. దీనికి రుచి, రంగు ఉండదు. కానీ ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుంది. దీన్ని ఎక్కువగా వేసవిలో వాడుతుంటారు. ఇందులో ప్రొటీన్, ఫోలిక్ యాసిడ్ పుష్కలంగా ఉంటాయి. ఇవి గుండె సంబంధిత సమస్యలు రాకుండా కాపాడటంతో పాటు శ్వాసకోశ వ్యాధులను తగ్గిస్తుంది. దీన్ని వేప చెట్లు నుంచి సేకరిస్తారు. ఈ గోండ్ కటిరాతో మలబద్ధకం సమస్య ఈజీగా తగ్గుతుంది. దీన్ని ఒక గ్లాసు నీటిలో చక్కెర వేసుకుని తాగితే వారం రోజుల్లోనే మలబద్ధకం సమస్య తగ్గుతుంది. ఎవరి బాడీ అయితే బాగా వేడిగా ఉంటుందో.. అలాంటి వారు రోజూ ఈ వాటర్‌ను తాగితే కేవలం వారం రోజుల్లోనే మీ సమస్యలన్నింటి నుంచి విముక్తి పొందుతారు.

కొందరు దీన్ని లడ్డూలు కూడా తయారు చేసి తింటారు. వీటితో తయారు చేసిన పదార్థాలు తినడం వల్ల ఎముకలు, కీళ్ల నొప్పుల నుంచి కూడా ఉపశమనం పొందవచ్చు. వేసవిలో కొందరు కాళ్లు, చేతులు మంట, వడదెబ్బతో ఇబ్బంది పడుతుంటారు. దీని నుంచి విముక్తి చెందాలంటే గోండ్ కటిరాను ఉపయోగించాలి. ఇది శరీరానికి వెంటనే శక్తిని ఇస్తుంది. ఇందులో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది బరువు తగ్గడానికి బాగా ఉపయోగపడుతుంది. అలాగే ఆకలిని నియంత్రిస్తుంది. దీంతో తొందరగా బరువు తగ్గుతారు.

## మొలకెత్తిన దుంపలు తింటున్నారా?



ఇంట్లో ఏ కూర వండిన అందులో బంగాళదుంప లేకపోతే అసలు వండిన ఫీలింగ్ కూడా కొందరికి ఉండదు. ఏ కూరలు ఇంట్లో స్టాక్ ఉన్నా లేకపోయిన బంగాళదుంపలు తప్పకుండా ఉంటాయి. ప్రతీ ఒక్కరూ ఎక్కువగా వినియోగించే కూరల్లో బంగాళాదుంపలు ఒకటి. ఇందులోని పోషకాలు శరీర ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయి. అయితే ఈ బంగాళదుంపలను కీళ్ల నొప్పులు ఉన్నవారు తినరు. ఎందుకంటే వీటిని తినడం వల్ల వాపు, నొప్పులు అధికమవుతాయి. సాధారణంగా అయితే వీటిని ఫ్రై, కర్రీ, చిప్స్ ఇలా అన్ని రకాలు చేసుకుని తింటారు. చిప్స్ అయితే పిల్లల నుంచి పెద్దవాళ్ల వరకు అందరూ కూడా ఇష్టంగా తింటారు. ఇందులో ఉండే కార్బోహైడ్రేట్లు, విటమిన్లు శరీర ఆరోగ్యానికి మేలు చేస్తాయి. అయితే బంగాళదుంపలు కొని ఎక్కువ రోజులు అయి ఉంటే.. వాటికి మొలకలు వస్తాయి. కొందరు తెలియక వాటిని వండి తినేస్తారు. అయితే వీటిని తినడం ఆరోగ్యానికి మంచిదేనా? తింటే శరీరంలో ఎలాంటి మార్పులు వస్తాయి? అనారోగ్య సమస్యల బారిన పడాల్సి వస్తుందా? అనే విషయాలు పూర్తిగా తెలుసుకుందాం. కొందరు తెలియక మొలకెత్తిన బంగాళాదుంపలను వండుతుంటారు. వీటిని వండి తినడం ఆరోగ్యానికి అంత మంచిది కాదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఎందుకంటే మొలకెత్తిన బంగాళదుంపల్లో విషపూరిత సమ్మేళనాలు ఉంటాయి. ఇవి శరీర అనారోగ్యాన్ని దెబ్బతీస్తాయి. దుంపలు మొలకెత్తిన తర్వాత అందులోని పోషకాలలో కొన్ని మార్పుల వల్ల అవి విషపూరితం అవుతాయి. మొలకెత్తిన బంగాళదుంపల్లో పొటాషియం, ఫైబర్, విటమిన్ సి, బీ6 వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. వీటిని అధిక మొత్తంలో తీసుకోవడం వల్ల వాంతులు, వికారం, కడుపు నొప్పి, విరేచనాలతో పాటు దీర్ఘకాలిక వ్యాధులు బారిన పడతారని నిపుణులు హెచ్చరిస్తున్నారు. వీటితో పాటు తలనొప్పి, తల తిరగడం, గందరగోళం వంటి లక్షణాలు కూడా కనిపిస్తాయట. అయితే దుంపలు వండేటప్పుడు ఆకుపచ్చగా కనిపించే ప్రాంతాన్ని వండకూడదు. బంగాళదుంపలు వండేటప్పుడు కొందరు తెలియక తొక్క తీయరు. దీనివల్ల ఆరోగ్యం హానికర వ్యాధుల బారిన పడుతుంది. ఎందుకంటే బంగాళదుంపల తొక్కల్లో గ్లైకోఆల్కలాయిడ్స్ ఉంటాయి. ఇవి ఆరోగ్యానికి అంత మంచివి కావు.

## ఈ పదం జపిస్తూ మెడిటేషన్ చేస్తే..

### సర్వోరోగాలు నివారణ



ఆరోగ్యంగా ఉండటంతో పాటు ఫిట్‌గా ఉండాలంటే యోగా, మెడిటేషన్, వ్యాయామం తప్పనిసరిగా చేయాలి. కొందరు ఉదయం లేచిన వెంటనే వ్యాయామం, యోగా వంటివి చేస్తుంటారు. ఇలా చేయడం వల్ల ఎలాంటి అనారోగ్య సమస్యలు లేకుండా ఆరోగ్యంగా ఉంటారు. అయితే చాలా మందికి వ్యాయామం చేయడం ఇష్టం లేక మెడిటేషన్ చేస్తుంటారు. మెడిటేషన్ చేయడం వల్ల మనస్సు నిర్మలంగా ఉంటుందని ఎలాంటి సమస్యలను అయిన కూడా అధిగమించవచ్చని నిపుణులు చెబుతుంటారు. మెడిటేషన్ చేయడం వల్ల చర్మం కూడా ఆరోగ్యంగా ఉంటుంది. యంగ్ లుక్‌లో కనిపిస్తారు. ఎలాంటి ఒత్తిడికి లోనవుకుండా మానసికంగా హాయిగా ఉంటారు. అయితే కొందరు మెడిటేషన్ చేసేటప్పుడు ఓం మంత్రాన్ని జపిస్తారు. అధ్యాత్మికంగా ఉన్నవారు ఓం అని జపిస్తారు. మిగతావారు శ్వాస తీసుకుంటూ మెడిటేషన్ చేస్తారు. అయితే హిందూ మతంలో ఓం అనే పదం చాలా పవిత్రమైనది. ఏదైనా పూజ ప్రారంభించే ముందు తప్పకుండా ఓం అనే మంత్రాన్ని జపిస్తారు. అయితే మెడిటేషన్ చేసేటప్పుడు ఓం అనే పదాన్ని జయించి చేస్తే చాలా ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని, సర్వరోగాలు నుంచి విముక్తి పొందవచ్చని చెబుతున్నారు. మరి ఆ ప్రయోజనాలేంటో ఆలస్యం చేయకుండా తెలుసుకుందాం. అత్యంత విలువనిచ్చే ఓం అనే పదాన్ని జపిస్తూ మెడిటేషన్ చేయడం వల్ల మనస్సు ప్రశాంతంగా ఉంటుంది. అలాగే రక్తపోటును నియంత్రణలో ఉంటుంది. గుండెకు ఆక్సిజన్ సరఫరా కూడా సక్రమంగా ఉంటుంది. ఓం అనడం వల్ల థైరాయిడ్ గ్రంధి కూడా ఆరోగ్యంగా ఉంటుంది. గొంతులో కంపనం ఏర్పడటం వల్ల థైరాయిడ్ గ్రంధి సమస్యలు రావు. దీనివల్ల జీవక్రియ కూడా ఆరోగ్యంగా ఉంటుంది. థైరాయిడ్ గ్రంధి సమస్య వస్తే చాలా డేంజర్. ఎందుకంటే ఇది కొన్నిసార్లు థైరాయిడ్ క్యాన్సర్‌కు దారితీస్తుంది. దీనివల్ల కొన్నిసార్లు ప్రాణాలు కూడా పోయే ప్రమాదం ఉంది. ఓం అని జపించడం వల్ల గొంతు దగ్గర కంపనాలు ఏర్పడి ఆరోగ్యంగా ఉంటుంది. లేకపోతే శరీరంలో వచ్చే హార్మోన్ల వల్ల కొన్ని మార్పులు చోటుచేసుకుంటాయి. ఈ మధ్యకాలంలో అమ్మాయిలు ఎక్కువగా థైరాయిడ్ సమస్యతో బాధపడుతున్నారు. దీనివల్ల సంతాన సమస్యలతో కూడా ఇబ్బంది పడుతున్నారు. థైరాయిడ్ ఉంటే గర్భం దాల్చే అవకాశం చాలా తక్కువగా ఉంటుంది.

## నిమ్మకాయా సీక్రెట్స్

### తెలిస్తే అస్సలు వదిలిపెట్టరు

నిమ్మకాయలో ఎన్నో ఔషధ గుణాలున్నాయి.. విటమిన్ సి పుష్కలంగా ఉన్న నిమ్మకాయ మన ఆరోగ్యానికి చాలా ముఖ్యమైనది.. మారుతున్న సీజన్లలో దీని వినియోగం మరింత ఉపయోగకరంగా ఉంటుందని వైద్య నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా వానకాలం, చలికాలంలో వైరల్ ఇన్ఫెక్షన్ ప్రమాదం పెరుగుతుంది.. దీని కారణంగా జలుబు, దగ్గు, జలుబు, ఫ్లూ వంటి వ్యాధులు దాడి చేయడం ప్రారంభిస్తాయి. అందుకే.. ఈ కాలంలో ఆరోగ్యాన్ని కాపాడుకోవడం ముఖ్యం.. నిమ్మకాయ మన రోజువారీ ఆహారంలో ముఖ్యమైన భాగం.. దీనిని వివిధ రకాలుగా తింటారు. అయితే. మారుతున్న సీజన్లలో దాని వినియోగాన్ని కొద్దిగా పెంచాలి.. ఇది మిమ్మల్ని అనేక వ్యాధుల నుంచి సురక్షితంగా ఉంచుతుంది. అయితే, మారుతున్న కాలంతోపాటు నిమ్మకాయను ఎందుకు తీసుకోవాలి.. దాని ప్రయోజనాలు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం.. రోగనిరోధక శక్తి పెరుగుతుంది: నిమ్మకాయ విటమిన్ సి గొప్ప మూలంగా పరిగణిస్తారు. ఇది మన శరీరం రోగనిరోధక శక్తిని పెంచుతుంది. మారుతున్న సీజన్‌లో, రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడంలో విటమిన్ సి సహాయపడుతుంది. ఈ సీజన్‌లో నిమ్మరసం తీసుకుంటే వ్యాధుల ముప్పు చాలా వరకు తగ్గుతుంది. కంటి చూపు పెరుగుతుంది:

విటమిన్ సి తో పాటు, నిమ్మకాయలో విటమిన్ ఎ కూడా ఉన్నాయి. ఇవి మన కళ్ళకు చాలా ముఖ్యమైనవి. ఇవి కళ్లకు అవసరమైన యాంటీ ఆక్సిడెంట్లను అందించి దృష్టిని మెరుగుపరుస్తాయి. కాబట్టి, మారుతున్న సీజన్‌లో నిమ్మకాయ వినియోగం కళ్లకు కూడా మేలు చేస్తుంది. గుండె ఆరోగ్యానికి కూడా ముఖ్యమైనది: నిమ్మకాయ పొటాషియానికి చాలా మంచి మూలం.. ఇది గుండె ఆరోగ్యానికి ఉపయోగకరంగా ఉంటుంది. ఎందుకంటే పొటాషియం సహాయంతో అధిక రక్తపోటును నియంత్రించవచ్చు.




# సినిమా



## ఈ సినిమాలో ప్రతి పది నిమిషాలకు ఒక ట్విస్ట్



'స్వామిరారా', 'కేశవ' తర్వాత హీరో నిఖిల్, డైరెక్టర్ సుధీర్ వర్మ కాంబినేషన్‌లో రూపొందిన సినిమా 'అప్పుడో ఇప్పుడో ఎప్పుడో'. నిఖిల్ సరసన రుక్మిణీ వసంత్, దివ్యాంశ కౌశిక్ హీరోయిన్లుగా నటించిన ఈ చిత్రం నవంబరు 8న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈసందర్భంగా ఓ ఇంటర్వ్యూలో నిఖిల్ మాట్లాడుతూ ఈ చిత్రంపై తనకు నమ్మకముందన్నారు. తాజాగా ఈ చిత్రం ప్రీమియర్‌ను ప్రదర్శించగా మంచి స్పందన వచ్చిందని తెలిపారు. "స్వామిరారా'లో మిస్ అయిన ప్రేమికుడిని 'అప్పుడో ఇప్పుడో ఎప్పుడో'లో చూస్తారు. ప్రేక్షకులు మరో ప్రపంచంలోకి వెళ్తారు. ఈ సినిమాలో ప్రతి పది నిమిషాలకు ఒక ట్విస్ట్ ఉంటుంది. క్లైమాక్స్‌లో ట్విస్ట్‌ను ఎవరూ ఊహించలేరు. ఈ కంటెంట్‌పై పూర్తి నమ్మకంతో ఈ మాటలు చెబుతున్నా" అని నిఖిల్ ధీమా వ్యక్తంచేశారు. ఈవారం థియేటర్లలో చిన్న సినిమాల హవా.. మరి ఓటీటీలో? 'అప్పుడో ఇప్పుడో ఎప్పుడో'ను ఎప్పుడు తీశానో అని చాలామందికి సందేహం ఉందని నిఖిల్ అన్నారు. 'కార్తికేయ' సినిమా తర్వాత దీన్ని తెరకెక్కించాలని అనుకున్నట్లు చెప్పారు.. 'స్పై' కంటే ముందు రావాల్సిన సినిమా ఇదన్నారు. తాను ప్రస్తుతం చేస్తోన్న సినిమా మధ్యలో ఒక షెడ్యూల్ బ్రేక్ రావడంతో దీన్ని రూపొందించినట్లు చెప్పారు. ఇక ప్రస్తుతం నిఖిల్ 'స్వయంభూ'లో నటిస్తున్నారు. భరత్ కృష్ణమాచారి రూపొందిస్తున్న పాన్ ఇండియా చిత్రమిది. సంయుక్తా మేనన్ కథానాయిక. ఠాగూర్ మధు సమర్పిస్తున్నారు. ఈ సినిమాలో మరో నాయికగా నభా నటేష్ కనిపించనున్నారు. పీరియాడికల్ యాక్షన్ డ్రామాగా ముస్తాబవుతున్న ఈ చిత్రంలో నిఖిల్ ఓ యోధుడిగా కనిపించనున్నారు. ఈ పాత్ర కోసం తను ఇప్పటికే మార్షల్ ఆర్ట్స్, గుర్రపు స్వారీల్లో ప్రత్యేక శిక్షణ తీసుకున్నారు.




## మహా శివరాత్రికి తమ్ముడు

హిట్టు, ఫ్లాప్‌లతో సంబంధం లేకుండా బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేస్తూ ఫుల్ బిజీగా ఉన్నాడు టాలీవుడ్ హీరో నితిన్ ఇప్పటికే భీష్మ లాంటి హిట్టు అందించిన దర్శకుడు వెంకీ కుడుములతో రాబిన్ హూడ్ సినిమా చేస్తున్న నితిన్ వకీల్ సాబ్ దర్శకుడు వేణు శ్రీరామ్‌తో కలిసి 'తమ్ముడు' సినిమా చేస్తున్నాడు. ఈ చిత్రాన్ని శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ పతాకంపై దిల్‌రాజు-శిరీష్ నిర్మిస్తున్నారు. ఇప్పటికే షూటింగ్ సగానికి పైగా కంప్లీట్ చేసుకున్న ఈ చిత్రం తాజాగా విడుదల తేదీని ప్రకటించింది. ఈ సినిమాను మహా శివరాత్రి కానుకగా ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ సందర్భంగా కొత్త పోస్టర్‌ను పంచుకుంది. ఈ పోస్టర్‌లో ఊరి ప్రజలంతా తరుముతూ ఉంటే నితిన్ ఒక పాపని భుజాన ఎత్తుకుని పరిగెత్తడం చూడవచ్చు. ఈ సినిమాలో కాంతార ఫేం సప్తమి గౌడ హీరోయిన్‌గా నటిస్తున్నట్లు సమాచారం. ఇక ఈ సినిమాతోనే తెలుగు సీనియర్ నటి లయ రీ ఎంట్రీ ఇవ్వబోతున్నట్లు తెలుస్తుంది. లయ చివరిగా టాటా బిర్లా మధ్యలో లైలా అనే సినిమాలో నటించింది. ఆ తర్వాత పెళ్లి చేసుకుని విదేశాల్లో సెటిల్ అయ్యింది. ఇక చాలా రోజుల తర్వాత నితిన్ సినిమాతో మళ్లీ తెలుగులో అడుగుపెట్టబోతుంది. ఈ చిత్రంలో నితిన్‌కు అక్కగా లయ నటించనున్నట్లు సమాచారం. కాంతార, విరూపాక్ష చిత్రాల సంగీత దర్శకుడు అజనీష్ లోక్‌నాథ్ ఈ చిత్రానికి మ్యూజిక్ అందిస్తున్నాడు.

## నాని రూట్‌లో వరుణ్‌తేజ్ టీం

### మరి మేకర్స్ ప్లాన్ మట్కాకు కలిసొచ్చేనా..?

టాలీవుడ్ నుంచి విడుదలవుతున్న పాన్ ఇండియా సినిమాలు దాదాపు అన్ని భాషల్లో ఒకే టైటిల్‌తో వస్తుంటాయి. అయితే కొన్ని సార్లు మాత్రం వివిధ భాషల్లో టైటిల్స్ మార్చి రిలీజవుతుంటాయి. రీసెంట్‌గా వివేక్ ఆత్రేయ దర్శకత్వంలో నాని నటించిన సరిపోదా శనివారం పాన్ ఇండియా స్థాయిలో విడుదల చేయగా.. ఇతర భాషల్లో రిలీజయింది.

ఇప్పుడిదే లైన్‌లో వరుణ్ తేజ్ నటిస్తోన్న మట్కా కూడా చేరిపోనుందన్న వార్త నెట్టింట వైరల్ అవుతోంది. కరుణకుమార్ డైరెక్ట్ చేస్తున్న ఈ చిత్రం నవంబర్ 14న పాన్ ఇండియ స్థాయిలో విడుదలవుతుంది. కాగా హిందీ వెర్షన్ మట్కా వాసు టైటిల్‌తో విడుదల కానుందట. మేకర్స్ ఇలా హిందీ వెర్షన్‌కు పేరు మార్చడం వెనకున్న సీక్రెట్ ఏంటనేది తెలియాల్సి ఉంది. మరి నానిలాగే వరుణ్ తేజ్హి ట్టును ఖాతాలో వేసుకుంటాడా..? అనేది ఆసక్తి నెలకొంది. మట్కా చిత్రాన్ని వైరా ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై తెరకెక్కిస్తున్నారు. పీరియాడిక్ బ్యాక్ డ్రాప్‌లో తెరకెక్కుతున్న ఈ మూవీలో మీనాక్షి చౌదరి, నోరా ఫతేహి హీరోయిన్లుగా నటిస్తున్నారు. అజయ్ ఘోష్, బొమ్మాళి రవిశంకర్ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు.






## 'భైరవం' అంటూ వస్తున్న బెల్లంకొండ

టాలీవుడ్ నటుడు బెల్లంకొండ సాయి శ్రీనివాస్ ప్రస్తుతం వరుస సినిమాలను లైన్‌లో పెడుతున్నాడు. ఛత్రపతి వంటి భారీ డిజాస్టర్ తర్వాత ఇప్పటికే టైసన్ నాయుడుతో పాటు బీఎస్ఎస్11 ప్రాజెక్ట్ చేస్తున్న బెల్లంకొండ తాజాగా మరో క్రేజీ ప్రాజెక్ట్‌ను అనౌన్స్ చేశాడు. అల్లరి నరేష్‌కి నాంది లాంటి సూపర్ హిట్ చిత్రంను అందించిన దర్శకుడు విజయ్ కనకమేడల దర్శకత్వంలో బెల్లంకొండ సాయి శ్రీనివాస్ ఒక సినిమా చేస్తున్నాడు. ఈ సినిమా టైటిల్‌తో పాటు ఫస్ట్ లుక్ పోస్టర్‌ను మేకర్స్ విడుదల చేశారు. ఈ సినిమాకు భైరవం అనే టైటిల్ పెట్టినట్లు మేకర్స్ ప్రకటించారు. ఇక ఫస్ట్ లుక్ పోస్టర్ చూస్తే.. సాక్ష్యం తర్వాత బెల్లం బాబు మళ్లీ సోషియో ఫాంటసీ సినిమాతో రాబోతున్నట్లు తెలుస్తుంది. ఈ సినిమాను శ్రీ సత్య సాయి ఆర్ట్స్ బ్యానర్‌పై కే.కే రాధమోహన్ నిర్మిస్తున్నాడు. ఇక ఈ సినిమాలో నారా రోహిత్, మంచు మనోజ్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. తమిళంలో ఘన విజయం సాధించిన 'గరుడన్' సినిమాకు ఇది రీమేక్ అని తెలుస్తుంది. స్నేహం, నమ్మక ద్రోహం.. ఈ నేపథ్యంలో కథ సాగుతుంది. ఇవే కాకుండా బెల్లంకొండ నటిస్తున్న టైసన్ నాయుడు సినిమా విషయానికి వస్తే.. భీమ్లానాయక్ ఫేమ్ సాగర్ కే చంద్ర ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. 14 రీల్స్ బ్యానర్‌పై భారీ బడ్జెట్ తో రామ్ ఆచంట - గోపి ఆచంట ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అనే సీరియస్ పోలీస్ పాత్రలో బెల్లంకొండ కనిపించబోతున్నట్లు తెలుస్తుంది. బీఎస్ఎస్11 ప్రాజెక్ట్ విషయానికి వస్తే.. షైన్ స్క్రీన్స్ పతాకంపై సాహు గారపాటి నిర్మిస్తున్న ఈ సినిమాకు కౌశిక్ పెగళ్లపాటి దర్శకత్వం వహించనున్నాడు. హారర్ మిస్టరీ కాన్సెప్ట్‌తో వస్తున్న ఈ చిత్రంలో అనుపమ పరమేశ్వరన్ కథానాయికగా నటించబోతుంది. ఇక ఈ మూవీ లాంచ్‌కి సంబంధించిన ఫొటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

## విజయ్ దేవర కొండ సినిమాలో ది మమ్మీ యాక్టర్



విజయ్ దేవర కొండ చివరగా కల్కి 2898 ఏడీ చిత్రంలో గెస్ట్ రోల్‌లో మెరిసిన విషయం తెలిసిందే. కాగా ప్రస్తుతం బ్యాక్ టు బ్యాక్ సినిమాలు లైన్‌లో పెట్టాడు. మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌లో విజయ్ దేవరకొండ నటిస్తోన్న సినిమా వీడీ 14. టాక్సీవాలా ఫేం రాహుల్ సంకీర్త్యన్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఇతిహాసాలు రాయలేదు.. అవి హీరోల రక్తంలో ఇమిడిపోయాయి.. అంటూ సినిమా ఇంట్రో ఎలా ఉండబోతుందో తెలియజేస్తూ రిలీజ్ చేసిన ప్రీ లుక్ ఒకటి నెట్టింట హల్ చల్ చేస్తోంది. ఈ చిత్రంలో ది మమ్మీ, ది మమ్మీ రిటర్న్స్ లాంటి ఐకానిక్ రోల్స్‌తో సూపర్ పాపులారిటీ సంపాదించుకున్న సౌతాఫ్రికన్ నటుడు అర్నాల్డ్ వొస్లో కీలక పాత్రలో కనిపించబోతున్నాడన్న వార్త నెట్టింట హల్ చల్ చేస్తోంది. మేకర్స్ అర్నాల్డ్ వొస్లోను ఫైనల్ చేశారని టాక్ వినిపిస్తుండగా.. దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఒకవేళ ఇదే నిజమైతే విజయ్ దేవరకొండ సినిమాకు సూపర్ హైప్ తెస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదు. ఇప్పటికే లైగర్‌లో మైక్ టైసన్‌ను తీసుకున్నప్పటికీ భారీ డిజాస్టర్‌గా నిలిచింది. అయినప్పటికీ వీడీ 14లో ఇంటర్నేషనల్ స్టార్ అర్నాల్డ్ వొస్లో జాయిన్ అయ్యాడన్న వార్త నెట్టింట వైరల్ అవుతోంది. విజయ్ దేవరకొండ మరోవైపు గౌతమ్ తిన్ననూరి డైరెక్షన్‌లో కాప్ డ్రామా వీడీ 12 చేస్తుండగా.. షూటింగ్ దశలో ఉంది.

# జార్ఖండ్‌లో బీజేపీదే అధికారం



**చాయ్‌బస, జార్ఖండ్:** జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్‌కు సమయం దగ్గర పడుతుండడంతో ప్రచారం మరింత ఊపందుకుంది. ప్రధాన పార్టీలన్నీ ఉధృతంగా ప్రచారం చేస్తున్నాయి. ఇక ఎన్డీయే కూటమి ప్రచారంలో భాగంగా ప్రధాని నరేంద్ర మోదీ ఇవాళ రాష్ట్రంలోని ఛాయ్‌బస పట్టణంలో ఎన్నికల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. బీజేపీ సారధ్యంలోని ఎన్డీయే కూటమి జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల్లో తప్పకుండా విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో తనకు ఇది రెండవ ర్యాలీయే అయినప్పటికీ గెలుపుపై ఇప్పటికే నమ్మకం కుదిరిందని ఆయన వ్యాఖ్యానించారు.

" ఎన్నికల ప్రచారం కోసం తొలిసారి ఇక్కడి వచ్చాను. ఇది నాకు రెండవ ఎన్నికల ర్యాలీ. ఈ రెండు ర్యాలీలు చూసిన తర్వాత.. చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా సగాని కంటే ఎక్కువ సీట్లను బీజేపీ సారధ్యంలోని ఎన్డీయే కూటమి గెలుచుకుంటుందని నేను నమ్మకంతో చెప్పగలను" అని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు. గిరిజన సోదర, సోదరీమణుల ఆకాంక్షలకు అనుగుణంగా బీజేపీ ఏవిధంగా పనిచేస్తోందో మోదీ ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఇక కేంద్రంలో బీజేపీ తొలిసారి ప్రభుత్వం ఏర్పాటు చేసినప్పుడు గిరిజన సమాజం కోసం ప్రత్యేక రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిందని ప్రస్తావించారు. గిరిజన అక్కచెల్లెళ్లు, అన్నదమ్ముళ్ల ఆత్మ గౌరవమే బీజేపీకి అత్యంత ముఖ్యమైనదని మోదీ అన్నారు. అందుకే తొలిసారి కేంద్రంలో బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసినప్పుడు గిరిజనుల కోసం రాష్ట్రాన్ని ఇచ్చామని అన్నారు. ఢిల్లీ నుంచి పని చేసే అవకాశం అటల్ బిహారీ వాజ్‌పేయికి దక్కిందని, ఆయన హయాంలోనే గిరిజన రాష్ట్రాలు ఏర్పడ్డాయని మోదీ గుర్తుచేశారు. ఛత్తీస్‌గఢ్, జార?ండ్ రాష్ట్రాలు వాజ్‌పేయి హయాంలోనే ఏర్పాటు అయ్యాయని మోదీ చెప్పారు. ఇక రాష్ట్రంలో ఎన్డీయే ప్రభుత్వం ఏర్పడిన వెంటనే సమస్యల పరిష్కారంపై దృష్టిసారిస్తామని మోదీ హామీ ఇచ్చారు. ధరలు తగ్గించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఇక చట్టవిరుద్ధంగా గిరిజన కూతుళ్ల నుంచి గుంజుకున్న భూములను వెనక్కి ఇప్పిస్తామని మోదీ హామీ ఇచ్చారు. జార?ండ్ రాష్ట్ర గుర్తింపును మసక బార్చుతున్నారని జేఎంఎం-కాంగ్రెస్-ఆర్జేడీ కూటమిపై మోదీ తీవ్ర విమర్శలు గుప్పించారు. జార?ండ్ గుర్తింపు మార్చివేసే కుట్ర జరుగుతోందని మోదీ అన్నారు. రాష్ట్రంలో చొరబాటు దారులకు జేఎంఎం-కాంగ్రెస్- ఆర్జేడీ మద్దతిస్తున్నాయని అన్నారు. "చొరబాటుదారులే వారి అతిపెద్ద ఓటు బ్యాంక్. జేఎంఎం, కాంగ్రెస్ పార్టీలు చొరబాటుదారుల కోసం ఫేక్ సర్టిఫికేట్లు తయారు చేస్తున్నాయి. గిరిజన ఆడబిడ్డలను చొరబాటుదారులు టార్గెట్‌గా చేసుకుంటున్నారు. ఆడ కూతుళ్ల నోటి కాడా కూడు, భూమి లాక్కుంటున్నారు. అంతేకాదు జేఎంఎం, కాంగ్రెస్ కూటమి స్కూళ్లు, కాలేజీలు, యూనివర్సిటీలను మైనారిటీ ఇన్‌స్టిట్యూషన్లను ప్రకటిస్తున్నాయి. ఈ విద్యా సంస్థల్లో దళితులు, గిరిజనులు, ఓబీసీల రిజర్వేషన్లకు ముగింపు పలుకుతున్నాయి" అని నరేంద్ర మోదీ పేర్కొన్నారు.

**జారా?ండ్ అభివృద్ధికి గుదిబండ జేఎంఎం**

రాంచీ: జార్ఖండ్‌లో మెరుగైన సౌకర్యాలు, రైతుల సంక్షేమం, రాష్ట్రంలో పరిశ్రమల పటిష్టతకు కేంద్ర ప్రభుత్వం అన్ని ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ జేఎంఎం ప్రభుత్వం మోకాలడ్డుతోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. రాష్ట్రంలో డబుల్ ఇంజన్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే అభివృద్ధి కూడా రెట్టింపు వేగంతో దూసుకుపోతుందని చెప్పారు. గఢవాలో సోమవారంనాడు జరిగిన ఎన్నికల ప్రచార సభలో మోదీ మాట్లాడుతూ, జారా?ండ్ అభివృద్ధికి జేఎంఎం ప్రభుత్వం అడ్డుపడేందుకు ప్రయత్నించినప్పటికీ రాష్ట్ర మౌలిక వసతులపై పెద్దఎత్తున కేంద్రం దృష్టిసారించినట్టు చెప్పారు.

జార్ఖండ్‌కు పటిష్టమైన రోడ్ల కనెక్టివిటీ, రైల్ కనెక్టివిటీ పనులు సాగుతున్నాయని మోదీ చెప్పారు. జదదీశ్‌పూర్, హల్తిదాయ, బొకారో గ్యాస్ పైప్‌లైన్లతో రాష్ట్ర ప్రజలకు తక్కువ ధరకు గ్యాస్ అందుబాటులోకి వస్తుందన్నారు. రాష్ట్రాన్ని బలోపేతం చేసేందుకు కేంద్రం అన్ని చర్యలు తీసుకుంటోదన్నారు. దేశ నూరవ స్వాతంత్ర్య దినోత్సవాల నాటికి అభివృద్ధి చెందిన దేశంగా భారత్‌ను తీర్చిదిద్దాలనే సంకల్పంతో యావద్దేశం ముందుకు వెళ్తున్న తరుణంలో జారా?ండ్ ఎన్నికలు జరుగుతున్నాయని మోదీ గుర్తుచేశారు. గఢవాలో ర్యాలీ అనంతరం రాంచీకి ప్రధాని వెళ్లారు. కాగా, జారా?ండ్ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ రెండు విడతలుగా నవంబర్ 13, నవంబర్ 20 తేదీల్లో జరుగనున్నాయి. నవంబర్ 23న ఎన్నికల ఫలితాలను ప్రకటిస్తారు.

**జార్ఖండ్‌లో యూసీసీ**

మరోవైపు, జార్ఖండ్ ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్న కేంద్ర హోం మంత్రి అమిత్‌షా బీజేపీ మేనిఫెస్టోను ఆదివారం విడుదల చేశారు. రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తే యూసీసీని అమలు చేస్తామని, అయితే, గిరిజనులను మాత్రం చట్టపరిధిలోకి తీసుకురామని భరోసా ఇచ్చారు. పరిశ్రమలు, గనులతో నిర్వాసితులైన ప్రజలకు పునరావాసం కల్పించేందుకు డిస్‌ప్లేస్‌మెంట్ కమిషన్‌ను ఏర్పాటు చేస్తామని వాగ్దానం చేశారు.

### పోటీ చేస్తున్నట్లు ప్రకటించిన గంటల వ్యవధిలోనే..

# మహారాష్ట్ర ఎన్నికల నుంచి వైదొలగిన మనోజ్ జరాంగే!



మహారాష్ట్రలో అసెంబ్లీ ఎన్నికల వేడి మొదలైంది. పలు పార్టీలు గెలుపే లక్ష్యంగా ప్రచారంలో దూసుకుపోతున్నారు. అయితే, ఈ ఎన్నికల్లో పోటీ విషయమై మరాఠా రిజర్వేషన్ కోసం పోరాడుతున్న మనోజ్ జరాంగే పాటిల్ యూటర్న్ తీసుకున్నారు. 'మహా' ఎన్నికల నుంచి వైదొలిగారు. కాగా, నవంబర్ 20న జరగనున్న మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో తమ అభ్యర్థులు పోటీ చేస్తారని మనోజ్ జరాంగే ఆదివారం ప్రకటించిన విషయం తెలిసిందే. తన పార్టీ తరఫున ఏడుగురు అభ్యర్థులను పోటీ చేయించాలని నిర్ణయించినట్లు చెప్పారు. అదేవిధంగా మరో ఆరు నియోజకవర్గాల్లో అధికార పార్టీ కూటమి అభ్యర్థుల ఓటమే లక్ష్యంగా ప్రచారం చేయనున్నట్లు తెలిపారు. మరో 2 నియోజకవర్గాల్లో ఇతర పార్టీలకు మద్దతు ప్రకటించారు. ఈ మేరకు ఆదివారం ఓ ప్రకటన విడుదల చేశారు. అయితే, గంటల వ్యవధిలోనే యూటర్న్ తీసుకున్నారు. మహారాష్ట్ర ఎన్నికల నుంచి వైదొలిగారు. 'ఒకే కులం బలంతో ఎన్నికల్లో పోటీ చేసి గెలవడం అసాధ్యం. మనం రాజకీయాల్లోకి కొత్త. అభ్యర్థిని నిలబెట్టి ఓడిపోతే ఆ కులానికి అవమానం. అందుకే మరాఠా అభ్యర్థులందరినీ అభ్యర్థిస్తున్నాను.. తమ నామినేషన్లను ఉపసంహరించుకోండి' అని అన్నారు. మరాఠాలకు న్యాయం చేయని వారిపై మాత్రమే పోరాటం కొనసాగిస్తామని పేర్కొన్నారు. కాగా, విద్యాసంస్థలు, ఉద్యోగాల్లో మరాఠా వర్గానికి రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు ఉధృతంగా సాగిన విషయం తెలిసిందే. ఈ ఆందోళనలకు సామాజిక కార్యకర్త అయిన మనోజ్ జరాంగే నేతృత్వం వహించారు. గతేడాది నుంచి ఏకంగా ఆరుసార్లు నిరాహార దీక్షకు దిగారు. అప్పటి నుంచి ఆయన పేరు నిత్యం హెడ్‌లైన్స్‌లో నిలుస్తోంది. ఈ దీక్షతో దిగివచ్చిన రాష్ట్ర ప్రభుత్వం ఆయనతో చర్చలు కూడా జరిపింది. జరాంగే ఉద్యమం కారణంగా ఇటీవలే జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో 'మహాయతి' కూటమికి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. దీంతో తాజా అసెంబ్లీ ఎన్నికల వేళ ఆయన మద్దతు కోసం వివిధ పార్టీలు క్యూ కట్టాయి. ఈ క్రమంలో ఆయన అనూహ్య నిర్ణయం తీసుకోవడం గమనార్హం. ఇక 288 మంది సభ్యులున్న మహారాష్ట్ర అసెంబ్లీకి ఒకే విడతలో ఎన్నికలు జరగనున్నాయి. నవంబర్ 20న ఎన్నికలు నిర్వహించనుండగా.. 23న ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలు వెల్లడించనున్నారు.

### లంచ్ బాక్స్ మరచిపోయారంటూ ఆఫీస్‌కు వెళుతున్న భర్తకు భార్య ఫోన్..

# అదృష్టం తలుపు తట్టింది

**లంచ్‌కు ఏమైనా దొరుకుందేమోనని షాపుకు వెళ్లి లాటరీ టికెట్ కొన్న వ్యక్తి**

**వరించిన రూ.25.24 కోట్ల అదృష్టం**

**సంతోషంలో ఎగిరి గంతేసిన సాధారణ ఉద్యోగి**




లంచ్ బాక్స్ మరచిపోయారంటూ ఆఫీస్‌కు వెళుతున్న ఓ వ్యక్తికి అతడి భార్య ఫోన్ చేసి చెప్పడం వారి తలరాతనే మార్చేసింది. అదృష్టవంతులను చేసింది. ఏకంగా కోటీశ్వరు లుగా మార్చివేసింది. అమెరికాలో జరిగిన ఆసక్తికరమైన ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు ఈ విధంగా ఉన్నాయి. మిస్సోరికి చెందిన ఓ సాధారణ ఉద్యోగిని ఏకంగా 3 మిలియన్ డాలర్ల లాటరీ (సుమారు రూ.25.24 కోట్లు) వరించింది. లాటరీ విజేత ఆ రోజు ఆఫీస్‌కు వెళ్లేటప్పుడు లంచ్ బాక్స్ మరచిపోయి బయలుదేరాడు. కొంత దూరం వెళ్లిన తర్వాత భార్య ఫోన్ చేసి లంచ్ బాక్స్ మరచిపోయారంటూ చెప్పింది. అయితే బాక్స్ కోసం వెనక్కి వెళితే ఆఫీస్‌కు చేరుకోవడం ఆలస్యం అవుతుందని భావించి.. మధ్యాహ్నం తినడానికి ఏమైనా దొరుకుతుందేమో చూసేందుకు దగ్గరలోనే ఉన్న కిరాణా దుకాణానికి వెళ్లాడు. అయితే ఆ దుకాణం వద్ద అతడికి 'మిలియనీర్ బక్స్' స్క్రాచర్స్ గేమ్ లాటరీ కనిపించింది. గరిష్ఠ బహుమతి 3 మిలియన్ డాలర్లు అని రాసి ఉండడాన్ని చూశాడు. 60 డాలర్లు పెట్టి ఒక టికెట్ కొనుగోలు చేశాడు. కార్డు స్కాన్ చేసి చూస్తే డిస్‌ప్లేపై విజేత అని ఉంది. తొలుత నమ్మలేకపోయాడు. కాస్త తేరుకున్నాక ఆనందంతో ఎగిరి గెంతేశాడు. "నేను సాధారణంగా 30 డాలర్ల టిక్కెట్‌లను కొనుగోలు చేయను. ఇంతకు ముందు కొన్ని ఇతర స్క్రాచర్స్ టిక్కెట్‌లపై గెలిచి ఉండడంతో మళ్లీ 60 డాలర్లతో టికెట్ కొనాలని అనుకున్నాను. టికెట్‌ను స్కాన్ చేసి చూస్తే విజేత అని ఉంది" అని ఉద్యోగి అమితానందం వ్యక్తం చేశాడు. తాను పూర్తిగా ఆశ్చర్యపోయానని, నమ్మలేకపోయానని ఆనందాన్ని పంచుకున్నాడు. వెంటనే భార్యకు ఫోన్ చేసి విషయాన్ని చెప్పానని చెప్పాడు. భార్యను ఆట పట్టించడం తనకు అలవాటు అని, అందుకే లాటరీ గెలుచుకున్న విషయాన్ని నమ్మించడానికి కొంత సమయం పట్టిందని చెప్పాడు.

# ఉత్తరాఖండ్‌లో ఘోర ప్రమాదం..



ఉత్తరాఖండ్ లో సోమవారం ఉదయం ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. ప్రయాణికులతో వెళుతున్న ఓ బస్సు అదుపుతప్పి రోడ్డు పక్కనే ఉన్న లోయలో పడిపోయింది. దీంతో 36 మంది ప్రయాణికులు అక్కడికక్కడే చనిపోయారు. ఘటనా స్థలంలో ఎస్డీఆర్ఎఫ్ సిబ్బంది సహాయక చర్యలు చేపట్టారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు ఆందోళన వ్యక్తం చేశారు. అల్మోరా జిల్లా అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. గర్వాల్ నుంచి కుమావూ వెళుతున్న బస్సు మార్చులా వద్ద అదుపుతప్పింది. రోడ్డు పక్కనే ఉన్న 200 అడుగుల లోయలో పడిపోయింది. దీంతో బస్సులోని 40 మంది ప్రయాణికులు తీవ్రంగా గాయపడ్డారు. అందులో 20 మంది అక్కడికక్కడే చనిపోయారు. స్థానికుల సమాచారంతో వేగంగా స్పందించిన అధికారులు వెంటనే అక్కడికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. రెస్క్యూ ఆపరేషన్ లో ఎస్డీఆర్ఎఫ్ సిబ్బంది కూడా పాల్గొన్నారు. బాధితులను కాపాడేందుకు శ్రమిస్తున్నారు. గాయపడ్డ ప్రయాణికులను దగ్గర్లోని ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. ఇందులో పరిస్థితి విషమించడంతో మరో 16 మంది కన్నుమూశారు. కాగా, ఈ ప్రమాదం గురించి తెలిసి తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యానంటూ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి ఓ ప్రకటనలో పేర్కొన్నారు. మృతుల కుటుంబాలకు సంతాపం తెలుపుతూ.. ప్రభుత్వం తరఫున ఒక్కో కుటుంబానికి రూ.4 లక్షల పరిహారం అందజేస్తామని తెలిపారు. గాయపడ్డ వారికి రూ.లక్ష చొప్పున సాయం ప్రకటించారు. ఈ ప్రమాదంపై జ్యుడీషియల్ ఎంక్వైరీకి ఆదేశించినట్లు సీఎం ధామి తెలిపారు.

## కర్ణాటకలో గ్లాస్ కోటెడ్ మాంజాపై నిషేధం



**బెంగళూరు :** సంక్రాంతి పండుగకు రెండు నెలల ముందే కర్ణాటక ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. సంక్రాంతి పండుగ నేపథ్యంలో జనవరి మొదటి వారం నుంచే కైట్స్ ఎగరేస్తుంటారు. ఈ పతంగులను ఎగురవేసేందుకు మాంజా వినియోగిస్తుంటారు. అయితే జంతువులు, పక్షులకు, మనషులకు హానీకరం కలిగించే మెటల్ లేదా గ్లాస్ కోటెడ్ మాంజాపై నిషేధం విధిస్తూ కర్ణాటక ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పతంగుల ఎగురవేతకు కేవలం కాటన్ థ్రెడ్ వినియోగించాలని ప్రభుత్వం సూచించింది. గతంలో చైనా మాంజాపై నిషేధం విధించిన ప్రభుత్వం.. ఈ ఏడాది జంతు ప్రేమికుల విజ్ఞప్తుల మేరకు గ్లాస్ లేదా మెటల్ పౌడర్‌తో తయారు చేసే మాంజాను నిషేధిస్తున్నట్లు ప్రకటించింది. చైనా మాంజాతో పాటు గ్లాస్ కోటెడ్ మాంజా వినియోగించడం వల్ల జంతువులు, పక్షులతో పాటు మనషుల ప్రాణాలు కోల్పోయిన ఘటనలు చూశామని, ఈ నేపథ్యంలోనే ఈ కీలక నిర్ణయం తీసుకున్నట్లు కర్ణాటక ప్రభుత్వం పేర్కొంది. ప్రభుత్వ నిర్ణయానికి ప్రజలు కూడా సహకరించాలని కోరారు.

## బాణాసంచా నిషేధాన్ని ఎందుకు అమలు చేయలేదు?

ఢిల్లీలో వాయు కాలుష్యం పెరగడంపై ఢిల్లీ సర్కారుపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. పత్రికల్లో వస్తున్న వార్తలను చూస్తే.. ఢిల్లీలో బాణాసంచా నిషేధం అమలు కాలేదని అనిపిస్తోందని పేర్కొంది. ఇందుకు సంబంధించి సమాధానం చెప్పాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. బాణాసంచా నిషేధంపై ఢిల్లీ ప్రభుత్వం కీలక చర్యలు తీసుకోవాలని స్పష్టం చేసింది. దీపావళి నుంచి ఢిల్లీ నగరంలో కాలుష్యం విపరీతంగా పెరిగింది. దాంతో జనం తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. శ్వాసకోశ సమస్యలు, కళ్లు ఎర్రబారడం, చికాకు తదితర సమస్యలతో బాధపడుతున్నారు. ప్రస్తుతం నగరంలోని చాలా ప్రాంతంలో గాలి నాణ్యత సూచి 400 మార్క్‌ని దాటింది. పెరుగుతున్న కాలుష్యాన్ని దృష్టిలో పెట్టుకొని డిసెంబర్ 2, 2016న ఎంసీ మెహతా వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసులో సుప్రీంకోర్టు చారిత్రాత్మక తీర్పును ఇచ్చింది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఢిల్లీలో గ్రాప్ పాలసీని అమలులోకి తీసుకువచ్చారు. చలికాలంలో వాతావరణ కాలుష్యాన్ని తగ్గించేందుకు ఇందులో పలు నిబంధనలు ఉన్నాయి. ఇందులో బాణాసంచాపై నిషేధం సైతం ఉన్నది. వాయు కాలుష్యంపై ఢిల్లీ ప్రభుత్వంపై సుప్రీంకోర్టు సోమవారం తీవ్ర వ్యాఖ్యలు చేసింది. బాణాసంచా నిషేధాన్ని ఎందుకు అమలు చేయడం లేదని సుప్రీంకోర్టు ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. నిషేధం ఉంటే పటాకులు ఎలా పేల్చారు? వీలైనంత త్వరగా సమాధానం ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోర్టు ఆదేశించింది. దేశ రాజధాని ఢిల్లీలో వాయుకాలుష్యం పెరిగిపోవడంతో మార్నింగ్ వాక్ చేయడం మానేస్తున్నట్లు సీజేఐ చంద్రచూడ్ గురువారం వ్యాఖ్యానించారు. శ్వాసకోశ వ్యాధులను నివారించడానికి ఇంట్లోనే ఉండటమే మంచిదని, ఉదయాన్నే బయటకు వెళ్లకుండా ఉండాలని డాక్టర్ సలహా ఇచ్చారన్న ఆయన.. వాయుకాలుష్యం పెరుగుతుండడంపై ఆందోళన వ్యక్తం చేశారు.

## 14 అసెంబ్లీ స్థానాల ఉప ఎన్నికల తేదీల్లో మార్పు



ఎన్నికల సంఘం కీలక నిర్ణయం ప్రకటించింది. దేశంలోని పలు రాష్ట్రాల్లో ఖాళీగా ఉన్న అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికలపై కీలక నిర్ణయం తీసుకుంది. ఈ నెల 13వ తేదీన పలు అసెంబ్లీ స్థానాలకు జరగాల్సిన ఉప ఎన్నికల తేదీల్లో కీలక మార్పు చేసింది. మొత్తం మూడు రాష్ట్రాల్లోని పలు అసెంబ్లీ స్థానాల ఉప ఎన్నికలను వారం రోజులపాటూ వాయిదా వేసింది. కేరళ, పంజాబ్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల్లో 14 అసెంబ్లీ స్థానాలకు నవంబర్ 13న ఉప ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఈసీ గతంలో ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే, ఆరోజున పలు మతపరమైన కార్యక్రమాల కారణంగా బీజేపీ, కాంగ్రెస్, బీఎస్పీ, ఆర్జేడీ సహా పలు రాజకీయ పార్టీలు పోలింగ్‌ను వాయిదా వేయాలని ఈసీని కోరాయి. సాంస్కృతిక, మతపరమైన కార్యక్రమాల కారణంగా ఓటింగ్ శాతం తగ్గే అవకాశం ఉందని రాజకీయ పార్టీలు ఈసీ దృష్టికి తీసుకెళ్లాయి. వారి అభ్యర్థన మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఈసీ ప్రకటించింది. నవంబర్ 13న జరగాల్సిన ఉప ఎన్నికల పోలింగ్‌ను నవంబర్ 20కి వాయిదా వేస్తున్నట్లు వెల్లడించింది. ప్రభావితమైన 14 అసెంబ్లీ నియోజకవర్గాల్లో కేరళలోని పాలక్కాడ్, పంజాబ్‌లోని డేరా బాబా నానక్, చబ్బేవాల్, గిద్దర్‌బాహా, బర్నాల్, యూపీలోని ఖైర్, మీరాపూర్, కుందర్కి, ఘజియాబాద్, కర్హాల్, సిషామౌ, ఫుల్‌పూర్, కతేహరి, మజావాన్ ఉన్నాయి. అయితే, ఆయా నియోజకవర్గాల్లో ఓట్ల లెక్కింపులో మాత్రం ఎలాంటి మార్పూ చేయలేదు.

## ఆగ్రాలో కుప్పకూలిన మిగ్-29 విమానం



**ఆగ్రా:** ఉత్తరప్రదేశ్‌లోని ఆగ్రా సమీపంలో మిగ్-29 యుద్ధ విమానం సోమవారంనాడు కుప్పకూలింది. అయితే విమానంలోని ఇద్దరు పైలట్లు సురక్షితంగా బయటపడ్డారు. వైమానిక విన్యాసాల కోసం ఫైటర్ జెట్ పంజాబ్‌లోని అదంపూర్ నుంచి ఆగ్రా వెళ్తుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. విమానం కుప్పకూలిన వెంటనే పెద్దఎత్తున మంటలు చెలరేగాయి. ఈ ఘటనపై విచారణ ఆదేశించినట్టు రక్షణ శాఖ అధికారులు తెలిపారు.

విమానం కుప్పకూలడానికి కొద్ది ముందే పైలెట్ల్ ఇద్దరూ విమానం నుంచి దూకేయడంతో సురక్షితంగా బయటపడినట్టు అధికారిక వర్గాలు తెలిపాయి. కగారోల్ లోని సోనిగ గ్రామం సమీపంలోని పొలాల మధ్యలో ఫైటర్ జెట్ కూలగడంతో ఎవరికీ ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. విమానం నేలకు తాగగానే ముక్కచెక్కలైందని, మంటలు ఉవ్వెత్తున ఎగిసిపడ్డాయని స్థానికులు తెలిపారు. కాగా, మిగ్-29 విమానం కుప్పకూలిన ఘటనలు గతంలోనూ చోటుచేసుకున్నాయి. సెప్టెంబర్ 2న రాజస్థాన్‌లోని బర్మేర్‌లో మిగ్-29 కుప్పకూలింది. సాంకేతిక కారణాలతో జెట్ కుప్పకూలగా, పైలట్ మాత్రం సురక్షితంగా బయటపడ్డాయి. బర్మేర్ సెక్టార్‌లోని ఎయిర్ ఫోర్స్ బేస్‌లో శిక్షణా విమానంగా దీన్ని వినియోగిస్తున్నారు.

Printed, Published & Owned by **SIRIKONDA MARIA,** Printed at ASHISH PUBLICATIONS H.No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020 and Published from H. No. 1-1-12/45/1, P.H.C. Colony, Adilabad - 504001, Telangana. Editor : **SIRIKONDA AUGUSTIN . RNI No.: APTEL/2013/52694.** E-mail: voodayam2007@gmail.com, Cell : 9247698676, 7075458621. Telefax. No. 040-27678676.